
మార్చి -2026

# దర్శనమ్®

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

₹ 51/- సంపుటి 22 సంచిక 6 ISSN 2582-2411







దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠాధీశ్వరులు
జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ భారతీతీర్థమహాస్వామివారి
76వ వర్ధంతి మహోత్సవం (జన్మదినోత్సవం) శుభ సందర్భంగా
జగద్గురు శ్రీచరణులకు సాష్టాంగ ప్రణామాలు
జగద్గురువుల పాదరేణువు...మరుమాముల వెంకటరమణశర్మ



# అష్టాక్షర శ్రీరామమంత్ర స్తోత్రం

స సర్వం సిద్ధిమాసాద్య హ్యంతే రామపదం వ్రజేత్
చింతయేచ్చేతసా నిత్యం శ్రీరామఃశరణం మమ 1

విశ్వస్య చాత్మనోనిత్యం పారతంత్ర్యం విచింత్య చ
చింతయేచ్చేతసా నిత్యం శ్రీరామఃశరణం మమ 2

అచింత్యోఽపి శరీరాదేః స్వాతంత్ర్యేనైవ విద్యతే
చింతయేచ్చేతసా నిత్యం శ్రీరామఃశరణం మమ 3

ఆత్మాధారం స్వతంత్రం చ సర్వశక్తిం విచింత్య చ
చింతయేచ్చేతసా నిత్యం శ్రీరామఃశరణం మమ 4

నిత్యాత్మ గుణ సంయుక్తో నిత్యాత్మతనుమండితః
నిత్యాత్మకేలినిరతః శ్రీరామఃశరణం మమ 5

గుణలీలాస్వరూపైశ్చ మితిర్యస్య న విద్యతే
అతోవాఙ్మనసా వేద్యః శ్రీరామఃశరణం మమ 6

కర్తా సర్వస్య జగతో భర్తా సర్వస్య సర్వగః
ఆహర్తా కార్య జాతస్య శ్రీరామఃశరణం మమ 7

వాసుదేవాదిమూర్తీనాం చతుర్ణాం కారణం పరం
చతుర్వింశతి మూర్తీనాం శ్రీరామఃశరణం మమ 8

నిత్యముక్తజనైర్జుష్టో నివిష్టః పరమే పదే
పదం పరమభక్తానాం శ్రీరామః శరణం మమ 9

మహదాదిస్వరూపేణ సంస్థితః ప్రాకృతే పదే
బ్రహ్మాదిదేవరూపైశ్చ శ్రీరామః శరణం మమ 10

మన్వాదినృపరూపేణ శ్రుతిమార్గం బిభర్తియః
యఃప్రాకృత స్వరూపేణ శ్రీరామఃశరణం మమ 11

ఋషిరూపేణ యో దేవో వన్యవృత్తిమపాలయత్
యోఽన్తరాత్మా చ సర్వేషాం శ్రీరామఃశరణం మమ 12

యోఽసౌ సర్వతనుః సర్వః సర్వనామా సనాతనః
ఆస్థితః సర్వభావేషు శ్రీరామఃశరణం మమ 13

బహిర్మత్స్యాదిరూపేణ సద్ధర్మమనుపాలయన్
పరిపాతి జనాందీనాన్ శ్రీరామఃశరణం మమ 14

యశ్చాత్మానం పృథక్కృత్య భావేన పురుషోత్తమః
అర్చాయామాస్థితో దేవః శ్రీరామఃశరణం మమ 15

అర్చావతార రూపేణ దర్శనస్పర్శనాదిభిః
దీనానుద్ధరతే యోఽసౌ శ్రీరామఃశరణం మమ 16

కౌశల్యా శుక్తిసంజాతో జానకీ కంఠభూషణః
ముక్తాఫలసమో యోఽసౌ శ్రీరామఃశరణం మమ 17



ఇతి అష్టాక్షర
శ్రీరామమంత్రస్తోత్రం
బృహద్
బ్రహ్మసంహితాంతర్గతం

విశ్వామిత్రమఖత్రాతా తాడకాగతిదాయకః
అహల్యాశాప శమనః శ్రీరామఃశరణం మమ 18

పినాకభంజనః శ్రీమాన్ జానకీప్రేమపాలకః
జామదగ్న్యప్రతాపఘ్నః శ్రీరామఃశరణం మమ 19

రాజ్యాభిషేకసంహృష్టః కైకేయీ వచనాత్పునః
పిత్రదత్తవనక్రీడః శ్రీరామఃశరణం మమ 20

జటాచీరధరోధన్వీ జానకీలక్ష్మణాన్వితః
చిత్రకూటకృతావాసః శ్రీరామఃశరణం మమ 21

మహాపంచవటీలీలా సంజాతపరమోత్సవః
దండకారణ్య సంచారీ శ్రీరామఃశరణం మమ 22

ఖరదూషణవిచ్ఛేదీ దుష్టరాక్షస భంజనః
హృతశూర్పనఖాశోభః శ్రీరామఃశరణం మమ 23

మాయామృగ విభేత్తా చ హృతసీతానుతాపకృత్
జానకీవిరహాక్రోశీ శ్రీరామఃశరణం మమ 24

లక్ష్మణానుచరోధన్వీ లోకయాత్రవిడంబకృత్
పంపాతీర కృతాన్వేషః శ్రీరామఃశరణం మమ 25

జటాయుగతి దాతా చ కబంధగతిదాయకః
హనుమత్కృతసాహిత్యః శ్రీరామఃశరణం మమ 26

సుగ్రీవరాజ్యదః శ్రీశో బాలినిగ్రహ కారకః
అంగదాశ్వాసనకరః శ్రీరామఃశరణం మమ 27

సీతాన్వేషణనిర్ముక్త హనుమత్ప్రముఖవ్రజః
ముద్రానివేశితబలః శ్రీరామఃశరణం మమ 28

హేలోత్తరితపాథోధిర్బలనిర్ధూతరాక్షసః
లంకాదాహకరో ధీరః శ్రీరామఃశరణం మమ 29

రోషసంబద్ధపాథోధిర్లంకాప్రాసాదరోధకః
రావణాదిప్రభేత్తా చ శ్రీరామఃశరణం మమ 30

జానకీ జీవనత్రాతా విభీషణసమృద్ధిదః
పుష్పకారోహణాసక్తః శ్రీరామఃశరణం మమ 31

రాజ్యసింహాసనారూఢః కౌశల్యానందవర్ధనః
నామనిర్ధూతనిరయః శ్రీరామఃశరణం మమ 32

యజ్ఞకర్తా యజ్ఞభోక్తా యజ్ఞభర్తామహేశ్వరః
అయోధ్యాముక్తిదః శాస్తా శ్రీరామఃశరణం మమ 33

ప్రపఠేద్యః శుభం స్తోత్రం ముచ్యేత భవబంధనాత్
మంత్రశ్చాష్టాక్షరో దేవః శ్రీరామఃశరణం మమ 34

ప్రపన్న సర్వధర్మేభ్యోః మామేకం శరణం గతః
పఠేన్నిదం మమ స్తోత్రం ముచ్యతే భవ బంధనాత్ 35

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

**మార్చి 2026**

సంపుటి-22 విడిప్రతి: రూ. 51/- సంచిక - 6

ISSN 2582-2411 పేజీలు 68

**ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ**



స్ఫూర్తిప్రదాత

**కీ.శే. మరుమాముల రాజమౌళిశర్మ**

గౌరవ సంపాదకులు

**యాయవరం చంద్రశేఖరశర్మ, ఆర్.వి.వి. కృష్ణారావు**

**మరుమాముల దత్తాత్రేయశర్మ**

ప్రధాన సంపాదకులు

**మరుమాముల వెంకటరమణశర్మ**

ప్రచురణకర్త, సంపాదకులు

**మరుమాముల రుక్మిణి**

సంపాదక మండలి

**డా. పూర్ణప్రజ్ఞా భారతి, అష్టకాల రామ్మోహన్**

**ఆకెళ్ల విభీషణ శర్మ, బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**

**మరుమాముల రామచంద్రమూర్తి**

**ఆదరాసుపల్లి శశిధర్, ప్రసాదవర్మ కామఋషి**

ప్రత్యేక ప్రతినిధి

**పి.వి.ఎం. పవన్,** 81253 36958

ఉప సంపాదకులు

**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**

ముఖచిత్రం : **హరి తాడోజు**



## దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

**- : ప్రధాన కార్యాలయం : -**

ఇం.నెం. **29-105/4/1,** శ్రీరామ సిద్ధాంతి భవనం

న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56

ఫోన్, ఫ్యాక్స్: 9441015469

e-mail: darshanameditordesk@gmail.com

మార్కెటింగ్: రైజింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ, 9666680857


దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శిన్యపేక్షితమ్ ॥
దర్శనాంతర్ముఖ స్ఫూర్తి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభూస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

**- అష్టకాల నరసింహరామశర్మ**

'దర్శనం దర్శితం యేన దర్శితం సర్వదర్శనమ్
దర్శనం శర్మసంధాతృ దర్శనం దైవదర్శనమ్'

**- అయాచితం నటేశ్వరశర్మ**

## ఈ సంచికలో ...


ఆరు రుచుల ఉగాది.. ఆశాలతల పునాది ... 7
- చిల్లర సీతారామారావు

శ్రీరామ నీనామమెంతో రుచిరా.. ... 9
- చింతలపాటి శివశంకరశాస్త్రి

జాగురూకతకు సూచిక.. శ్రీపరాభవ ... 13
- గౌరీభట్ల రామకృష్ణ సిద్ధాంతి

ధర్మచక్రవర్తికి షట్పప్తతి ... 23
- ప్రసాదవర్మ కామఋషి

శు(వ)క్ర నీతి (వాక్చిత్రం) ... 27
- శంకర కింకరః

శ్రీ జీయర్‌స్వాములవారితో మానససంవాదం ... 30
- శర శర్మ

శాస్త్రుల సద్గుణాబ్ధి... విశ్వనాథ శతాబ్ది ... 33
- మరుమాముల దత్తాత్రేయశర్మ

అభినవ శంకర విజయం ... 37
- మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి

తిరుమల చరితామృతం - కీ.శే. పివిఆర్‌కె ప్రసాద్ ... 38

రామాయణం రసరమ్యం ... 40
- వనం జ్వాలా నరసింహారావు

మహాభారత సారసంగ్రహం ... 42
- కీ.శే. డా. పుల్లెల శ్రీరామచంద్రుడు

అచ్యుతాష్టకమ్ - తాడేపల్లి పతంజలి ... 44

మహాతపస్వి చంద్రశేఖర భారతి ... 46
- చెఱుకుపల్లి జమదగ్ని శర్మ

శ్రీమద్దేవీ భాగవతం - డా. వద్దిపర్తి పద్మాకర్ ... 48

ఆర్షధర్మంపై అన్యుల విషం - డా. కె.అరవిందరావు ... 52

శృంగేరి శారదాపీఠ వైభవం ... 56

అంగరంగ వైభవం అయుతచండీ యాగం ... 62

క్షయనామ సంవత్సరం... బార్హస్పత్యమానం ... 64
- డా. శంకరమంచి రామకృష్ణ శాస్త్రి


ఇందులోని వ్యాసాలు, అందులోని భావాలు రచయితలవే. దానికి, దర్శనమ్ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. - సంపాదకుడు

# మనకున్న హక్కులు హుళుక్కి.. లేని హక్కులకు వారి కక్కుర్తి

లేని చట్టాన్ని రద్దు చేయడం అన్యాయమని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వార్త ఎప్పుడైనా విన్నారా? కులం నిన్ను నలిపేస్తోంది, మా దగ్గర అంతా సమానమే అనే ఎడారిమతంలో 50కి పైగా ఉపకులాలున్నాయని మీకు తెలుసా? ఈ రెండు వాస్తవాల్ని తెలియజేసే సంఘటన మహారాష్ట్రలో జరిగింది. 2014లో మహారాష్ట్రని పాలిస్తున్న వందేళ్ల పార్టీ-గడియారం పార్టీల జంటసర్కారు అప్పట్లో తమకు తీవ్రంగా రిజర్వేషన్లు కావాలి అని ఉద్యమిస్తున్న మరాఠాల కోర్కె తీరుద్దామనుకుంది. అప్పటికి ప్రభుత్వ కాలపరిమితి ముగిసేలాగా, ఎన్నికలకు ఇంకా ఆరునెలలే మిగిలి ఉంది. వెంటనే ఈ కోర్కె తీరిస్తే ప్రయోజనం అని భావించింది. వెంటనే తమది ఈ దేశాన్ని ఎనిమిది వందల సంవత్సరాలు పాలించామని చెప్పుకునే బీద-పేదలైన ఎడారి మతానుయాయులను భుజాన మోసే పార్టీ అని దానికి గుర్తుకు వచ్చింది. అయ్యయ్యో రాష్ట్రంలోని ఎడారి మతస్థులు బాగా వెనకబడి ఉన్నారే వీళ్లను ఉద్ధరించకపోతే మన ప్రభుత్వం కృతజ్ఞత లేనిదిగా మిగిలిపోతుందిగదా అనే ఆలోచన కూడా వచ్చింది. వెంటనే చెద్దాంగానీ, దీనికో ప్రాతిపదిక వెదకాలిగదా అనుకుంది. వెంటనే దానికి 2008లో మహ్మదుర్రహమన్ అనే ఉన్నతోద్యోగి ఎడారిమతం వారు విద్యలో వెనకబడి ఉన్నారని, ప్రభుత్వోద్యోగాల్లో తక్కువమంది ఉన్నారని సమర్పించిన నివేదిక గుర్తుకువచ్చింది. భారతదేశంలో ఈ శాంతిమతస్థుల స్థితిగతుల్ని అధ్యయనం చేయమని తామ మౌనప్రధాని నియమించిన సచార్ కమిటీ 2006లో ఇచ్చిన నివేదిక కూడా గుర్తుకు వచ్చింది. వెంటనే వాటిని పెట్టెల్లోంచి బయటకి తీసి పృధ్వీరాజుల వారి సర్కారు మరాఠాలకు 16 శాతం, శాంతివాద ఎడారి మతానుయాయుల్లోని 50 ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2014లో ఓ అధ్యాదేశాన్ని తీసుకువచ్చింది.


అయితే ఈ అధ్యాదేశాన్ని కొందరు మహారాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేశారు. మన దేశంలోని న్యాయస్థానాలు దేశంలోని కోట్లాదిమందికి అర్థంకాని బ్రహ్మపదార్థం వంటివి. వాటిని అంత సులభంగా అర్థం చేసుకోవడం న్యాయకోవిదులకు సైతం బ్రహ్మవిద్యలాంటిదే. ముంబైలోని ఉన్నత న్యాయస్థానం మరాఠాలకు ఇచ్చిన 16 శాతం రిజర్వేషన్లు చెల్లవని స్పష్టీకరించింది. అంతే స్పష్టంగా నిరాకరిస్తే వీథుల్లోకి రాళ్లు వస్తాయని భయమేసిందోమే గానీ, కులం లేని ఎడారిమతంలో 50 ఉప-కులాల సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనానికి సంబంధించిన గణాంకాలను పరిగణనలోకి తీసుకుని, విద్యారంగంలో వారికి 5% రిజర్వేషన్‌ను సమర్థించింది. అయితే అధ్యాదేశాలని ఆరు నెలల్లోగా చట్టంగా ఆమోదింపజేసుకోవాలి. ఆ సమయంలో మహారాష్ట్రలో వందేళ్ల పార్టీ ప్రభుత్వం కూలిపోయింది. మహాయుతి సర్కారు రూపుదిద్దుకుంది. ఈ లోగా ఆరు నెలల కాలం ముగిసి అధ్యాదేశం చట్టం కాకుండానే ఉనికిని కోల్పోయింది. అంతే ఎడారి మతానుయాయులకు విద్యలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు దక్కలేదన్నమాట.

ప్రస్తుతం మహారాష్ట్రని పాలిస్తున్న దేవేంద్ర సర్కారు కాలపరిమితిలో చట్టంగా మారలేక నిరర్థకంగా, నిరుపయోగంగా మిగిలి పోయిన ఈ రిజర్వేషన్ బిల్లును ఉపసంహరించింది. అంతే పుష్కరకాలంగా ఈ చట్టం లేదని తెలిసినా దీన్ని ఉపసంహరించడం ఇష్టపడని శాంతివాదులు ఇప్పుడు మళ్లీ గొంతు తెరిచారు. ఈ రిజర్వేషన్ల రద్దుపై న్యాయస్థానంలో వ్యాజ్యం వేశారు. ఇలాంటివి జరిగినప్పుడు శాంతివాదులకు, లౌకికవాదులకి సాయం చేసేది మనింట్లో ఉండే విభీషణులే కాబట్టి ఇక్కడ కూడా నితి సత్పుతే అనే విభీషణుడే ఈ వ్యాజ్యవాది. వ్యాజ్యం వేసి ఊరుకుంటే విశ్వవ్యాప్త సమాచారం కాదుగదా. అందుకే అమలులోకే రాని ఈ రిజర్వేషన్ల రద్దు ఏకపక్షమని, వివక్షాపూరితమని నినదించారు. లేని హక్కుల ఈ రద్దు శాంతివాదనుయాయ విద్యార్థులదే కాక వారి సమస్త సమాజ హక్కులను హరిస్తుందని పిటిషన్‌లో వాపోయారు. గతంలో న్యాయస్థానం కులాలు లేని ఎడారిమతంలోని ఉప-కులాలు సామాజికంగా వెనుకబడి ఉన్నాయని గుర్తించిన నేపథ్యంలో, ఈ రిజర్వేషన్ ఉపసంహరణ చట్టబద్ధంగా నిలవదని వాదించారు. మహారాష్ట్ర ప్రభుత్వం మదర్సా విద్య కోసం ఏటా రూ.350 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ, అమాయక ముస్లింలను ప్రధాన స్రవంతి విద్యకు దూరం చేయడం అనేది జాతి వివక్షేనని, ఇది తమ యువతను చీకటి తాలిబన్ యుగాలకే పరిమితం చేస్తుంది అని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ప్రకటనతో మదర్సా విద్యకు నిధులు ఇవ్వడం శాంతిమత బాలల్ని ప్రధానవిద్యా స్రవంతికి దూరం చేయడమని, ఇలా నిధులు ఇవ్వడం వారిని తాలిబన్ యుగాలకు పరిమితం చేస్తుందని వారే స్పష్టం చేస్తున్నా, మహోన్నత మైన తుష్టీకరణ న్యాయానికి లౌకికవాదమనే ముద్రని అంగీకరించే ఉన్నత న్యాయస్థానం అర్థం చేసుకుంటుందో లేదో తెలియదు.

పక్కవారికి ఉన్న హక్కులతో మాకు పనిలేదు, మా హక్కులే మాకు ముఖ్యం అనుకునే ఈ శాంతివాద వర్గం తమకు లేని హక్కులకోసం పోరాడటాన్ని చూసైనా హిందువులు తమ హక్కుల కోసం పోరాడడం నేర్చుకుంటారేమో చూడాలి. అస్తు. ■

# పాఠక దర్శిని

మీ అభిప్రాయాలను darshanameditordesk@gmail.comకు పంపగలరు.




## శివమయమైన సంచిక

ఫిబ్రవరి దర్శనమ్ పత్రిక శివమయమై, చదవినంతనే మనసు భక్తి తత్పరమై ప్రశాంతతను పొందింది. అప్పాజోస్యుల సత్యనారాయణ గురించి తెలుసుకున్నాను. నమక చమకాలలో వర్ణింపబడిన విశ్వమంతా అనేక అంశాలలో వ్యాపించిన ఈశ్వరతత్త్వం నేటి విజ్ఞానశాస్త్ర ప్రాతిపదికగా అప్పాజోస్యులవారు చెప్పిన విషయాలు సనాతన వేద విజ్ఞాన ఔన్నత్యాన్ని తెలుపుతుంది. పాంథియిజం వంటి అపరిచిత మతాలను గురించి తెలుసుకోగలిగాము. అభిజిత్ నక్షత్రాన్ని ఎందుకు తొలగించవలసి వచ్చిందో కొంత వివరణ ఉంటే బాగుండేది. వేదాలలో పంచభూతాల ప్రస్తావన ఎంతో ఉన్నతంగా ఉంది. మానవ జీవనం సుఖకరంగా ఉండాలంటే పంచభూతాలను కాలుష్య కాలకూటం అంటరాదు. అందుకే పూజనీయ స్థానంలో పంచభూతాలను మన సంస్కృతి నిలిపింది.

**- అయచితం అరుణ**

## ఆసక్తికరంగా ధారావాహికలు

గంగా స్నానం, భగవద్గీతా పానం, పరమేశ్వరుని ధ్యానం ముక్తికి మార్గం అని వివరిస్తూ ఇచ్చిన వ్యాసం 'పాపాలను తొలగించే పవిత్ర గంగ' నచ్చింది. మహాభారత సారసంగ్రహం, శ్రీమద్దేవీ భాగవతం, తిరుమల చరితామృతం, రామాయణం వంటి ధారావాహికలు ఆసక్తిదాయకంగా కొనసాగు తున్నాయి. హిందువులను జాగృతం చేసే దర్శనమ్ సంపాదకీయం చాలా బాగుంది. రెండు ఘటనలను అందులో హిందూ వ్యతిరేకతను బాగా తెలియ జెప్పారు. అలాగే 'అర్థధర్మంపై అన్యుల విషం' ధారావాహిక కూడా ఎంతో ఆసక్తి దాయకంగా కొన సాగుతోంది. మంచి విషయాలు తెలుస్తున్నాయి.

**- జి. శ్రీనివాసు, హైదరాబాద్**

## అవధాన విశేషాలు బాగున్నాయి

దర్శనమ్ పత్రిక చేస్తున్న మంచి పనుల్లో అవధానాలను విశేషంగా ప్రోత్సహించడం. కాశీలోని మెహమూర్ గంజ్‌లో నిర్వహించిన అవధాన విశేషాలను ఆసాంతం వివరంగా ఇవ్వడం బాగుంది. చూడలేకపోయిన వారికి ఆ అవధానాన్ని వీక్షించన అనుభూతి ఈ వ్యాసం కలుగజేసింది. అలాగే 'క్షయ సంవత్సరం-బార్హస్పత్య మానం' శీర్షికన ఇచ్చిన వ్యాసం ద్వారా మాకు ఎన్నో విషయాలు తెలిశాయి. తరువాయి భాగం కోసం వేచి చూస్తున్నాం.

**- పిల్లలమర్రి రమణమూర్తి, పిడుగురాళ్ల**

### 'దర్శనమ్' చందా వివరాలు

| | |
|---|---|
| 3 సంవత్సరాలకు | రూ. 2000 |
| 6 సంవత్సరాలకు | రూ. 4000 |
| 12 సంవత్సరాలకు | రూ. 8000 |
| రాజపోషకులు | రూ. 15000 |
| మహారాజ పోషకులు | రూ. 25000 |
| విశిష్ట మహారాజ పోషకులు | రూ. 100000 |

**A/C NAME : DARSHANAM**
**BANK: CANARA BANK**
**A/C NO. 120001974779**
**IFSC CODE: CNRB0013063**

## చందాదారులకు విజ్ఞప్తి

'దర్శనమ్' ధార్మికోద్యమ మాసపత్రిక సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా వెలువడుతున్న ఈ పత్రికకు చందాలు, విరాళాలు అందించవలసిందిగా ప్రార్థన. ఈ నెలతో ముగియనున్న తమ చందాలను వెంటనే పునరుద్ధరించుకో వలసిందిగా మనవి. **ఎడిటర్, దర్శనమ్** పేరుతో చెక్కు/డిడి/మనియార్డరు/ ఆన్‌లైన్‌లో చందాలను పంపాల్సిందిగా విజ్ఞప్తి. మీరు ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు చిరునామాలను స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా కోరుతున్నాం. చిరునామా మారితే తక్షణం తెలియజేయండి. **- ఎడిటర్**




**తెలుగు వారికి వెలుగును ప్రసాదించే తొలి పర్వదినం ఉగాది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజే కృతయుగం ఆరంభమై యుగాది కాగా, అదే రోజు ఉగాదిగా తెలుగు సంవత్సరం ఆరంభమవడం ఒక విశిష్టత. షడ్రుచుల సమ్మేళనంగా ఉగాది పచ్చడిని సేవించి, కొత్త పంచాంగాన్ని సిద్ధాంతుల ద్వారా శ్రవణం చేయించి తెలుగుదనం ఉట్టిపడేలా విశేష కార్యక్రమాలను జరుపుకోవడం ఈ పండగ ప్రత్యేకత.**



చిల్లర
సీతారామారావు

పండుగలు మానవాళికి నూతనోత్సాహాన్ని కలుగజేస్తాయి. శ్రమను మరిపింపజేసే పండుగలలో ఉగాది పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. 'ద్వాదశ మాసాః సంవత్సరః' అనగా సంవత్సరానికి పన్నెండు మాసాలు. అందులో మొదటి మాసం చైత్ర మాసం. 'తత్ర చైత్ర శుక్ల ప్రతిపద వత్సరారంభః' అని ధర్మసింధువు, నిర్ణయ సింధు పేర్కొన్నాయి. చైత్ర శుక్ల పాడ్యమి నుండి సంవత్సరం ప్రారంభమవుతుంది.

శ్లో ॥ చైత్రేమాసి జగద్బ్రహ్మసస్జప్రథమే2హని
శుక్లపక్షే సమగ్రంతు సదా సూర్యోదయేసతి

అనగా చైత్రమాసం శుక్లపక్షంలో మొదటి రోజయిన పాడ్యమి తిథి నాడు, సూర్యోదయవేళ బ్రహ్మదేవుడు ఈ జగత్తును సృష్టించాడు అని హేమాద్రి పండితుడు తన చతుర్వర్ణ చింతామణిలో పేర్కొన్నాడని పై శ్లోకం తెలియజేస్తోంది. సంవత్సరారంభ దినమును యుగాది అని జరుపుకోవడం అనాదిగా వస్తున్నది. యుగాది సంస్కృత పదానికి 'ఉగాది' వికృత రూపము అని చెబుతుంటారు.

శ్రీకృష్ణ భగవానుడు "ఋతూనాం కుసుమాకరః' అనగా ఋతువులలో ఉత్తమమైన వసంత ఋతువును నేనే అని చెప్పుకున్న ఈ ఋతువులోనే ఉగాది పండుగ వస్తుంది. ఈ ఋతువులో ప్రకృతి అందంగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. తరు శాఖలు చిగురులు వేస్తుంటాయి. సర్వత్రా పక్షుల కిలకిలారావాలు మారుమోగుతుంటాయి. కోకిలలు మామిడి చిగుళ్లను ఆస్వాదించి పంచమ స్వరాన్ని ఆలపిస్తూ ఉంటాయి. ఆ కోలాహలాల మధ్య ఉగాది వస్తుంది. ఈ పండుగ రాగానే



తెలుగు కుటుంబాలలో నూతనోత్సాహం ఉరకలు వేస్తూ ఉంటుంది. ఆనందంగా గడుపుకోవడానికి ప్రణాళికలు వేసుకుంటూ ఉంటారు. ఆ రోజు ఎలా గడిచిపోతుందో సంవత్సరమంతా అలాగే గడిచి పోతుందని ప్రగాఢ విశ్వాసం.

ఉగాది పండుగ నాడు వేకువఝామునే లేవాలి. ఇంటిని శుభ్రపరచుకోవాలి. ఇంటిముందు ఆవ రణను శుభ్రం చేసి గోమయం కలిపిన నీటిని చల్లాలి. ముగ్గులు పెట్టాలి. గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టాలి. పూజాగృహంలోని దేవతా పటాలను చక్కగా శుభ్రపరచి పసుపు, గంధం, కుంకుమ, పూలతో అలంకరించి కొత్త సంవత్సరం పేరు చెబుతూ సంకల్పం చెప్పుకోవాలని ధర్మసింధువు పేర్కొన్నది. కొన్ని ప్రాంతాలలో ఇంటి ముందు ఒక కర్రను పాడుతారు. ఆ కర్రకు పసుపు రాస, కుంకుమతో బొట్లు పెడతారు. పిదప హారతిని ఇచ్చి నమస్కరిస్తారు. ఈ కర్రను బ్రహ్మధ్వజం అని పిలుస్తారు. ఈ కర్రను ఏర్పాటు చేయడం, వివిధ దేవతలకు ఆహ్వానం అని శాస్త్ర వచనం.

గంగా జలంలో, నువ్వుల నూనెలో లక్ష్మీదేవి ఉంటుందని శాస్త్ర వచనం. ఉగాది పండుగ నాడు అభ్యంగన స్నానం చేయాలి. ఇది ఆరోగ్యానికి మంచిది. స్నానం చేయడానికి ముందు పెద్దవారితో తలపై నువ్వులనూనె పెట్టించుకుని, శరీరమంతా నూనె రాసుకోవాలి. సున్నిపిండితో నలుగు పెట్టుకుని స్నానం చేస్తూ ఈ శ్లోకాన్ని చదవాలి.

**శ్లో ॥ గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు**

స్నానం చేసిన తరువాత నుదుట తిలకంధరించి, నూతన వస్త్రాలను లేదా శుభ్రంగా ఉతికిన వస్త్రాలను ధరించాలి. సూర్యునికి అర్ఘ్యం, ధూపదీపాలను సమర్పించాలి. ఆయనను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి.

ఉగాది పచ్చడిని సేవించాలి. అది షడ్రుచుల సమ్మేళనం. వేపపూత, మిరియాల పొడి, మామిడి ముక్కలు, కొత్త చింతపండు, ఉప్పు, కొత్త బెల్లం- ఈ ఆరు వస్తువులను కలిపి పచ్చడిని తయారుచేస్తారు. ఇవి క్రమంగా చేదు, కారం, వగరు, ఉప్పదనం, తీపి, పులుపు రుచులతో ఉంటాయి. దీనిని సేవిం చడం వల్ల సంవత్సరమంతా కష్టాలు, సుఖాలు, ఆటుపోట్లను ఎదుర్కొనే ధైర్యసాహసాలు కలుగుతాయి. ఋతుమార్పిడి వల్ల శరీరంలో కలిగే మార్పులు అనారోగ్యాన్ని కలిగించకుండా కాపాడే దివ్యౌషధం ఈ పచ్చడి. దీనిని సేవించేటప్పుడు ఈ శ్లోకాన్ని పఠించాలి.

**శ్లో ॥ త్వామష్టశోక నరాభీష్ట మధుమాస సముద్భవ**
**నచామ శోకసంతప్తాం మామశోకం సదాకురు**

ఉగాది నాడు ప్రధానమైన ఉగాది పచ్చడిని తప్పనిసరిగా తీసుకోవాలి. శక్త్యానుసారం తయారు చేసిన పిండివంటలను, పంచభక్ష్య పరమాన్నాలను కుటుంబసభ్యులతో కలిసి ఆనం దంగా భుజించాలి.

ఉగాది నాడు ఆచరించివలసిన విధులలో ముఖ్యమైనది పంచాంగ శ్రవణం. ఆ రోజు సాయంకాలం దేవాలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకుని, పంచాంగ శ్రవణానికి వెడతారు. పంచాంగాన్ని శ్రవణం చేస్తున్నప్పుడు ఉత్తరాభిముఖంగా కూర్చుని వింటే మంచిది.

**శ్లో ॥ తిథి వారంచ నక్షత్రం యోగం కరణమేవచ**
**పంచాంగస్య ఫలం శ్రుత్వా గంగా స్నానం ఫలం లభేత్**

తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం- ఈ అయిదు అంగాలను కలిపి పంచాంగం అంటారు. ఆ రోజు పంచాంగాన్ని విన్నవారు గంగాస్నాన ఫలాన్ని పొందుతారు. పంచాంగకర్త సంవత్సరకాల శుభాశుభ ఫలాలను అంచనావేసి, పంచాంగం ద్వారా ఎటువంటి లాభం కలుగుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించి చెబుతారు. రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధ్యాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి, మేఘాధి పతి అనువారు నవనాయకులు. ఈ అధిపతులను ఆధారంగా చేసుకుని ఆ సంవత్సరంలో జరుగబోయే వివిధ ఫలితాలను, లాభనష్టాలను, ప్రమాదాలను, పరిపాలనా సంబంధమైన సంక్షోభాలను, వర్షాలు మున్నగువాటిని అంచనావేసి లోకానికి తెలియపరుస్తారు.

సంవత్సరంలో వచ్చే పండుగలు, నోములు, వ్రతాలు, ప్రయాణాది విషయాలలో మంచి చెడ్డలు, ముహూర్తాలు, రాజ పూజ్యావమానాలు, ఆదాయ వ్యయాలు, కందాయ ఫలములు వంటివి తెలియపరుస్తారు. గ్రహణకాలాలు, శ్రౌత స్మార్తాది కర్మలు మొదలైనవి వివరించి చెబుతారు. ఉగాది నాడు నవ నాయకులతో పాటు 21 మంది (మిగతా 12వ పేజీలో)

# శ్రీరామ నీనామ మెంతో రుచిరా

## జగదానందకారకం జగదభిరాముని కళ్యాణం



**మర్యాదా పురుషోత్తముడు, లోకాభిరాముడు జగత్తుకు ఆదర్శప్రాయుడు. అందుకే సుగుణాభిరాముడి కళ్యాణం జగదానందకారం. రాముడు జన్మించిన చైత్ర శుద్ధ నవమి హైందవ సమాజానికి పర్వదినం. ఆ రోజే జగత్కళ్యాణంగా సీతారాముల కళ్యాణాన్ని భక్తకోటి నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వాడవాడలా ఆలయాలు, ఆశ్రమాలు ఎక్కడ చూసినా శ్రీరామనవమి వైభోగం ఆనంద భక్తిపారవశ్యంతో ద్యోతకమవుతుంది.**

"శివం నిత్యమేకం విభుం తారకాభ్యాం
శుభాకార మాకార శూన్యం సుమాన్యం
మహేశం కలేశం సురేశం పరేశం
నరేశం నిరీశం మహేశం ప్రద్యే"

చైత్ర మాసానికి 'మధుమాసం' అని పేరు. ''వసతి సుఖమస్మిన్నితి వసంతః'' అని ఆర్యోక్తి. పచ్చదనం తగ్గిపోయి వెలవెలబోయిన ప్రకృతి నవనవోన్మేష శోభలతో అలరారడం చైత్ర మాసంతో మొదలవుతుంది. ఎక్కడ చూసినా ప్రకృతి సౌందర్య భాసరంగా అలరారు తుంది.



చింతలపాటి శివశంకరశాస్త్రి

మంగళకరుడు, సర్వవ్యాపకుడు, తారకరాముడు. ఆయన నామం జపం చేసిన వారిని తరింపజేసేవాడు ఆయన. భక్తుల కష్టాలను గట్టెక్కించి వారి కోరికలు తీర్చే ఆ దేవదేవుని స్మరణం ముదావహం.

పారమార్థిక ప్రస్థానంలో భగవన్నామోచ్చారణకెంతో ప్రాధాన్యం ఉంది. అందరూ తమ తమ ఇష్టదేవతల నామాలను ఉచ్చరించడం, స్మరించడం, జపించడం చేస్తుంటారు. తద్వారా భగవదనుగ్రహం కలిగి భవసాగరం తరించగలమని ప్రగాఢ విశ్వాసం.

భగవన్నామ స్మరణ అంటే దేవీ దేవతలో ఎవరినైనా సరే భక్తి ప్రపత్తులతో స్మరించడం.

''సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి'' అని చెప్పినట్లుగా ఏ దేవతలనైనా సేవించవచ్చు, స్మరించవచ్చు. భక్తిశ్రద్ధలే



ముఖ్యం. నామం అనంతమైనది. అవ్యయమైనది. సులభ సాధ్యమైనది. భగవదనుగ్రహానికి పాత్రులయ్యేందుకు, భగవంతునిలో ఐక్యమయ్యేందుకు పరమోత్కృష్ట సాధనం శరణాగతి. "అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ" తమకు భగవంతుడు తప్ప, ఇతరమైన ఆధారమైనదేదీ లేదని గ్రహించి, అతడే దిక్కని, ఆతని పదముల నాశ్రయించి కొలవడమే శరణాగతి. శరణుజొచ్చిన వారిని కాపాడటం భగవంతుని స్వభావం.

దుష్టశిక్షణ, ధర్మ సంరక్షణ కోసం విష్ణువు అనేక అవతారాలను ధరించాడు. వాటిలో దశావతారాలు గణనీయమైనవి. అందులో ఏడవ అవతారం రామావతారం. మర్యాదా పురుషోత్తముడు, సకల గుణాభిరాముడు, మూర్తీభవించిన ధర్మం ఆయన. కోసల దేశాన్ని పాలించే దశరథునికి, కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు. బ్రహ్మర్షి వశిష్ఠుడు నామకరణం చేశాడు. "ఓం నమో నారాయణాయ" అనే మంత్రం లోంచి 'ర' అనే బీజాక్షరాన్ని, 'ఓం నమఃశివాయ' అనే మంత్రం లోంచి 'మ' అనే అక్షరాన్ని స్వీకరించి 'రామ' అనే పేరు పెట్టాడు. ఆ నామమే లోకానికి తారకమంత్రం అయింది. 'రామ' అనే పదంలో ర, అ, మ అనే మూడు బీజాక్షరాలున్నాయి. 'ర' అగ్ని బీజాక్షరం, 'మ' చంద్ర బీజాక్షరం. ఈ రెండు అక్షరాల్ని ఒకచోట రాసి, వాటి చుట్టూ భక్తితో ప్రదక్షిణం చేసి, గణపతి పూజ చేసి నామకరణం చేశాడు. 'రకారో బ్రహ్మవాచకః, మకారో జీవ సంజ్ఞకః' ర కారము బ్రహ్మను సూచిస్తుంది. మ కారం జీవుణ్ణి సూచిస్తుంది. జీవేశుల మాదిరిగా 'రామ'లోని ఆ రెండు బీజాక్షరాలకు అవనాభావ సంబంధముంది.

**"లోకాభిరామం రణరంగ ధీరం రాజీవనేత్రం రఘువంశనాథమ్**
**కారుణ్యరూపం కరుణాకరం తం శ్రీరామచంద్రం శరణం ప్రపద్యే"**

మానవరూపంలో అవతరించిన దేవుడు శ్రీరాముడు. మానవజాతికి ఆదర్శప్రాయుడు.

రామనామం కలియుగ కల్పవృక్షం. అందరి కోరికలను తీర్చి ఆనందాన్ని అందిస్తుంది. కలకండ, పంచదార, చెరుకు రసం కంటే రామనామం తియ్యగా ఉంటుంది. రుచిగా కూడా ఉంటుంది. 'రామ నామమే మేలు - రామ చింతనే చాలు' అన్నాడు త్యాగరాజస్వామి. దశరథనందనుడైన శ్రీరామచంద్రుని లోకమంతా కీర్తిస్తుంటే, నేను మాత్రం రామనామంలోని అంతరార్థాన్ని, మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఆనందిస్తున్నానని అన్నాడు కబీరుదాసు. జనన మరణ భయాలను దూరం చేసే రామరసాన్ని తనివితీరా తాగండని ప్రబోధించాడు సదాశివబ్రహ్మేంద్ర యోగి.

వాల్మీకి మహర్షి జీవితం రామనామ మహిమకు చక్కని నిదర్శనం. కిరాతకునిగా ఉన్న సమయాన తన దగ్గరకు వచ్చిన నారద మహర్షి ఉపదేశంతో రామనామాన్ని జపిస్తూ ఘోర తపమాచరించాడు. కొన్నాళ్లకు అతని చుట్టూ పుట్ట (వల్మీకం) లాగా ఏర్పడగా అందులో నుండి వెలుపలకు వచ్చి వాల్మీకిగా మారి రామాయణాన్ని రచించి లోకానికి అందించాడు. రామకథను రచిస్తూ తన వద్దకు వచ్చిన నారదాది మహర్షులను చూసి "కోన్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్ ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ" అంటూ పదహారు లక్షణాలను చెప్పి, ఇవన్నీ కలిగినవాడు నీ ఎరుకలై ఎవరైనా ఉన్నారా? అని అడుగగా వారంతా ముక్తకంఠంతో దశరథరాముని గురించి తెలియజేశారు. ఆ పదహారు లక్షణాలు పరమేశ్వర కళలని, శివశక్తి కళలని - ఆ కళలన్నీ కౌసల్యారామునిలో ఉన్నాయని తెలియజేశారు. అవన్నీ కలిగివుండడం పూర్ణపురుషులుగా వ్యవహరిస్తారని, ఆ సలక్షణ శోభితుడు రాముడని వివరించారు. ఆ పదహారు కళలను దాల్చినవాడు శ్రీరాముడు. ఆయన షోడశ విభావంలో విరాజిల్లే కళాప్రపూర్ణుడు- శ్రీరామచంద్రుడు అని వక్కాణించారు. మహర్షుల వచనామృతాన్ని గ్రోలి, రామకథను రచించి జగద్విఖ్యాతుడయ్యాడు వాల్మీకి.

'రామ' అను శబ్దం పరబ్రహ్మానికి పేరు. 'రామ' అనే రెండక్షరాలు తారకమంత్రం అని యజుర్వేదం చెప్పింది.

'తారకం' అనగా తరింపజేసేది. సారం అని అర్థం. రామ మంత్రాన్ని తారకమంత్రంగా వేదం అభివర్ణించింది. రమణీయమైనవాడు రాముడు. రమణీయం అంటే అందం. ఎప్పుడూ విసుగు కలిగించనిది, క్షణక్షణానికీ నిత్యనూతనంగా ఉండే సౌందర్యాన్ని రమణీయమని అంటారు. 'రామ' శబ్దానికి ఆనందం కలిగించేవాడు అని మరో అర్థం. యోగులు అంతర్ముఖులై ఏ ఆనందాన్ని అన్వేషిస్తున్నారో, ఏ బ్రహ్మమును చేరి ఆనందిస్తున్నారో, ఆ దివ్యపదమే శ్రీరామపదం. అదే సత్, చిత్ ఆనందం. ''రమన్తే యోగినో అస్మిన్నితి- రామః'' తత్వజ్ఞానమెరిగిన యోగులు సచ్చిదానంద ఘనమైన పరబ్రహ్మము నందే సదా రమిస్తూ ఉంటారు అంటుంది వేదం.

''ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం''

ఆపదలను పోగొట్టేవాడు, సర్వసంపదలను ఇచ్చేవాడు, లోకాభిరాముడు అయిన శ్రీరామునికి మాటిమాటికీ నమస్కరిస్తున్నాను అని పై శ్లోకానికి అర్థం. శ్రీరాముడు త్రికరణ శుద్ధిగా తనను నమ్ముకున్న వారిని, తాదాత్మ్యంతో స్మరించిన వారిని ఆపదల నుంచి కాపాడి, సంపదలను ఇస్తాడని దృఢవిశ్వాసం. యుగయుగాలుగా మానవజాతిలో వేళ్లూను కుంది. అందువల్లనే ప్రజలందరూ ప్రభువుగా కాకుండా, తమవానిగా భావించి తరించారు.



"నాయ నాయ యదృతేక్షరాష్టకం
పఞ్చమం న శివాయ యద్వినా
యద్ద్వయం భవతి ముక్తి హేతవే
తద్ద్వయం వయ ముపాస్త హేద్వయమ్"

తారక మంత్రమైన రామనామాన్ని ప్రస్తుతించే శ్లోకమిది. 'ర' అనే అక్షరం లోపిస్తే నారాయణాష్టాక్షరీ మంత్రం పరిపూర్ణమై మోక్షమార్గాన్ని చూపలేదు. 'మ' అనే అక్షరం లేకుండా శివపంచాక్షరి మంగళమును అనుగ్రహింపజాలదు. ఈ రెండు అక్షరాలు కలిసి ముక్తిహేతువవుతున్నాయి.

రామనామ మహిమ అపారం. రామ మంత్ర శక్తి అమేయం. కళ్యాణగుణాభిరాముని మనసారా కీర్తించిన వారంతా తరించారు. వశిష్ట, విశ్వామిత్రులే కాకుండా మారీచుడు సైతం రాముని గుణగణాలను మెచ్చుకున్నాడు. సీతాపహరణానికి సాయపడమని రావణుడు కోరినప్పుడు ''ఓ ప్రభూ! నిన్ను స్తుతిస్తూ పొగడ్తలతో ముంచెత్తేవారు ఎక్కడైనా, ఎప్పుడైనా దొరుకుతారు. కానీ అప్రియమైనా హితవచనాలు చెప్పేవారు అరుదుగా లభిస్తారు. రాముడంటే మూర్తాభవించిన ధర్మం. ఆయన సాధువు, సత్యపరాక్రమవంతుడు. రాముడు బాలుడుగా ఉన్నప్పుడు విశ్వామిత్రుడు యాగ సంరక్షణ కోసం వచ్చి నన్ను చావుదెబ్బ కొట్టాడు. ఆ దెబ్బలు ఇప్పటికీ మర్చిపోలేదు. మొన్నటికి మొన్న దండకారణ్యంలో మరోసారి ఆయన చేతిలో దెబ్బతిన్నాను. అప్పటి నుంచి నాకు నిద్రలో, కలలో కూడా రాముడు కనిపిస్తున్నాడు. ఇప్పుడు నువ్వు సాయపడటానికి 'రా' అని పిలిచినప్పుడు కూడా రాముడు గుర్తొచ్చి ఉలిక్కిపడుతున్నాను'' అన్నాడు. 'ర' అనే అక్షరం వినిపించినప్పుడల్లా రాముడు గుర్తొస్తున్నాడంటే మారీచుడు ఎంతటి భాగ్యవంతుడో అనిపిస్తుంది. అది పురాకృత సుకృత విశేషం. రామ అనే రెండక్షరాలు బీజాక్షరాలు. వాటి శక్తి అపరిమితం. అమోఘం. కాశీ క్షేత్రంలో మరణించిన వారికి విశ్వనాథుడు రామ మంత్రాన్ని స్వయంగా ఉపదేశిస్తాడట. అందుకే వారందరికీ ముక్తి లభిస్తోందని పురాణాలు చెబుతున్నాయి.

సీతాదేవిని వెదకడానికి వానరులతో కలిసి రామలక్ష్మణులు వెళ్లడానికి సేతువు నిర్మించేటప్పుడు వానరవీరులు పెద్ద పెద్ద రాళ్లు తెచ్చి సముద్రంలో పడవేస్తుండగా అవి మునిగిపోతున్నాయి. అప్పుడు వాళ్ల రాళ్లపై రామ-రామ అని రాసి పడేయగా అవి నీళ్లమీద తేలాయి. అలా రామ నామ మహిమతో వారధి నిర్మాణాన్ని అద్భుతంగా పూర్తి చేసి లంకకు వెళ్లారు. హనుమంతుని బలమంతా రామనామ స్మరణయే కాని, వేరు కాదు. నిరంతరం రామనామాన్ని జపించడం వల్ల

ఆయనకు అంతటి శక్తి సామర్థ్యాలు, వివేకం, ఆత్మస్థైర్యం లభించాయి.

ఒకసారి పార్వతీదేవి తన భర్తయైన శివుని సమీపించి ''స్వామీ! మీరు నిరంతరం ధ్యానం చేస్తూ జపిస్తుంటారు, అదేమిటి? అంటే- శాశ్వత బ్రహ్మానందాన్ని ప్రత్యక్షంగా నిచ్చి ఉపాసకులను తరింపజేసేది, జనన-మరణ దుఃఖ రూపమైన సంసారాన్ని నివర్తింపజేసేది అయిన మహామంత్రాన్ని బోధింపమని పరమశివుని కోరగా ప్రపంచానికి ఆది అయినది, పరమ పావనము, మహాశ్రేష్టము, చతుర్విధ పురుషార్థాలను ఇచ్చే దివ్యమంత్రం రామ నామాన్ని నిరంతరం జపించు. ఈ రామ మంత్రంనందే నేను రమిస్తున్నానని చెప్పాడు.

'రామం' అంటేనే ఆనందతత్వం. జగతిని ఉద్ధరించిన ఆనంద స్వరూపుడు శ్రీరాముడు. అందుకే



''ఓ రామా! నీ నామమెంతరుచిరా!'' అంటాడు రామదాసు. శక్తిమంతమైన సాత్విక మహామంత్రం శ్రీరామజయ మంత్రం. అలాంటి మంత్రశాస్త్ర సిద్ధమైన దీనిని సమర్థ రామదాసుగారి ద్వారా ఛత్రపతి శివాజీ స్వీకరించి, జపించి రామానుగ్రహంతో భవ్య సామ్రాజ్య స్థాపన చేశాడు.

ధర్మప్రతిష్ఠా దాతగా, క్షేమ ప్రదాతగా, రక్షకునిగా శ్రీరాముడు మనలను తరింపజేయాలని, అనుగ్రహించాలని ఆరాధన చేద్దాం. మన వచస్సు, భవిత సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని త్రికరణశుద్ధిగా ఆశిద్దాం. ■

---

**8వ పేజీ తరువాయి... ఉగాది...**


ఉపనాయకుల గురించి కూడా పంచాంగకర్త ద్వారా వినాలి. పంచాంగ శ్రవణం సమయంలో నవగ్రహాలను స్మరించుకోవాలి. దాంతో ఆయా గ్రహాల కరుణాకటాక్షాలు లభిస్తాయి. పంచాంగ శ్రవణం చేయించే వారికి చేసేవారికి, చేయించేవారికి ఎటువంటి ఫలితం లభిస్తుందో ఈ శ్లోకం ద్వారా తెలుసుకుందాం.

**శ్లో ॥ సూర్యః శౌర్యమథేందురింద్ర పదవీం సన్మంగళః**
**సద్బుద్ధించ బుధోగురుశ్చ గురుతాం శుక్ర స్సుఖంశంశనిః**
**రాహుర్బాహుబలం కరోతు సతతం కేతుః కులస్యోన్నతిం**
**నిత్యం ప్రీతికరా భవంతు భవతాం సర్వేకిలత్ర గ్రహాః**

సూర్యుని వల్ల శౌర్యం-తేజస్సు, చంద్రుని వల్ల వైభవం, కుజుని వల్ల సమస్త మంగళాలు, బుధుని వల్ల మంచి బుద్ధి-వికాసం, గురుని వల్ల కృప-జ్ఞానం, శుక్రుని వల్ల సుఖం, శని వల్ల దుఃఖరాహిత్యం-మేలు-శాంతి, రాహువు వల్ల ప్రాబల్యం, కేతువు వల్ల వంశవృద్ధి లభిస్తాయి. నవనాయకులు, ఉపనాయకుల వివరాలతో పాటు సంవత్సర శుభాశుభ గోచార ఫలితాలు పంచాంగ శ్రవణం చేసేవారు తెలుసుకుంటారు.

పంచాంగంలోని అయిదు అంగాల నుంచి కలిగే ఫలితాలను ఈ క్రింది శ్లోకం వెల్లడిస్తోంది.

**శ్లో ॥ తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్య వర్ధనమ్**
**నక్షత్రాత్థరతే పాపం, యోగాద్రోగనివారణమ్**
**కరణాత్కర్య సిద్ధిస్తు పంచాంగ ఫలముత్తమమ్**
**కాలవిత్కర్మ కృద్ధీమాన్ దేవతానుగ్రహం లభేత్**



తిథి వల్ల శ్రేయస్సు, ధనం, వారం వల్ల ఆయుష్షు పెరుగుతాయి. నక్షత్రం వల్ల పాపాలన్నీ తొలగిపోతాయి. యోగం వల్ల సమస్త రోగాలు సమసిపోతాయి. కరణం వల్ల కార్యసిద్ధి కలుగుతుంది. కాలం తెలిసి కర్మ చేసే బుద్ధిమంతుడు భగవంతుని అనుగ్రహాన్ని పొందుతాడు అని అర్థం.

నూతన తెలుగు ఉగాది పరాభవ నామ సంవత్సరం సమస్త ప్రజలకు, సకల శుభాలను ప్రసాదించాలని త్రికరణ శుద్ధిగా కోరుకుందాం. ■

శ్లో॥ పరాభవాబ్ధి రాజానః ప్రాప్నువంతి పరాభవం ।
అమయః క్షుద్ర ధాన్యాని ప్రభూతాని సువృష్టయః ॥


ఈ సంవత్సరము నందు రాజులు, సామంతులు, మాండలీకులు, దండ నాయకులు, న్యాయాధికారులు ప్రజలను నానావిధముల పీడించెదరు. ఆకలి బాధలధిక మగును. రాజులు పరస్పరము కలహించి పరాభవమొందెదరు. క్షుద్ర ధాన్యములు (అపర) బాగుగా ఫలించును. మధ్యమ వర్షములు ఉండును.

చైత్ర, వైశాఖములందు ఆహార ధాన్యముల ధరలు పెరుగును. మేఘాడంబరము, ఉరుములు, మెరుపులుండును. వడగాల్పు లధికము. జ్యేష్ఠమున వడగాల్పులు అధికముగా నుండును. అగ్ని భయములుండును. ఆషాఢమున అల్పవృష్టి, ఆహారధాన్యముల ధరలు పెరుగును. శ్రావణమున అత్యధిక వర్షములు, భాద్రపదమున ఖండవృష్టి, దుర్భిక్షము. ఆశ్వయుజమున ధాన్యములు, ధాతు వస్తువులు, రసవస్తువుల ధరలు పెరుగును. కార్తిక, మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణ మాసములలో ధరలు సరసము. పశ్చిమ దేశములందు ఆహార ధాన్యముల ధరలు సరసము. సింధు, పంజాబ్ సరిహద్దు ప్రాంతములందు పంటలు బాగుగా ఫలించును. ఈ సంవత్సరమున తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రములలో కనిపించు గ్రహణములు లేవు. ఈ సంవత్సరము జ్యేష్ఠ మాసము అధికమాసము.

ఈ సం॥ వైశాఖ బ.తదియ, సోమవారం తేది: 4.5.26 నుండి అధికజ్యేష్ఠ శుద్ధ త్రయోదశి, తేది: 29.5.26 వరకు వాస్తు డొల్లు కర్తరి. వైశాఖ బ.నవమి, సోమవారం తేది: 11.5.26 నుండి అధికజ్యేష్ఠ శు.నవమి, తేది: 25.5.26 వరకు అగ్ని (నిజ) వాస్తుకర్తరి.

ఈ సం॥ అధిక జ్యేష్ఠ బహుళ పాడ్యమి, సోమవారం తేది: 1.6.2026, రా.1.08 లకు గురువు కర్కాటక రాశిలోకి ప్రవేశం, కావున (పుష్కర స్నానారంభం తేది: 2.6.26, మంగళవారం అరుణోదయవేళ నుండి) సార్ధత్రికోటి తీర్థరాజసహిత యమునా నదీ పుష్కరాలు. పుష్కరకాలంలో నదీ స్నానం విశేషం. పుష్కరకాలం 12 రోజులు.

ఈ సం॥ నిజజ్యేష్ఠ బహుళ అమావాస్య, మంగళవారం తేది: 14.7.26 నుండి శ్రావణ శుద్ధ పాడ్యమి, గురువారం తేది: 13.8.26 వరకు గురుమూఢమ.



ఆశ్వయుజ శుద్ధ అష్టమి, సోమవారం తేది: 19.10.26 నుండి ఆశ్వయుజ బహుళ చవితి, గురువారం తేది: 29.10.26 వరకు శుక్రమూఢమ. ఈ మూఢమ సమయంలో శుభకార్యక్రమాలు ఆచరించుట నిషేధం.

# జాగరూకతకు సూచిక... శ్రీ పరాభవ

### రాజాది నవ నాయక నిర్ణయ ఫలము

1. రాజు-గురుడు: గురుడు రాజైనందున ప్రజలు కర్మలు చక్కగా ఆచరింతురు. పాలకులు మంచి మార్గములో పయనించెదరు. ప్రజలకు సుభిక్షం, ఆరోగ్యం, సుఖము, మంచి పంటలు పండి రైతులు సుభిక్షముతో ఉందురు.

2. మంత్రి-కుజుడు: కుజుడు మంత్రి అయినందున పట్టణములయందు, గ్రామములందు అధిక అగ్ని ప్రమాదములు, కోట్లాది రూపాయల నష్టము, వర్షములు తక్కువగా కురియును. ప్రజలు నీటి కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటారు.

3. సైన్యాధిపతి-చంద్రుడు: చంద్రుడు సేనాధిపతి అయినందున అధిక వర్షములు కురియును. ప్రతి వస్తువుకు ధరలు అధికం. ప్రజలలో ఆరోగ్యం బాగుంటుంది. పాడి పరిశ్రమ అభివృద్ధి, సుఖముగా జీవిస్తారు. అన్ని రకాల పంటల ఉత్పత్తి పెరుగును.

4. సస్యాధిపతి-శుక్రుడు: శుక్రుడు సస్యాధిపతి అయినందున మెట్ట పొలములు, మాగాణి పొలములు రెండునూ ఫలించును. పాండు వర్ణం గల భూములు విశేషంగా పండును. వర్షములు సస్యానుకూలముగా కురియుటచే రైతులు ఆనందం చెందుదురు.

5. ధాన్యాధిపతి-బుధుడు: బుధుడు ధాన్యాధిపతి అయినందున మధ్యమ వృష్టియు పంటలు తక్కువగా పండును. గాలివానలు అధిక మగుటచే పంటలు పాడగును. పాలకులు భయభ్రాంతులగు సంఘటనలు అనేకం జరుగును. మంత్రులకు ప్రాణగండం.

6. అర్ఘాధిపతి-చంద్రుడు: చంద్రుడు అర్ఘాధిపతి అయినందున అన్ని రకాల పంటలు బాగుగా పండును. ధరలు బాగా వచ్చుటచే రైతులు అభివృద్ధి పథంలో ఉందురు. ధాన్యం ధర విపరీతముగా పెరుగును. ప్రత్తి, నూలు వస్త్రాల ధరలు పెరుగును. సస్యానుకూల వర్షములు కురియును.

7. మేఘాధిపతి-చంద్రుడు: చంద్రుడు మేఘాధిపతి అయినందున పాడిపరిశ్రమ అభివృద్ధిపథంలో ఉండును. పాల ధర పెరుగును. అన్ని రకాల ధాన్యాలు ఫలించును. నూతన జాతి గోవులను సృష్టించెదరు. తెలుపు వంగడాలు బాగా పండును. వస్త్రాల ధరలు పెరుగును.

8. రసాధిపతి-రవి: రవి రసాధిపతి అయినందున నువ్వులు, నూనె, బెల్లము, ఉప్పు మొదలగు రసజాతులకు ధరలు తగ్గును. రసాయన పదార్థాలు దొరుకుట దుర్లభము. నెయ్యి ధర పెరుగును. జనులు సుఖముగా ఉందురు. కొన్నిచోట్ల రాజకీయ సంక్షోభం కలుగును.

9. నీరసాధిపతి-గురుడు: గురుడు నీరసాధిపతి అయి నందున రత్నములు, బంగారము, ధాన్యము, ప్రత్తి, తోళ్ళు, పువ్వులు, మంచి గంధము, కస్తూరి, అగరు మొదలగు వాటికి ధరలు పెరుగును. అన్ని వర్గముల వారు సుఖముగా ఉందురు.

### పశు పాలక నిర్ణయ ఫలము

పశుపాలకుడు-శ్రీకృష్ణుడు: పశుపాలకుడు శ్రీకృష్ణుడు అయినందున పశువులకు వృద్ధి, సుభిక్షము, పంటలు బాగుగా ఫలించుటచే ధన్యాధుల ధరలు తగ్గును. పశువులకు గడ్డి, నీరు సమృద్ధిగా లభించును. ప్రజలకు పాడిపంటల అభివృద్ధి ధనధాన్య సంపత్తులు కలుగును.

గోష్ట ప్రాపకుడు-శ్రీకృష్ణుడు: గోష్టప్రాపకుడు శ్రీకృష్ణుడు అయినందున గోజాతి చక్కగా పాలనొసంగును. పాడిపంటల సమృద్ధియుండును. సమస్త ప్రాణికోటియు రోగవర్జితులై సుఖింతురు. ధరలు సరసముగా నుండును.

గోష్ట బహిష్కర్త- శ్రీకృష్ణుడు: గోష్టబహిష్కర్త శ్రీకృష్ణుడు అయినందున పశువులు తృణవృద్ధితో వర్ధిల్లును. ధరలు తగ్గును. మంచి పంటలు లభించును. సుభిక్ష క్షేమమారోగ్యములు కలుగును.

అధికమాస ఫలము: " జ్యేష్ట ద్వయే నృపధ్వంసో ధాన్యాని క్షితిసత్తమే" అను ప్రమాణముచే, జ్యేష్టమాసమధికమైన

### ఆదాయ వ్యయములు - రాజపూజ్య అవమానములు

| రాశులు | ఆదాయం | వ్యయం | రాజపూజ్యం | అవమానం |
|---|---|---|---|---|
| మేషం | 11 | 5 | 2 | 4 |
| వృషభం | 5 | 14 | 5 | 4 |
| మిథునం | 8 | 11 | 1 | 7 |
| కర్కాటకం | 2 | 11 | 4 | 7 |
| సింహం | 5 | 5 | 7 | 7 |
| కన్య | 8 | 11 | 3 | 3 |
| తుల | 5 | 14 | 6 | 3 |
| వృశ్చికం | 11 | 8 | 2 | 6 |
| ధనుస్సు | 14 | 11 | 5 | 6 |
| మకరం | 2 | 8 | 1 | 2 |
| కుంభం | 2 | 8 | 4 | 2 |
| మీనం | 14 | 11 | 7 | 2 |

సంవత్సరమున రాజుల వల్ల ప్రజలకు భయము. చోరభీతి, అగ్ని బాధలు కలుగును. నెయ్యి, నూనెలు, ఆహార ధాన్యముల ధరలు కొంత పెరుగును. రాజ యుద్ధము, సస్యనాశనములు వుండును.

### మేష సంక్రమణ ప్రవేశ కాల ఫలము

శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర బహుళ ద్వాదశి మంగళవారం, తేది: 14.4.2027 ఉ. 11.46 ని॥లకు రవి మేషరాశి ప్రవేశముచే లోకమున అగ్ని భయములు, దుర్మార్గులు ప్రబలుట, కలహములు సంభవించును. ధాన్యాదులకు ధరలు పెరుగుట. రాజులు, ప్రజలు నానావిధ సంతోషములు గలవారగుదురు. ప్రజాకల్లోలములు, చోర బాధలు నుండును.

### రవి ఆర్ద్రాప్రవేశ కాల ఫలము

ఈ సం॥ నిజ జ్యేష్ఠ బహుళ నవమి సోమవారం తేది: 22.6.26, రా. 8.39 ని॥లకు రవి ఆరుద్రా ప్రవేశముచే సమస్త జీవరాశులు సుఖించును. సుభిక్షము, సస్యవృద్ధి, పాడిపంటల సమృద్ధిచే ధరలు తగ్గుట యుండును. హస్తా నక్షత్రము వలన సమస్త ప్రాణికోటియు సుఖించును.

### బార్హస్పత్య మానాబ్ద ఫలము

బార్హస్పచ్యమానాబ్దముచే సిద్ధార్థి నామ సంవత్సరము. అధికవృష్టి, పాడిపంటల సమృద్ధి కలుగును. రాజులు పరస్పరము శాంతిని కోరెదరు. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లెదరు. ధరలు సరసముగానుండును.

### ప్రత్యబ్దయోగ పంచక ఫలములు

1. జ్యేష్ఠ శుద్ధ ప్రతిప్రద్యుక్త (మంగళ)వారఫలం : దుర్భిక్షము, యుద్ధము, రోగములవల్ల ప్రజలు భయకంపితులగుదురు. రాజులు, ప్రజలు పరస్పరము విరోధము కలిగియుందురు. పట్టణములు, గ్రామములు, వనములు, పర్వతములు అగ్నిదగ్ధములగును. చోరులు, దుర్మార్గులు ప్రబలుదురు. ప్రజలకు ధన,మాన,ప్రాణ భంగములు కలుగును.

2. ఆషాఢ శుద్ధ పంచమీ యుక్త (ఆది)వారఫలం : ఆదివారమైనందున దుర్భిక్ష భయము, భీతి, అల్పవృష్టి కలుగును.

3. ఆషాఢ శుద్ధ స్వాతీ నక్షత్రయుక్త (అష్టమి)తిథిఫలం : గాలి అధికముగా వీచును. సర్వసస్యములు ఫలించును.

4. ఆషాఢ కృష్ణపక్ష రోహిణీ నక్షత్ర యుక్త (దశమి)తిథిఫలం : సమస్త సస్యములు చక్కగా ఫలించును.

5. పుష్య బహుళ అమావాస్యయుక్త (శని)వారఫలం : భార్యాభర్తలకు, తండ్రీ కొడుకులకు మిత్రులకు ఎడబాటులు, విరోధములు, దు:ఖములు సంభవించే అవకాశముంది.

### ఆఢక స్థితి నిర్ణయము

ఆఢకము బ్రాహ్మణుని చేతిలో ఉండుటచే దుర్భిక్షం, భయోత్పాతములు, ప్రజాక్షోభ, పాడిపంటల క్షయము, ఆహార ధాన్యముల కొరత, ధాన్యాధి ధరలు పెరుగును. దేవమానము ననుసరించి 60 యోజనముల వెడల్పు, 100 యోజనముల ఎత్తు కలిగియుండి 4 తూముల వర్షం కురియును. అందులో సముద్రమందు 7 భాగములు, పర్వతములయందు 9 భాగములు, భూమియందు 4 భాగములు వర్షం కురియును.

### కందాయ ఫలములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అశ్విని | 4-0-0 | మఖ | 7-0-3 | మూల | 2-0-1 |
| భరణి | 4-1-2 | పుబ్బ | 2-1-0 | పూ.షా. | 5-1-3 |
| కృత్తిక | 7-2-4 | ఉత్తర | 5-2-2 | ఉ.షా. | 0-2-0 |
| రోహిణి | 2-0-1 | హస్త | 0-0-4 | శ్రవణం | 3-0-2 |
| మృగశిర | 5-1-3 | చిత్త | 3-1-1 | ధనిష్ఠ | 6-1-4 |
| ఆర్ద్ర | 0-2-0 | స్వాతి | 6-2-3 | శతభిషం | 1-2-1 |
| పునర్వసు | 3-0-2 | విశాఖ | 1-0-0 | పూ.భా. | 4-0-3 |
| పుష్యమి | 6-1-4 | అనూరాధ | 4-1-2 | ఉ.భా. | 7-1-0 |
| ఆశ్రేష | 1-2-1 | జ్యేష్ఠ | 7-2-4 | రేవతి | 2-2-2 |

**ఫలము :** మొదటి సున్న వ్యాధి, రెండవ సున్న మనోవ్యథ, మూడవ సున్న హాని, మూడు సున్నలు నిష్ఫలం, మొత్తం సంఖ్యలను కలిపి 3చే భాగించగా - బేసి సంఖ్య ధన లాభ మును, సరిసంఖ్య సమలాభమును, సున్న వచ్చిన నిష్ఫలం. ఒక్కొక్క కందాయము నాలుగు మాసాల వరకు ఉండును.

### మకర సంక్రాంతి నిర్ణయ ఫలము

శ్రీ పరాభవనామ సంవత్సర పుష్య శు॥సప్తమి గురువారం అనగా 14.1.2027 రా.3.32 ని॥లకు ఉత్తరాషాఢ నక్షత్ర ద్వితీయ చరణముచే రవి మకరరాశి ప్రవేశమునకు తిథి సప్తమి రేవతీ నక్షత్రము శివయోగం వణ కరణం వృశ్చిక లగ్నంలో సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశం.

సంక్రమణము గురువారం అయినందున సుఖము, మందనామ వలన విప్రనష్టం. వేపాకు ఉదకస్నానం వలన రోగం. యవాక్షత ధారణ వలన గోధుమ ధాన్యములకు నష్టము కలుగును. సప్తమి తిథి వలన క్షేమకరము. ఉష:కాలము వలన గోపాలుర నాశము. వృశ్చిక లగ్నము వలన కఠినము. ఉత్తరాషాఢ నక్షత్రము వలన మంచి వర్షములు కురియును. వణ కరణము వలన కంబళి వస్త్రధారణ విప్రనాశము. గంధధారణ వస, ఓషధి వలన అశుభము. జిల్లేడు పుష్పధారణ వలన ఫలనాశము. పగడ భూషణ ధారణ వలన దుష్టనాశము. తరగం(సత్తు) భోజనపాత్ర ధారణవలన రోగము. ఆహారము పెరుగు వలన తేజోహీనము, తాటి ఫలము వలన శుభము. చిల్లకోల ఆయుధము వలన యుద్ధము, నెమలి వలన ఛత్రధారణ వలన అభయం. దున్నపోతు వాహనము వలన ఆకలి బాధ, చపల ముఖము వలన అనావృష్టి, కూర్చుని వుండుటవలన మధ్యమ ధరలు, వాయవ్య గమనము వలన వాయవ్యమునకు క్షామము.

### రాశిఫలితములు

**మేషం** (అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో బంధు, మిత్రులతో విరోధమేర్పడకుండా జాగ్రత్త పడుట మంచిది. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటారు. స్వల్ప అనారోగ్యబాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసికాందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేక పోతారు. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలున్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా నుండుట మంచిది. ఋణప్రయత్నాలు చేస్తారు. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో వృత్తి,

ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. కుటుంబసౌఖ్యం సంపూర్ణంగా లభిస్తుంది. గౌరవ, మర్యాదలు పెరుగుతాయి. పిల్లలకు సంతోషం కలిగించే కార్యాలు చేస్తారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో అపకీర్తి రాకుండా జాగ్రత్త పడుట మంచిది. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. ప్రయాణాల్లో వ్యయ, ప్రయాసలు తప్పవు. కలహాలకు దూరంగా ఉండుటకు ప్రయత్నించాలి. దూర వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో నూతన వస్తు, వస్త్ర, వాహన, ఆభరణ, లాభాలను పొందుతారు. ఆకస్మిక ధనలాభయోగ ముంటుంది. శుభవార్తలు వింటారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తి అవుతుంది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో మానసికానందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా నుంటాయి. కొన్ని జటిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. పిల్లలపట్ల జాగ్రత్తగా నుండుట మంచిది. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో కుటుంబ విషయాలపై అనాసక్తితో ఉంటారు. గృహంలో మార్పులు జరిగే అవకాశాలున్నాయి. తలచిన కార్యాలు ఆలస్యంగా నెరవేరతాయి. కొన్నికార్యాలు విధిగా రేపటికి వాయిదా వేసుకుంటారు. స్త్రీలతో జాగ్రత్తగా నుండుట మంచిది.

**వృషభం** (కృత్తిక 2,3,4; రోహిణి; మృగశిర 1,2 పాదాలు)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో ధర్మకార్యాలు చేయుటయందు ఆసక్తి పెరుగుతుంది. దైవదర్శనం చేసుకుంటారు. కుటుంబసౌఖ్యముంటుంది. మానసికానందాన్ని అనుభవిస్తారు. పేరుప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధనలాభముంటుంది. శుభవార్తలు వింటారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో బంధు, మిత్రులతో విరోధమేర్పడకుండా జాగ్రత్త పడుట మంచిది. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటారు. స్వల్ప అనారోగ్యబాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసిక ఆందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేక పోతారు. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలున్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా నుండుట మంచిది. ఋణప్రయత్నాలు చేస్తారు.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో ప్రయత్నకార్యాలందు దిగ్విజయాన్ని పొందుతారు. ఆకస్మిక ధనలాభముంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో మానసికానందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా నుంటాయి. కొన్ని జటిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యల్లో జాగ్రత్తగా నుండుట మంచిది. మోసపోయే అవకాశాలుంటాయి. ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది. నూతన కార్యాలు ప్రారంభించరాదు. ప్రయాణాలెక్కువ చేస్తారు.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో కుటుంబ విషయాలపై అనాసక్తితో ఉంటారు. గృహంలో మార్పులు జరిగే అవకాశాలున్నాయి. తలచిన కార్యాలు ఆలస్యంగా నెరవేరతాయి. కొన్నికార్యాలు విధిగా రేపటికి వాయిదా వేసుకుంటారు. స్త్రీలతో జాగ్రత్తగా నుండుట మంచిది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్త పడుట మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలెదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. ఋణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశముంటుంది.

**మిథునం** (మృగశిర 3,4 పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3 పాదాలు)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో వృత్తి, ఉద్యోగరంగాల్లో ఆలస్యంగా అభివృద్ధి వుంటుంది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలుంటాయి.ఏ విషయంలోను స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు. అనుకోని ఆపదల్లో చిక్కుకోకుండా గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడుట మంచిది. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో ధర్మకార్యాలు చేయుటయందు ఆసక్తి పెరుగుతుంది. దైవదర్శనం చేసుకుంటారు. కుటుంబసౌఖ్యముంటుంది. మానసికానందాన్ని అనుభవిస్తారు. పేరుప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధనలాభముంటుంది. శుభవార్తలు వింటారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో బంధు, మిత్రులతో విరోధమేర్పడకుండా జాగ్రత్త పడుట మంచిది. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటారు. స్వల్ప అనారోగ్యబాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసికాందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేక పోతారు.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. వృత్తిలో ఇబ్బందుల అధిగమిస్తారు. మీరు చేసే ప్రతి పనిలో వ్యతిరేక ఫలితాలు కలుగకుండా జాగ్రత్త అవసరం. నూతన కార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ధైర్యసాహసాలతో నూతన కార్యాలు ప్రారంభిస్తారు.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యల్లో జాగ్రత్తగా నుండుట మంచిది. మోసపోయే అవకాశాలుంటాయి. ఆర్థిక పరిస్థితి ఆందోళన కరంగా మారుతుంది. నూతన కార్యాలు ప్రారంభించరాదు. ప్రయాణాలెక్కువ చేస్తారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో మానసిక ఆందోళన తొలగుతుంది. ఆరోగ్యం గూర్చి జాగ్రత్త వహించాలి. ఆకస్మిక భయం దూరమవుతుంది. ప్రయాణాల్లో మెలకువ అవసరం. ప్రయత్నకార్యాల్లో ఇబ్బందులెదురవుతాయి. విదేశయాన ప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్త పడుట మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలెదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. ఋణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశముంటుంది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా నుంటాయి. ఆకస్మిక ధనలాభంతో ఋణ బాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొనుటకు కృషి చేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు.

**కర్కాటకం** (పునర్వసు 4వ పాదం; పుష్యమి; ఆశ్లేష)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో ఋణప్రయత్నాలు తొందరగా ఫలిస్తాయి. స్థానచలన సూచనలుంటాయి. శుభకార్యాల మూలకంగా ధనవ్యయం అధికమవుతుంది. ప్రయాణాలెక్కువ చేస్తారు. అనారోగ్య మేర్పడకుండా జాగ్రత్త అవసరం. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో వృత్తి, ఉద్యోగరంగాల్లో ఆలస్యంగా అభివృద్ధి వుంటుంది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలుంటాయి.ఏ విషయంలోను స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు. అనుకోని ఆపదల్లో చిక్కుకోకుండా గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడుట మంచిది. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో ధర్మకార్యాలు చేయుటయందు ఆసక్తి పెరుగుతుంది. దైవదర్శనం చేసుకుంటారు. కుటుంబ సౌఖ్యముంటుంది. మానసికానందాన్ని అనుభవిస్తారు. పేరుప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధనలాభముంటుంది. శుభవార్తలు వింటారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో మానసికాందోళనతో కాలం గడుస్తుంది. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించక తప్పదు. ప్రయత్నకార్యాలు ఆలస్యంగా సఫలమవుతాయి. చెడుపనులకు దూరంగా నుండుట మంచిది. వృత్తి ఉద్యోగరంగాల్లో అభివృద్ధి ఉంటుంది. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్త అవసరం.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో మానసిక ఆందోళన తొలగుతుంది. ఆరోగ్యం గూర్చి జాగ్రత్త వహించాలి. ఆకస్మిక భయం దూరమవుతుంది. ప్రయాణాల్లో మెలకువ అవసరం. ప్రయత్నకార్యాల్లో ఇబ్బందు లెదురవుతాయి. విదేశయాన ప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో ప్రయత్నం మేరకు స్వల్పలాభముంటుంది. వృథా

ప్రయాణాలెక్కువ చేస్తారు. వ్యాపార రంగంలో లాభాయింటాయి. ఋణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా నుంటాయి. ఆకస్మిక ధనలాభంతో ఋణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొనుటకు కృషి చేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో ఆరోగ్యం గూర్చి జాగ్రత్తపడుట మంచిది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. కుటుంబ కలహాలకు దూరంగా వుంటే మేలు. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. డబ్బును పొదుపుగా వాడతారు.

## సింహం (మఖ; పుబ్బ; ఉత్తర 1వ పాదం)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో అన్నికార్యములందు విజయాన్ని సాధిస్తారు. అంతటా సౌఖ్యాన్ని పొందుతారు. శత్రుబాధలుండవు. శుభవార్తలు వింటారు. గౌరవ, మర్యాదలు అధికమవుతాయి. అద్భుత శక్తి సామర్థ్యాలను పొందగలుగుతారు. కుటుంబంలో అభివృద్ధితో పాటు ఆకస్మిక ధనలాభముంటుంది. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో ఋణ ప్రయత్నాలు తొందరగా ఫలిస్తాయి. స్థానచలన సూచన లుంటాయి. శుభకార్యాల మూలకంగా ధనవ్యయం అధిక మవుతుంది. ప్రయాణాలెక్కువ చేస్తారు. అనారోగ్యమేర్పడ కుండా జాగ్రత్త అవసరం. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో వృత్తి, ఉద్యోగరంగాల్లో ఆలస్యంగా అభివృద్ధి వుంటుంది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలుంటాయి. ఏ విషయంలోను స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు. అనుకోని ఆపదల్లో చిక్కుకోకుండా గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడుట మంచిది.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో ప్రయత్నకార్యాలకు ఆటంకాలెదురవుతాయి. బంధుమిత్రులతో జాగ్రత్తగా మెలగుట మంచిది. ఆకస్మిక కలహాలకు అవకాశముంటుంది. ధననష్టాన్ని అధిగమించుటకు ఋణప్రయత్నం చేస్తారు. కుటుంబ విషయాల్లో మార్పులు వుంటాయి.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో ఉండడం వల్ల ప్రయత్నం మేరకు స్వల్పలాభముంటుంది. వృథా ప్రయాణాలెక్కువ చేస్తారు. వ్యాపార రంగంలో లాభాయింటాయి. ఋణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగియుంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తుల్ని కలుస్తారు. ఆకస్మిక లాభాలుంటాయి.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో ఆరోగ్యం గూర్చి జాగ్రత్తపడుట మంచిది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. కుటుంబ కలహాలకు దూరంగా వుంటే మేలు. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. డబ్బును పొదుపుగా వాడతారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో ప్రయాణాల్లో వ్యయ ప్రయాసలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టమేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. అనారోగ్య బాధలు తొలగుటకు డబ్బు ఎక్కువ ఖర్చుచేస్తారు. తీర్థయాత్రకు ప్రయత్నిస్తారు. దైవదర్శనం ఉంటుంది. స్త్రీలు మనోల్లాసాన్ని పొందుతారు.

## కన్య (ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2 పాదాలు)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృథా ప్రయాణా లెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా నుండుట మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనం వహించక తప్పదు. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో అన్నికార్యములందు విజయాన్ని సాధిస్తారు. అంతటా సౌఖ్యాన్ని పొందుతారు. శత్రుబాధలుండవు. శుభవార్తలు వింటారు. గౌరవ, మర్యాదలు అధికమవుతాయి. అద్భుత శక్తి సామర్థ్యాలను పొందగలుగు తారు. కుటుంబంలో అభివృద్ధితో పాటు ఆకస్మిక ధనలాభముంటుంది. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో ఋణప్రయత్నాలు తొందరగా ఫలిస్తాయి. స్థానచలన సూచనలుంటాయి. శుభకార్యాల మూలకంగా ధనవ్యయం అధికమవుతుంది. ప్రయాణాలెక్కువ చేస్తారు. అనారోగ్య మేర్పడకుండా జాగ్రత్త అవసరం.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో విదేశయాన ప్రయత్నం సులభంగా నెరవేరుతుంది.

మనోవిచారాన్ని పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. ఆకస్మిక ధననష్టంపట్ల జాగ్రత్త వహించుట మంచిది. నూతన కార్యాలు వాయిదా వేసుకుంటారు. ప్రయాణాలు ఎక్కువ చేస్తారు.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగియుంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తుల్ని కలుస్తారు. ఆకస్మిక లాభాలుంటాయి. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో పిల్లలవల్ల ఇబ్బందులనెదుర్కొంటారు. అధికారులతో గౌరవింపబడతారు. పట్టుదలతో కొన్ని కార్యాలు పూర్తి చేసుకుంటారు. అనారోగ్య బాధలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయుట మంచిది. నూతనవ్యక్తులు పరిచయమవుతారు.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో ప్రయాణాల్లో వ్యయ ప్రయాసలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టమేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. అనారోగ్య బాధలు తొలగుటకు డబ్బు ఎక్కువ ఖర్చుచేస్తారు. తీర్థయాత్రకు ప్రయత్నిస్తారు. దైవదర్శనం ఉంటుంది. స్త్రీలు మనోల్లాసాన్ని పొందుతారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. నూతన వస్తు, ఆభరణాలను ఖరీదు చేస్తారు. ముఖ్యమైన కార్యాలు పూర్తి అవుతాయి.

**తుల** (చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధ వహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలధికమవుతాయి. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృథా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా నుండుట మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనం వహించక తప్పదు. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో అన్నికార్యములందు విజయాన్ని సాధిస్తారు. అంతటా సౌఖ్యాన్ని పొందుతారు. శత్రుబాధలుండవు. శుభవార్తలు వింటారు. గౌరవ, మర్యాదలు అధికమవుతాయి. అద్భుత శక్తి సామర్థ్యాలను పొందగలుగుతారు. కుటుంబంలో అభివృద్ధితో పాటు ఆకస్మిక ధనలాభముంటుంది.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో, ఋణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యముంటుంది. శతృబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో పిల్లలవల్ల ఇబ్బందులనెదుర్కొంటారు. అధికారులతో గౌరవింపబడతారు. పట్టుదలతో కొన్ని కార్యాలు పూర్తి చేసుకుంటారు. అనారోగ్య బాధలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయుట మంచిది. నూతనవ్యక్తులు పరిచయమవుతారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో చంచలం అధికమవుతుంది. గృహంలో మార్పులు కోరుకుంటారు. స్వల్ప అనారోగ్య కారణంతో నిరుత్సాహంగా ఉంటారు. స్త్రీలతో తగాదాలేర్పడే అవకాశాలుంటాయి. ప్రయత్న కార్యాలు ఫలిస్తాయి. కొన్ని పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. ప్రయాణాలుంటాయి.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. నూతన వస్తు, ఆభరణాలను ఖరీదు చేస్తారు. ముఖ్యమైన కార్యాలు పూర్తి అవుతాయి. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలున్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా నుండుట మంచిది. ఋణప్రయత్నాలు చేస్తారు.

**వృశ్చికం** (విశాఖ 4వ పాదం; అనూరాధ; జ్యేష్ఠ)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్త వహించుట అవసరం. నూతన కార్యాలకు ఆటంకాలేర్పడతాయి. కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందుల నెదుర్కొంటారు. ఇతరులకు హాని తలపెట్టు కార్యాలకు దూరంగా వుంటారు. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి. నూతన

గృహకార్యాలపై శ్రద్ధ వహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలధిక మవుతాయి. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా నుండుట మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనం వహించక తప్పదు.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో ప్రయత్న కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. బంధు, మిత్రులతో విరోధమేర్పడే అవకాశాలుంటాయి. స్త్రీల మూలకంగా శతృబాధలనుభవిస్తారు. ఏదో ఒక విషయం మనస్తాపానికి గురిచేస్తుంది. పిల్లలపట్ల మిక్కిలి పట్టుదల పనికిరాదు. పగ సాధించు ప్రయత్నాన్ని వదిలివేయడం మంచిది.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో చంచలం అధికమవుతుంది. గృహంలో మార్పులు కోరుకుంటారు. స్వల్ప అనారోగ్య కారణంతో నిరుత్సాహంగా ఉంటారు. స్త్రీలతో తగాదాలేర్పడే అవకాశాలుంటాయి. ప్రయత్న కార్యాలు ఫలిస్తాయి. కొన్ని పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. ప్రయాణాలుంటాయి. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో అపకీర్తి రాకుండా జాగ్రత్త పడుట మంచిది. మనోల్లాసాన్ని పొందుతారు. సోదరులతో వైరమేర్పడకుండా మెలగాలి. తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఆలస్యంగా తొలగిపోతాయి. నూతన వ్యక్తుల జోలికి వెళ్లరాదు.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలున్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా నుండుట మంచిది. ఋణప్రయత్నాలు చేస్తారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా నుండుట మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయమేర్పడుతుంది. ప్రయాణాలవల్ల లాభాన్ని పొందుతారు. తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. నూతనకార్యాలు వాయిదా వేసుకోక తప్పదు.

**ధనుస్సు** (మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1వ పాదం)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో రాజకీయ వ్యవహారాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నుంటారు. ఇతరులకు ఉపకరించు పనులు చేపడతారు. గౌరవమర్యాదలు లభిస్తాయి. శుభవార్తలు వింటారు. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో ఉండడం వల్ల మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్త వహించుట అవసరం. నూతన కార్యాలకు ఆటంకాలేర్పడతాయి. కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందుల నెదుర్కొంటారు. ఇతరులకు హాని తలపెట్టు కార్యాలకు దూరంగా వుంటారు. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధ వహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలధికమవుతాయి.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో అనారోగ్య బాధలతో సతమతమవుతారు. స్థానచలన సూచనలుంటాయి. నూతన వ్యక్తులు కలుస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా నుండక మానసికాందోళన చెందుతారు. గృహంలో మార్పులు కోరుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు దూరమవుతాయి.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో అపకీర్తి రాకుండా జాగ్రత్త పడుట మంచిది. మనోల్లాసాన్ని పొందుతారు. సోదరులతో వైరమేర్పడకుండా మెలగాలి. తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఆలస్యంగా తొలగిపోతాయి. నూతన వ్యక్తుల జోలికి వెళ్లరాదు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో ఆకస్మిక ధనలాభయోగముంటుంది. కుటుంబంలో సంతృప్తికరంగా ఉంటారు. పేరు, ప్రతిష్ఠలు లభిస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలుంటాయి. అంతటా అనుకూల వాతావరణ మేర్పడుతుంది. స్త్రీలు సౌభాగ్యాన్ని పొందుతారు. బంధు, మిత్రులు కలుస్తారు.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా నుండుట మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయమేర్పడుతుంది. ప్రయాణాలవల్ల లాభాన్ని పొందుతారు. తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. నూతనకార్యాలు వాయిదా వేసుకోక తప్పదు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో అనవసరమైన భయాందోళనలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయుట మంచిది. వృత్తి ఉద్యోగ

రంగాల్లో స్థానచలన సూచనలున్నవి. ఆర్థిక పరిస్థితిలో మార్పులుంటాయి. ఋణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**మకరం** (ఉ.షా. 2,3,4 పాదాలు; శ్రవణం; ధనిష్ఠ 1,2 పాదాలు)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. ఋణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది. బంధు, మిత్రులతో వైరమేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. రహస్య శతృబాధలుండే అవకాశం వుంది. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో రాజకీయ వ్యవహారాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నుంటారు. ఇతరులకు ఉపకరించు పనులు చేపడతారు. గౌరవమర్యాదలు లభిస్తాయి. శుభవార్తలు వింటారు. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్త వహించుట అవసరం. నూతన కార్యాలకు ఆటంకాలేర్పడతాయి. కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందుల నెదుర్కొంటారు. ఇతరులకు హాని తలపెట్టు కార్యాలకు దూరంగా వుంటారు.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో కుటుంబమంతా సంతోషంగా నుంటారు. గతంలో వాయిదా వేసిన పనులన్నీ పూర్తి చేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యమేర్పడుతుంది. స్థిర నివాసముంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్నకార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో ఆకస్మిక ధనలాభయోగముంటుంది. కుటుంబంలో సంతృప్తికరంగా ఉంటారు. పేరు, ప్రతిష్ఠలు లభిస్తాయి. సంఘంలో గౌరవమర్యాదలుంటాయి. అంతటా అనుకూల వాతావరణమేర్పడుతుంది. స్త్రీలు సౌభాగ్యాన్ని పొందుతారు. బంధు, మిత్రులు కలుస్తారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో విదేశయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో అనుకోకుండా లాభమేర్పడే అవకాశముంటుంది. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టాన్ని అధిగమిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో అనవసరమైన భయాందోళనలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయుట మంచిది. వృత్తి ఉద్యోగరంగాల్లో స్థానచలన సూచనలున్నవి. ఆర్థిక పరిస్థితిలో మార్పులుంటాయి. ఋణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో అనారోగ్య బాధలను అధిగమిస్తారు. నూతన కార్యాలకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపార రంగాల్లో ధననష్టమేర్పడకుండా జాగ్రత్త వహించాలి. ఆత్మీయుల సహాయ, సహకారాలకై వేచివుంటారు. దైవదర్శనం లభిస్తుంది.

**కుంభం** (ధనిష్ఠ 3,4; శతభిషం; పూ.భా. 1,2,3 పాదాలు)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో వృత్తి, ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. కుటుంబసౌఖ్యం సంపూర్ణంగా లభిస్తుంది. గౌరవ, మర్యాదలు పెరుగుతాయి. పిల్లలకు సంతోషం కలిగించే కార్యాలు చేస్తారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. ఋణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది. బంధు, మిత్రులతో వైరమేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. రహస్య శతృబాధలుండే అవకాశం వుంది. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో రాజకీయ వ్యవహారాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నుంటారు. ఇతరులకు ఉపకరించు పనులు చేపడతారు. గౌరవమర్యాదలు లభిస్తాయి. శుభవార్తలు వింటారు.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో కుటుంబకలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలెదురవుతాయి. వృథా ప్రయాణాలవల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా వుండుట మంచిది. అందరితో స్నేహంగా నుండుటకు ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా వుంటాయి.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో విదేశయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో అనుకోకుండా లాభమేర్పడే అవకాశముంటుంది. అనారోగ్యబాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టాన్ని అధిగమిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో ఆకస్మిక ధననష్టం పట్ల జాగ్రత్త అవసరం. కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేసుకోవాల్సి

వస్తుంది. స్వల్ప అనారోగ్యబాధలుంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. స్థానచలన సూచనలున్నాయి. సన్నిహితులతో విరోధమేర్పడకుండా మెలగుట మంచిది.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో అనారోగ్య బాధలను అధిగమిస్తారు. నూతన కార్యాలకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపార రంగాల్లో ధననష్టమేర్పడకుండా జాగ్రత్త వహించాలి. ఆత్మీయుల సహాయ, సహకారాలకై వేచివుంటారు. దైవదర్శనం లభిస్తుంది. 6.12.26 నుండి వత్స రాంతం వరకు కర్కాటకంలో శుభకార్య ప్రయత్నాలు సుల భంగా నెరవేరతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలుంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగముంటుంది. అన్నివిషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మీనం** (పూ.భా 4వ పాదం; ఉ.భా; రేవతి)

గురుడు ఈ సం॥ ఉగాది నుండి 1.6.26 వరకు మిథునంలో అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలున్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా నుండుట మంచిది. ఋణప్రయత్నాలు చేస్తారు. 2.6.26 నుండి 30.10.26 వరకు, తిరిగి 25.1.27 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో వృత్తి, ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. కుటుంబసౌఖ్యం సంపూర్ణంగా లభిస్తుంది. గౌరవ, మర్యాదలు పెరుగుతాయి. పిల్లలకు సంతోషం కలిగించే కార్యాలు చేస్తారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. 31.10.26 నుండి 24.1.27 వరకు సింహంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. ఋణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది. బందు, మిత్రులతో వైరమేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. రహస్య శత్రుబాధలుండే అవకాశం వుంది.

శని ఈ సం॥ ఉగాది నుండి వత్సరాంతం వరకు మీనంలో బంధు, మిత్ర విరోధమేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. మానసికాందోళన అధికమగును. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతన కార్యాలకు ప్రణాళికలు వేస్తారు.

రాహువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు కుంభంలో ఆకస్మిక ధననష్టం పట్ల జాగ్రత్త అవసరం. కొన్ని ముఖ్యమైన




కార్యక్రమాలు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. స్థానచలన సూచనలున్నాయి. సన్నిహితులతో విరోధమేర్పడకుండా మెలగుట మంచిది. 6.12.26 నుండి వత్సరాంతం వరకు మకరంలో నూతన వస్తు, వస్త్ర, వాహన, ఆభరణ, లాభాలను పొందుతారు. ఆకస్మిక ధనలాభయోగ ముంటుంది. శుభవార్తలు వింటారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చు కుంటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తి అవుతుంది.

కేతువు ఈ సం॥ ఉగాది నుండి 5.12.26 వరకు సింహంలో శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలుంటాయి. విదేశ యాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగముంటుంది. అన్నివిషయాల్లో విజయాన్ని సాధిస్తారు. 6.12.26 నుండి వత్సరాంతం వరకు కర్కాటకంలో పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. పిల్లలపట్ల జాగ్రత్తగా నుండుట మంచిది. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి.


**- గౌరీభట్ల దివ్యజ్ఞాన సిద్ధాంతి కుమారులు**
**గౌరీభట్ల రామకృష్ణశర్మ సిద్ధాంతి**





# ధర్మచక్రవర్తికి షట్సప్తతి

**ఆధునిక భారతావనికి అపర ఆదిశంకరులు.. ఆర్షధర్మ పరిరక్షణకు మార్గదర్శకులు.. ఆస్తికలోకాన్ని అనుగ్రహిస్తున్న తపోనిష్ఠాగరిష్ఠులు.. అద్వైత సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ జ్ఞానరోచస్సును పరివ్యాప్తం చేస్తున్న ప్రజ్ఞాననిధి.. సాక్షాత్తూ శారదాంబ స్వరూపం.. వారే దక్షిణామ్నాయ శృంగేరి శారదాపీఠం బ్రహ్మవిద్యా వ్యాఖ్యాన సింహాసనాన్ని అధిరోహించిన తపశ్చక్రవర్తి, జగద్గురు శంకరాచార్య శ్రీ మదనంత శ్రీ విభూషిత శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామివారు. ఆర్షధర్మ సమస్తాన్ని అవపోసన పట్టి సమగ్రంగా అధ్యయనం చేసిన మహాతపస్వి. వేద వేదాంగ యోగ శాస్త్రాల్లో అపార పాండిత్యధురీణులు శ్రీచరణులు. శృంగేరి శారదాపీఠాధీశ్వరులుగా 36 సంవత్సరాలుగా విరాజిల్లుతూ జగత్తుకు జ్ఞానభిక్ష ప్రసాదిస్తున్న స్వామివారు అవతరించి 76 ఏళ్లు. ఈ సందర్భంగా శ్రీచరణులకు దర్శనమ్ ప్రణమిల్లుతూ సమర్పిస్తున్న అక్షరార్చన.**



ప్రసాదవర్మ కామరుషి

సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం -

అంటూ సదాశివునితో ప్రారంభమైన గురుపరంపరను, మధ్య నున్న ఆదిశంకరులను స్మరించుకొని, చివర అస్మదాచార్య అని ఎవరి గురువును వారు తలచుకుని వందనమాచరించటం మన సంప్రదాయం.

ఈనాటి ఆధునిక జీవన శైలిలో ఉరుకులు పరుగులతో ఉన్న పరిస్థితులలో ఒక సద్గురువుని పొందగలగటం అంతే వాసిగా శుశ్రూష చెయ్యగల్గటం ఎంత దుర్లభమో మనకు తెలియనిది కాదు. అయితే ఇక్కడ చెప్పుకున్న అస్మదాచార్య పర్యంతాం అనగానే లక్షలాది మంది హృదయాలలో వెలిగే దివ్య స్వరూపం శ్రీ భారతీతీర్థులే అనటం అతిశయోక్తి కాదు. కొన్ని క్షణాల దర్శనంతోనే ప్రభావితులై ఇట్టి గురువును ఆశ్రయించాలి అనుకొని స్వామి వెలిగించిన జ్ఞానజ్యోతి వెలుగులో ఎందరెందరో తమ జీవిత పథాన్ని సంస్కరించుకొన్నారు.

ఆధ్యాత్మికోద్యమానికి దక్షిణ భారతంలో ప్రముఖ పాత్ర ఉంది. శంకర భగవత్పాదుల వంటి కారణజన్ములు, అనంతరం వారి శిష్యపరంపర కొనసాగి, ఆర్ష ధర్మాన్ని, సనాతన సంప్రదాయాలను ఎప్పటికప్పుడు పునరు జ్జీవితం చేసి

కాపాడుతూ వస్తున్నారు. అట్టి గురుపరం పరలో శ్రీ భారతీతీర్థులు ధృవతార.

తనదైన ముద్రతో, తనదైన తపశ్శక్తితో, తనదైన మేధస్సుతో తనదైన ఆధ్యాత్మిక ఆకర్షణతో కోట్లాది మందికి ఆరాధ్యులైనారు. మానవ కల్యాణం, సమాజహితం ధ్యేయంగా సాగే గురుచరణుల భావాలు, సమన్వయ దృష్టి, నిశిత మానవ మనః పరి శీలన, విషయ వైవిధ్యం, అద్భుతావహంగా ఉంటాయి.



సనాతన ధర్మ ప్రచారోద్యమ వైతాళికులు, బహుశాస్త్ర పారంగతులగు గురు పరంపరతో విలసిల్లు శారదాపీఠం- వ్యాఖ్యాన సింహాస నముగా పేరొందినది. ఈ సింహాసనము నధిష్ఠించిన ప్రస్తుత ఆచార్యులు శ్రీ భారతీ తీర్థమహాస్వామి వారు శారదాంబ అపరావతారమే అని కీర్తించబడుచున్నారు.

వీరు 1951 ఏప్రెల్ 11 న వైదికాచార సంపన్నమైన బ్రాహ్మణ కుటుంబమున శ్రీ తంగిరాల వెంకటేశ్వరావధాని, అనంత లక్ష్మమ్మ దంపతులకు జ్యేష్ఠ కుమారునిగా ఖర నామ సంవత్సర చైత్ర శు. షష్ఠి నాడు (11-4-1951) బందరులో జన్మించారు. పూర్వాశ్రమంలో శ్రీ సీతారామాంజనేయులు నామధేయులైన వీరు తండ్రిగారి వద్ద వేద స్మార్తములను, ప్రతాపగిరి శివరామ శాస్త్రి గారి వద్ద సంస్కృతమును, మునిసిపల్ ఉన్నత పాఠశా లలో 11వ తరగతి వరకు విద్యాభ్యాసము చేశారు. ఆరు సంవత్స రాలకే సంస్కృత భాషలో మాట్లాడగలిగిన నేర్పు సంపాదించారు. 1961లో శ్రీ మదభినవ విద్యాతీర్థ మహాస్వామి వారు నరసారావు పేటకు వేంచేసిన సందర్భంలో వారిని దర్శిశిచుకుని సంస్కృ తములో మృదు మధురముగా మాట్లాడి శ్రీవారి అనుగ్రహాన్ని పొందేరు. తదనంతర కాలంలో 1966 లో ఉజ్జయినిలో చాతు ర్మాస్య దీక్షలో నున్న విద్యాతీర్థ మహాస్వామి వారిని దర్శించి



తమ చరణ సన్నిధిలో శాస్త్రాధ్యయనం చేయ వలెనన్న కోరికను విన్నవించగా జగద్గురువు లందుకు అంగీకరించటం ఒక గొప్ప మలుపుగా నిలచింది వీరి జీవితంలో. శృంగేరి పీఠ ఉత్తరాధికారిగా నిర్ణయించామని, 1974 సం. నవంబర్ 11 తేదీన (ఆనంద నామ సం. ఆశ్వయుజ బ. ద్వాదశి) సన్యాస దీక్ష అనుగ్రహిస్తున్నట్లు ప్రకటించారు శ్రీ విద్యాతీర్థ మహాస్వామి. 1989, సెప్టెంబర్ 21వ శ్రీ విద్యాతీర్థ మహాస్వామి వారు విదేహముక్తు లైనారు. అనంతరం శుక్ల సంవత్సర ఆశ్వయుజ బ.పంచమి (19-10-1989) నాడు శృంగేరి జగద్గురు పరంపరలో 36వ పీఠాధి పతులుగా శ్రీ భారతీతీర్థ స్వామివారు సింహాసనాన్ని అధిష్ఠిం చారు. వీరి పీఠాధిపత్య కాలంలో అనేక చారిత్రిక ఘట్టాలు, శారదా పీఠ పరంగా, సమాజ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి.

శ్రీ చరణులు ఎన్నోచోట్ల జీర్ణ దేవాలయోద్ధరణ, ప్రతిష్ఠ గో సంరక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టి , ఇట్టి విషయాలపై ఆసక్తి గల వారినందరినీ ఒకతాటిపైకి తెచ్చి బలోపేతం చేశారు. సాంప్రదాయక విద్య గరపే పాఠశాలలు ఎన్నిటినో స్థాపించారు. వివిధ సంస్థలతో సంయుక్తంగా దేశంలో పలుచోట్ల కళాశాలలు నిర్వహిస్తున్నారు.

సాంప్రదాయిక విజ్ఞానాన్ని స్థిరపరచి వ్యాప్తి చెయ్యటానికి పీఠం వారు వేదసమ్మేళనాలు, శాస్త్ర సభలు దేశవ్యాప్తంగా నిర్వ హిస్తున్నారు. ఈ సమ్మేళనాలలో యువ విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉపకార వేతనాలు, వృద్ధ పండితులకు మాస, సాంవత్సరిక గౌరవ భృతి కల్పిస్తున్నారు.

**గీతాజ్ఞాన యజ్ఞాలు:** భగవద్గీత అధ్యయనం ద్వారా సనాతన ధర్మ ప్రచారం జరగాలన్న ఆశయంతో గీతా జ్ఞాన యజ్ఞాలు ప్రారంభించబడ్డాయి. ఈ ప్రణాళికలో ఎవరైనా గీత లోని 18 అధ్యాయాలలో గల 700 శ్లోకాలను కంఠస్థం చేసి పఠించిన వారికి గురువుల ఆశీస్సులతో పాటు యోగ్యతాపత్రం నగదు బహుమతి ఇవ్వటం జరుగుతోంది. దూరాలు, సరిహద్దులు చెరిగిపోయి ప్రపంచమే ఒక చిన్న గ్రామంగా మార్పుచెందుచున్న ఈ తరుణంలో పీఠం తన సమాజ బాధ్యతలను మరింత విస్తృత పరచింది. గురుదేవుల ఉత్తేజకర మార్గదర్శనంలో శ్రీమఠ కార్యకలాపాలు విద్య, ఆరోగ్య రంగాలకు, ఎన్నో సాంఘిక ధార్మిక కార్యక్రమాలకు విస్తరించింది.

**పరిశోధన- ప్రచురణ :** సనాతన ధర్మ ప్రతిపాదకములైన పలు


అమూల్య, అలభ్య గ్రంథాలను ప్రచురించి అందుబాటులోకి తెచ్చినారు. 2001 లో నెలకొల్పిన 'శంకరాద్వైత పరిశోధన కేంద్రం' వారు వేదాంత న్యాయ, వ్యాకరణాది గ్రంథ పరిష్కరణ ప్రచురణ బాధ్యతలు చేపట్టినారు.

**అంతర్జాతీయ ఆస్తికజన సేవ** : జగద్గురువుల ఆశీర్వాదాలతో పీఠశాఖలు అమెరికా, కెనడాలలో ప్రారంభించారు. అమెరికా లోని స్ట్రౌడ్స్బర్గ్, పెన్సెల్వేనియా నగరాలలోను, కెనడాలోని టోరంటో నగరం లోను - శృంగేరి విద్యా భారతి ఫౌండేషన్ అధ్వర్యంలో శ్రీశారదాంబ ఆలయాలు, కమ్యూనిటీ సెంటర్లు స్థాపించి సనాతన ధర్మానుయాయులకు చేయూత నిస్తున్నాయి.

**జన సంక్షేమ కార్యక్రమాలు - అన్నదానం** : శృంగేరి దర్శించు వేలాది భక్తులకే గాక శృంగేరి పరిసరాలలోని పలు పాఠశాలల, కాలేజిల విద్యార్థులకు భోజన సదుపాయం కల్పిస్తున్నది. రోజుకు సుమారు 15 వేల మంది ఈ సహాయం పొందు తున్నారు. జిల్లాలోని అనేక గ్రామాలను దత్తత తీసుకుని పారి శుధ్య, ఆరోగ్య కార్యక్రమాలకు మౌలిక సదుపాయాల కల్పన లో సహాయం అందిస్తున్నది.

**శారదా పీఠ ప్రాంగణం సర్వతోముఖాభివృద్ధి** : శ్రీ శారదా పీఠ పూర్వ ఆచార్యులు శ్రీ విద్యాతీర్థ మహాస్వామివారు తమ ఉత్తరాధికారి అయిన శ్రీ భారతీతీర్థ స్వామివారి మఠాధి పత్య కాలం శారదాపీఠ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం కాగలదని సంభావించి ఆశీర్వదించారు. తదనుగుణంగానే అనేక కార్యక్ర మాలు శ్రీచరణుల సంకల్పంతో రూపుదిద్దుకున్నవి. అందు





ప్రధానంగా పేర్కొనదగినది శ్రీఆదిశంకరుల నూతన ఆలయం. 2011 జనవరి 16 నాడు విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక కార్య క్రమాలు శ్రీచరణుల కరకమలములతో నిర్వహించబడ్డాయి. గ్రానైట్‌తో నిర్మితమైన ఈ ఆలయంలో గర్భగృహం, అర్ధ మండపం, మహా మండపం అనే మూడు భాగాలున్నాయి. ఈ ఆలయమంతా శంకరుల నలుగురు శిష్యులు, శంకరుల జీవిత ఘట్టాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, సప్తఋషులు అష్టదిక్పాల కులు మొదలైన అనేక శిల్పాలతో విరాజిల్లుతుంది. శ్రీశార దాంబా, విద్యాశంకర ఆలయాలతో సరి తూగు అద్భుత నిర్మాణం యిది.

**తోరణ గణపతి ఆలయం**: పూర్వమున్న కట్టడం 200 ఏళ్లకు పైబడినదగుటచే శిథిలావస్థకు చేరుచుండుట గమనించి నూతన ఆలయం గ్రానైట్‌తో ద్రావిడ వాస్తు శైలిలో నిర్మితమైనది.

**రాజగోపురం** : 2008 ఫిబ్రవరిలో శంఖుస్థాపన చేసి, 127 అడుగుల ఎత్తు గల గోపురం రూపుదిద్దుకుంది. వంద సం.ల పూర్వం నిర్మించిన సచ్చిదానంద విలాసం అన్న భవనం, నానాటికి పెరుగుతున్న భక్తుల దర్శన, పాదపూజాది కార్యక్రమా లకు అనుకూలముగా లేకుండుటచే, సుమారు మూడున్నర కోట్ల వ్యయముతో గురునివాసము అన్న పేరున ఒక విశాల భవనం ఏర్పాటు చేశారు. 2003 మే నెలలో ప్రారంభమైన ఈ భవనం సాంకేతికపరంగా సౌందర్యపరంగా ఒక అపూర్వ నిర్మాణం.

**స్వర్ణ గోపుర కుంభాభిషేకం** : విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన రెండవ హరిహరరాయల కాలంలో శృంగేరి అగ్ర హారం ఒక రూపాన్ని సంతరించుకొని వందకు పైగా ఆలయాలు వెలిశాయి. అందు ప్రముఖ దేవాలయం నాటికి నేటికీ జగన్మాత శారదాంబ ఆలయమే. శ్రీ శంకర భగవత్పాదులు అచటి రాతిపై శ్రీ చక్రాన్ని వేసి, చందనపు చెక్కతో చేసిన శ్రీ శారదాంబా

విగ్రహాన్ని ప్రతిష్ఠించినది మొదలు, శ్రీవిద్యారణ్యులు, శ్రీ సచ్చిదానంద శివాభినవ నరసింహ భారతి, శ్రీ చంద్రశేఖర భారతిస్వామి వంటి మహనీయుల కాలంలో ఆలయం అభివృద్ధి చెందినది. అట్టి పవిత్ర ఆలయానికి వంద సం.లు పూర్తి కానున్న సందర్భాన్ని పురస్కరించుకుని స్వర్ణ గోపుర నిర్మాణాన్ని సంకల్పించి 2017 జనవరి 28 న ఆవిష్కరించారు శ్రీ భారతీతీర్థస్వామి. జగద్గురువుల మార్గదర్శ నంలో అద్వైత వేదాంత ట్రస్ట్ ఆర్ష వైదిక వాఙ్మయ పునర్వైభ వానికి ఎనలేని కృషి సాగిస్తోంది.

ఇవన్నీ ఒక ఎత్తు, శృంగేరి పీఠ ఉత్తరాధికారిగా శ్రీ కుప్పా వేంకటేశ్వర ప్రసాద శర్మ అను బ్రహ్మచారికి సన్యాస దీక్ష యిచ్చి ఉత్తరాధికారి శిష్యునిగా శ్రీ శారదా పరమేశ్వరి ప్రేరణతో స్వీకరించుట ఒక పవిత్ర ఘట్టంగా పేర్కొనవచ్చు. వీరికి శ్రీ విధు శేఖర భారతీ అను యోగపట్ట నామం అనుగ్రహించారు. ప్రగాఢ గురుభక్తి వేదశాస్త్ర పాండిత్యము, సంప్రదాయానురక్తి, నిర్మమత్వం వంటి గుణగణాలతో అలరారు ఈ తేజస్సంపన్నులు విద్యావినయ సంపన్నులై, వీతరాగులై, వేదాంత తత్త్వజ్ఞులై 'విధుశేఖర భారతు'లై వెలుగొందుట శిష్య జనావళికే గాక, అఖిల జగత్తుకు శ్రేయః ప్రదం. జగద్గురువుల దివ్యసప్తతి పూర్తి నుంచి పూర్తిగా అంతర్ముఖులుగా.. కేవలం తపస్సు, అనుష్ఠానం, నిత్య అర్చనలు, చంద్రమౌళీశ్వర పూజకే దృష్టి సారిస్తూ, పీఠ బాధ్యతలు విధుశేఖర భారతీ స్వామివారికి అప్పగించారు. స్వామివారు ప్రతిరోజు మందస్మిత వదనంతో, అవ్యాజ వాత్సల్యంతో మౌనంగా అనుగ్రహించి ఆశీర్వదిస్తున్నారు.

**కవిగా శ్రీభారతీతీర్థస్వామి :** శ్రీచరణుల దర్శనము కొరకో మార్గదర్శనము కొరకో భక్తులు ఎల్లపుడు చుట్టుముడుతూ ఉంటారు. ఆ పైన మఠ నిర్వహణ కార్యభారము ఉండనే ఉన్నది. అయిననూ ఏకాంతముగా అంతర్ముఖులై తపోధ్యాన మగ్నులగుచున్నారు. అట్టి సమయములలో కొన్ని అపూర్వ



కవితలను, గీతములను శ్లోకములను వెలయించారు. శ్రీశారదాంబా, గణేశ, చంద్రమౌళీశ్వర , సుబ్రహ్మణ్య, శంకర భగవత్పాద, శ్రీరామాది దేవతలపై అనేక భక్తి గీతాలను, శ్లోకాలను వ్రాశారు. తమ గురువులపై శ్రీఅభినవ విద్యాతీర్థ అక్షర మాలా స్తోత్రము, గురు ధ్యానము అనే స్తోత్రాలను, పరమ గురువులగు శ్రీచంద్రశేఖర భారతి మహాస్వాములపై ఒక అష్టకాన్ని రచించారు. గరుడ గమన తవ చరణ కమల మివ ... అనే గీతం అత్యంత ప్రఖ్యాతమై లక్షలాది మంది గానం చేస్తున్నారు. ఇవిగాక శ్రీఅభినవ విద్యాతీర్థ స్వామిపై అష్టోత్తర శత నామావళి రచించారు. ఈ నామావళితోనే గురు పాదపూజ జరుప బడుచున్నది.

కొండ అద్దమందు చూపించే ప్రయత్నం లాగ శ్రీభారతీతీర్థస్వామి వారి సంకల్పములు కార్యరూపం ధరించిన వివరాలు కొన్ని పొందుపరచటం జరిగింది.

వయం ధన్యా యత్తోస్మాకం సర్వదా శారదా స్వయం
భారతీతీర్థ రూపేణ హ్యవతీర్ణా విరాజతే -- సకల శుభాలు అనుగ్రహించే శారదాంబ సాక్షాత్తు తానే అరుదెంచి శ్రీభారతీతీర్థస్వామి వారి రూపమున ప్రకాశించటంతో మనమంతా ధన్యులమయ్యాము అని అశేష భక్తజనావళి విశ్వాసం.

మానవులు ఆధ్యాత్మికతకు, దైవానికి దూరమై పోతున్నారు, అందువల్ల ఆధ్యాత్మికతకు మానవ జీవితంలో సక్రమ స్థానాన్ని కల్పిద్దాం. లక్షలాది మంది పేదరికంతో, ఆధ్యాత్మిక పేదరికంతో బాధ పడుతున్నారు. ఈ రెండు రకాల పేదరికాన్ని మనం నిర్మూలించాలి. అసలు సమస్య మనలోనే ఉంది, మన మనస్సులు కలుషితమయ్యాయి. మనలోని భగవంతునితో మనం సంబంధాన్ని కోల్పోతున్నాం. ఇతరులకు సేవ సహాయము చేయటం లోనే నిజమైన ఆనందం ఉంది అంటారు స్వామి. ఇట్టి విచార ధారను పరికిస్తే శ్రీచరణుల తత్త్వ సందేశం మానవతావాదమే అని తెలుస్తోంది!

అవిచ్ఛిన్నముగా కొనసాగుచున్న గురుపరంపరలో శారదాపీఠమునధిష్ఠించిన 36 వ పీఠాధిపతులు, అశేష శేముషీ దురంధరులు, సనాతన ధర్మాచరణ పరాయణులు అగు శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య భారతీతీర్థ మహాస్వామి వారు ఆస్తికలోక పెన్నిధియై, భక్తులకు కల్పతరువై భాసించుచున్నారు.

**"ఉమాజానిః ప్రదద్యాన్నో గురూణాం చిరజీవితం**
**యతః కైంకర్య భాగ్యంచ సిధ్యేన పరమం సుఖం"**

పరమేశ్వరుడు మా గురుదేవులకు దీర్ఘాయువు ప్రసాదించాలి. ఆ విధంగా మేము గురుదేవులను సేవిస్తూ అలౌకిక ఆనందపు మహద్భాగ్యము పొందగలము. ■

# శు(వు)క్ర నీతి

## (వాక్చిత్రం)

**అది సాయం సంధ్యా సమయం. రాక్షస గురువైన శుక్రాచార్యులవారి ఆశ్రమం. శుక్రాచార్యులవారు సమున్నత ఆసనంపై కూర్చుని ఉంటారు. వారి పాదపీఠం వద్ద ప్రియ శిష్యుడు చేతులు జోడించి కూర్చుని ఉంటాడు. గురువుగారితో సంభాషణ ప్రారంభిస్తాడు.**

◆◆◆

శిష్య: గురుదేవా! నమో నమః.

శుక్ర: దీర్ఘాయుష్మాన్ భవ! ఏం నాయనా! ఇలా వచ్చావు?

శిష్య: ఏమీ లేదు గురుదేవా! కొద్ది కాలం క్రిందట నా మనస్సులో ఒక అలజడి రేకెత్తింది. ఎంత ప్రయత్నించినా అది ఉపశమించటం లేదు. పైగా అశాంతి రోజురోజుకీ ప్రబలి పోతోంది. నా మనస్సును పీడిస్తున్న సందేహాలన్నీ మీకు విన్నవించుకుని, మీ సమాధానాలతో ఉపశాంతి పొందాలనే ఆశతో వచ్చాను. మీరు అంగీకరిస్తే...

శుక్ర: సందేహించకు నాయనా! ఇలా మనస్సులో అలజడి కలిగినప్పుడు పెద్దలద్వారా సందేహ నివృత్తి చేసుకోవటం చాలా మంచి పద్ధతి.

శిష్య: ధన్యవాదాలు గురువుగారూ!

శుక్ర : మంచిది నాయనా! ఆలస్య మెందుకు? తటపటాయించకుండా నీ సందేహాలేవో అడుగు.

శిష్య: ఇటీవలి కాలంలో భూలోకంలో అన్నిరంగాలలో వలెనే ఆధ్యాత్మిక రంగంలో కూడా ఎన్నో రకాల అలజడులు వస్తున్నాయి. ఈ పరిస్థితులలో కొందరు పెద్దలు ముఖ్యంగా గురుస్థానంలో ఉండవలసినవారు సైతం వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తూ, గందరగోళం సృష్టిస్తున్నారు. అందులో నిజమెంతో, కల్పన ఎంతో, ఈ సందర్భంలో ఎవరిని అనుసరించాలో, ఏమి చేయాలో అర్థం కావటంలేదు గురుదేవా! నా కేదైనా మార్గం సూచించండి.

శుక్ర: నాయనా! గురువులు ప్రధానంగా రెండు విధాలుగా ఉంటారు. శిష్య చిత్తాపహారులు కొందరు, శిష్య విత్తాపహారులు కొందరు. వీరిలో మొదటి వర్గానికి చెందినవారు అరుదుగా ఉంటారు. ఈ కాలంలో రెండో వర్గంవారే అధికంగా ఉంటారు. ఎక్కడ చూసినా వారే కనిపిస్తారు.

శిష్య: వీరిలో తేడా ఏమిటి గురుదేవా!

శుక్ర: మొదటివర్గం వారు పరంపరాగతంగా వచ్చే తమ సంప్రదాయాన్ని అనుసరిస్తూ ప్రశాంతంగా ఉంటారు. హడావుడీ ఆర్భాటం ఏమీ చేయరు. శాస్త్ర సాహిత్యాలలో ఆధ్యాత్మిక తత్త్వ పరిజ్ఞానంలో అత్యున్నత ప్రమాణాలు సాధించి ఉంటారు. సనాతన ధర్మ పరిరక్షణ సాగిస్తూ, నిరాడంబరంగా పవిత్రంగా



అసలైన ఆధ్యాత్మిక తత్త్వాన్ని జిజ్ఞాసువులకు పంచుతూ ఉంటారు. "చరద్భారతీ స్వరూపు"లై ఉంటారు. సహజంగా వారి నుంచి ఉపదేశాలు ప్రసారమవుతూ ఉంటాయి. వారివల్ల సమాజం శాంతియుతంగా సనాతన ధర్మంవైపు నడుస్తూ ఉంటుంది. సత్సంకల్పం కలిగి, సదాచారం పాటిస్తూ, శాంతియుత సమన్వయం అందిస్తూ, జాతికి మార్గదర్శనం చేస్తూ ఉంటారు. నా దృష్టిలో వీరు వట్టి అమాయకులు. రెండో కోవకు చెందినవారు 'అతి'గా తెలివి' గలవారు. వీరికి ప్రచార సామర్థ్యం ఎక్కువ. ఆకర్షణీయమైన సంచలనాలు సృష్టిస్తూ, అన్య మతాలను పరిహాసంచేస్తూ, తరచుగా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ, తమ ఉనికిని చాటుకుంటూ ఉంటారు. నా దృష్టిలో ఈ రెండోకోవకు చెందినవారిని అనుసరించటమే తెలివైన పని.

శిష్య: అదేమిటి గురుదేవా! అలా అలజడి సృష్టించటం న్యాయంకాదు కదా!

శుక్ర: నువ్వు చాల తెలివితక్కువ ప్రశ్న వేశావు. ఈ లోకంలో అందరికంటె తెలివైన వారు ఎవరు? బ్రతకనేర్చినవారే. వారు చాదస్తాల జోలికిపోరు. ధర్మం అధర్మం తెలిసి కూడా తమకు అనుకూలమైన ధోరణిలోనే నడుస్తారు. అనుకూల ప్రచారం చేసుకుంటారు. నేను వారినే సమర్థిస్తాను నాయనా!

శిష్య: అదేమిటి గురుదేవా! ఎవరు ఏమి మాటాడినా ఏదో ప్రమాణం ఉండాలి కదా! తోచినట్లు మాట్లాడటం సమంజసం కాదు కదా!

శుక్ర: నువ్వు ఇక్కడ ఉండి భూలోకాన్ని గురించి మాట్లాడుతున్నావ్. అక్కడి మానవులు కొందరు మనకంటే తెలివిగల వాళ్ళు అయిపోయి, జవాబు లేని ప్రశ్నలన్నీ వేసేస్తున్నారు. ధర్మం అధర్మం ఇవన్నీ మనం కల్పించుకున్నవేననీ మనం

మనకు అనుకూలంగా ఏది ఆచరిస్తే, అదే ధర్మమని లోకాన్ని నమ్మించాలనీ ఓ కొత్త సిద్ధాంతం ప్రవేశపెట్టారు. తెలుసా!

శిష్య: ఏమో గురువుగారూ! నాకు అంతా అయోమయంగా కనిపిస్తోంది. ఇటీవల భూలోకంలో గురుస్థానంలో ఒక ఆధ్యాత్మికవేత్తగా పేరుపొందిన ప్రముఖులు ఒకరు శివద్వేషంతో, ఆదిశంకరుల చరిత్రను వక్రీకరిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. 'ఇంటిలో శివలింగం ఉంటే, అది స్మశానం' అంటారు. 'శంకరాచార్యులు చతురామ్నాయ పీఠాలను స్థాపించలేదు' అంటారు. 'శ్రీరాముడు రామేశ్వరంలో శివలింగ ప్రతిష్ఠ చేయనే లేదు' అంటారు. ఇలాంటి ఎన్నో వ్యాఖ్యలు చేస్తున్నారు. సంయమనం పాటించకుండా ప్రమాణాలు చూసుకోకుండా 'పెద్దలైనవారు' ఇలా అడ్డదిడ్డంగా వ్యాఖ్యలు చేయటంవల్ల సమాజంలో అలజడీ అశాంతీ ఏర్పడుతుంది కదా! కోట్లాది మంది ప్రజల మనస్సులు గాయపడతాయి కదా! పైగా ఆ వ్యాఖ్యలు ఎంత మాత్రమూ ప్రామాణికం కూడా కావుకదా! ఇలా చేయవచ్చునా? అని నా మనస్సు బాధపడుతోంది.



శుక్ర: నన్నడిగితే నువ్వు నిష్కారణంగా బాధపడుతున్నా వంటాను. తాము చేసే ప్రతిపనినీ ఉపాయంగా చేయటమే 'తెలివి' అంటాను నేను. సమంజసం, సంయమనం, ప్రమాణం- ఇవన్నీ పిచ్చిమాటలు. సంఖ్యాబలం పెంచుకుని అవుననిపించుకోవటమే తెలివైన పని. తమ మాటలకూ చేతలకూ ధర్మపురంగు పులమటమే తెలివైన పని. వెర్రివాళ్ళు కొందరు ధర్మమూ న్యాయమూ అంతరాత్మ ఆశయాలు ప్రమాణాలూ అంటూ ఊరికే విలవిలలాడుతూ ఉంటారు. వాళ్ళు ఎంత ప్రాకులాడినా ఏమీ లాభంలేదు. నేర్పు గలవాళ్ళు తమ ఆలోచనలనూ అభిప్రాయాలనూ సిద్ధాంతాలుగా భ్రమింపచేస్తూ జనంమీద ఆధిపత్యం సంపాదించుకుంటారు. వాళ్ళ తెలివిని చూసి మనం మెచ్చుకోవాలిగానీ ఇలా బాధపడటం వట్టి వెర్రితనం.

శిష్య: సరే, గురుదేవా! మీరు 'తెలివి', 'నేర్పు' అంటున్నారే! ఆ నేర్పు ఏమిటో కాస్త వివరంగా చెప్పండి.

శుక్ర: ఇప్పటికి దారిలోకి వచ్చావు నాయనా! విను. తాము చేసే వ్యాఖ్యలకు ఏ ప్రమాణమూ లేదనీ, అవన్నీ తమ ప్రచారం కోసం అలా చేయటమే లక్ష్యమనీ వారి అభిప్రాయం. నిజమా? అబద్ధమా? సమంజసమా? అసమంజసమా? న్యాయమా? అన్యాయమా? అని మీన మేషాలు లెక్కపెడుతూ కూర్చుంటే మన "మిషన్" ఎలా ప్రచారం అవుతుంది? అని ఆలోచిస్తారు తెలివైనవారు. దేశంలో అన్ని రంగాలలో పరపతి, సంపద గలవారినీ, తమవలే సొంత లాభాలను సాధించుకోగల 'ప్రజ్ఞా'వంతులనూ కొందరిని ముందుగా చేరదీస్తారు. తమ అనుచర వర్గాన్ని పెంచుకుంటారు. ఇంకేమున్నది? తాము నంది అంటే నంది, పంది అంటే పంది. అంతే. సాగుబాటు ముఖ్యంకానీ సమంజసత్వం ముఖ్యం కాదయ్యా శిష్యా!

శిష్య: మరీ అంత స్వార్థపరులా స్వామీ!

శుక్ర: (కొంచెం కోపంగా చూస్తూ మందలింపు స్వరంతో) అదిగో!... నువ్వు మళ్ళీ తప్పటడుగు వేస్తున్నావు. మన లోకంలో ఉన్న అర్థంలో మానవలోకపు పరిస్థితులను అన్వయిస్తున్నావు. ఇకనుంచీ అయినా చాదస్తాలజోలికి పోకుండా కాస్త తెలివిగా ఆలోచించటం నేర్చుకో.

శిష్య: క్షమించండి గురుదేవా! నెమ్మదిగా మీరు చూపించే దారిలోకి వచ్చే ప్రయత్నం చేస్తాను. అయితే, అంత విశాలమైన లోకంలో వాళ్ళ వ్యాఖ్యలను సప్రమాణంగా ఖండించేవారూ ఎదుర్కోగలవారూ ఎవరూ ఉండరా?

శుక్ర: ఎందుకు ఉండరయ్యా! ఉంటారు. ఉంటే మనకు లెక్కేమిటి? అనుకుంటారు కానీ కంగారుపడరు 'మన వాళ్ళు'. ఒక వ్యాఖ్యను అవతలివారు తప్పుపట్టి ఖండించేలోగా మరో నాలుగు వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. అవతలివారు ప్రమాణాలు చూసుకుని ఈ వ్యాఖ్యలను ఎదుర్కోవటానికి ఎలాగూ కొంత సమయం పడుతుంది కదా! ఈ లోగా ముందు తమ మాటలు జనసమూహానికి చేరిపోతూ ఉంటాయి. అభమూ శుభమూ తెలియని వెర్రిబాగుల జనం నమ్మేస్తూ ఉంటారు. మొత్తానికి తమ ప్రచారం అలా అలా సాగిపోతూ ఉంటుంది. వారికి కావలసింది కూడా అదే. సత్యమా? అసత్యమా? అని విచక్షణతో గమనించే వారు ఎంతమంది ఉంటారు గనుక. ఎవరో 'పెద్దాయన' చెప్పాడు, నిజమే అయ్యుంటుంది కాబోలు అనుకునే వాళ్ళే ఈ లోకంలో ఎక్కువ కదా! ఆ సంగతి ఈ వ్యాఖ్యా శిఖామణులకు బాగా తెలుసు. అదే మరి, నేర్పంటే.

శిష్య: అదేమిటి స్వామీ! అది వంచనా శిల్పం కాదా?

శుక్ర: (కొంచెం తీక్షణంగా చూస్తూ..) శిష్యా! నేను ఇంత విశదంగా చెబుతున్నా, నువ్వు మళ్ళీ మొదటికి వస్తున్నావు. అది వంచన అనుకోవటం నీ చాదస్తం. బాగో ఓగో అనుకున్నదేదో చేసేయటమే బ్రతకనేర్చినతనం. ఇప్పటికైనా గుర్తించు.

శిష్య: (కొంచెం సర్దుకుని, వినమ్రంగా...) బాగానే ఉందని అనుకుందాం గురుదేవా! అసలు ఈ వ్యాఖ్యలకి ప్రమాణమే

లేదు కదా! చరిత్రనే వక్రీకరించారని అవతలివారు అంటున్నారు కదా! ఆదిశంకరులు నాలుగు దిక్కులలో నాలుగు పీఠాలను స్థాపించారని 'శంకరవిజయం'లో కేరళ, కాశీ, శృంగేరీ, ద్వారక, పూరీ, బదరీ సంప్రదాయ మఠ వంశావళులు, శృంగేరీ గురు పరంపర శాసనాలు, ''మఠామ్నాయ మహానుశాసనము'' అక్షరాలా సాక్ష్యమిస్తున్నాయని చెప్తున్నారు కదా!

**"పూర్వస్యాం దిశి వైశాఖే కాళికా పీఠ ముచ్యతే ।**
**జగన్నాథః ప్రభు ర్దేవో భోగవారే వనస్థలీ ॥**
**ఋగ్వేద శాఖా కథితా హి తత్ర ధర్మస్య వృద్ధిః ।**
**మహావాక్యం చ 'ప్రజ్ఞానం బ్రహ్మ'థ అస్మిన్ పీఠే ప్రతిష్ఠితమ్ ॥"**

ఇత్యాదిగా ప్రారంభించి, తూర్పున గోవర్ధన పీఠాన్ని స్థాపించి, పద్మపాదాచార్యులను అధిపతిగా చేసి, ఋగ్వేదంలోని 'ప్రజ్ఞానం బ్రహ్మ' మహావాక్యాన్ని అక్కడ నిలిపారనీ శ్లోక ప్రమాణాలతో సహా నిరూపిస్తున్నారు కదా! దక్షిణాన శృంగేరీ శారదాపీఠం, యజుర్వేదంలోని 'అహంబ్రహ్మాస్మి' మహావాక్యం, సురేశ్వరా చార్యులకు పీఠాధిపత్యం మొదలైన అంశాలన్నీ ప్రమాణాలే కదా! గురుదేవా!


అలాగే, పడమటి దిక్కున ద్వారకలో సామవేద మహావాక్యం 'తత్త్వమసి' ఆధారంగా హస్తామలకాచార్యుల ఆధిపత్యంలో మరో పీఠం, ఉత్తరాన బదరిలో జ్యోతిర్మఠం, తోటకార్యులవారు పీఠాధిపతిగా, అధర్వణవేద మహావాక్యం 'అయమాత్మా బ్రహ్మ' ఆధారంగా నెలకొల్పటం మొదలైనవి చారిత్రక, శాసన, గ్రంథ సాక్ష్యాధారాలున్న అంశాలు కదా! వీటిని కాదనటం ఎలా నిలుస్తుంది?

శుక్ర: అవతలిపక్షం వారి సమాధానాలలో విలువైన ప్రమాణాలను ఎన్నింటినో ఏర్చి కూర్చావు. బాగానే ఉన్నది. ఇంతేనా? ఇంకేమైనా సేకరించావా?

శిష్య: కొత్తగా సేకరించేదేమున్నది గురుదేవా! ఏనాటి నుండో ఉన్న ప్రసిద్ధమైన ప్రమాణాలు కదా! ఇవి. శృంగేరిలో ''శారదా దేవిప్రతిష్ఠ'' ఆదిశంకరుల కరకమలాలమీదుగా జరగిందన్నది జగత్ప్రసిద్ధ సత్యం కదా! ఎలా కాదనగలం గురుదేవా!

శుక్ర: (కొంచెం తీవ్ర స్వరంతో...) ఊఁ....చూడగా చూడగా నీకు ఆదిశంకరుల పిచ్చి బాగానే పట్టినట్లు తోస్తున్నది.

శిష్య: అలా అనకండి గురుదేవా! మీ పాద రేణువుని నేను. అయితే, చారిత్రక ప్రమాణాలన్నీ 'మన' వాదంలో పసలేదని నిరూపించేస్తున్నాయన్నదే నా బాధా భయమూ. 'ఆది శంకరులు 32 ఏళ్ళకే హిమాలయాలకు వెళ్ళి తిరిగి రాలే'దనటం కూడా ''అర్ధసత్యం ఆధారంగా చేసిన అబద్ధపు బుకాయింపు'' అని తీవ్రమైన ఖండన వెలువడింది కదా! పీఠాల స్థాపన అప్పటికే అన్ని దిక్కులా ఆచార్య శంకరులు చేశారని, దేశవ్యాప్త



పర్యటనలోనే ధర్మప్రతిష్ఠాపనలో భాగంగా అన్ని దిక్కులా పీఠ వ్యవస్థ జగద్గురువులు చేశారని తిరుగులేని సాక్ష్యం కనిపిస్తోంది కదా! అంతే కాదు, నాలుగు పీఠాలలో ఒకటైన శృంగేరీపీఠానికి 12వ పీఠాధిపతి అయిన విద్యారణ్యస్వామి చతురామ్నాయ పీఠాలను నెలకొల్పారనటం ఎలా సరిపోతుంది? అనికదా! ప్రశ్న?

అంతేకాదు, ''ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా'' అన్నట్లు నిర్గుణమైన నిరాకార పరబ్రహ్మ సగుణంగా సాకారంగా వివిధ రూపాలలో దిగి వచ్చాడనీ, నామరూప భేదాలేకానీ తత్త్వ భేదంలేదని ''అద్వైత భేరి'' మ్రోగించిన ఆదిశంకరులను, అంతటి ''వివేక చూడామణి''ని కేవలం వైష్ణవుడని వ్యాఖ్యానించటం హాస్యాస్పదంగా ఉన్నదనీ, 'భేదము లేని భక్తి' అయిన భారతీయ ఆధ్యాత్మిక తత్త్వానికీ కరదీపిక అయిన ఆదిశంకరుల విశ్వవిశాల దృక్పథాన్ని విస్మరించి, ''ఆదిశంకరులు వైష్ణవులు'' అనటం 'మెదడువాపు తప్ప మేధాశక్తి కా'దని ప్రమాణాలతో కూడిన సిద్ధాంతం కనిపిస్తూనే ఉన్నది కదా! ఇన్ని దృష్టాంతాలు ఉండగా, అనుచిత అనాలోచిత వ్యాఖ్యలు చేస్తే, అవి ఎలా నిలబడతాయి గురుదేవా! అందుకే, ఎటూ తేల్చుకోలేక, పరిష్కారం కోసం మిమ్మల్ని ఆశ్రయించాను. నాకు సరైన దారి చూపించండి స్వామీ!

శుక్ర: పిచ్చివాడా! ఇన్ని సత్యాలు సేకరించావు కానీ, అసలు సంగతి గ్రహించలేక పోయావ్!

శిష్య: ఏమిటి స్వామీ! అది.

శుక్ర: ఒక గొప్ప రహస్యం చెప్తున్నాను. గుర్తుంచుకో. ''సత్యం చెప్పులు తొడుక్కునేలోగా అబద్ధం భూప్రదక్షిణం చేసి వస్తుం''దన్న అద్భుతమైన మాట మరచిపోయావా! నిప్పులాంటి నిజం నిగ్గుతేలే లోగా 'మనవాడి'కి వచ్చే ప్రచారమేదో వచ్చేస్తుందిగా. అది చాలదూ!

**కూర్పు: శంకర కింకరః**

# శ్రీ జీయర్‌స్వాములవారితో మానససంవాదం

శరశర్మ : స్వామీ! ప్రణామములు.

స్వామి : నారాయణ!

శరశర్మ : తమరు ఇటీవల శ్రీశంకరులను గురించీ, ఆమ్నాయపీఠాల ఏర్పాటును గూర్చీ మీ అభిప్రాయాలను సూటిగా తెలియజెప్పారు. అయితే నావంటివారు మరికొంత వివరణలను అపేక్షిస్తున్నారు. మా అపేక్షను సఫలం చేస్తారా?

స్వామి : చూద్దాం.

శరశర్మ : అంటే

స్వామి : మా అభిప్రాయాలకు విరుద్ధంగానంతవరకూ చెప్తాను.

శరశర్మ : ఇక్కడే మాకొక సందేహం. మీ అభిప్రాయాలు శ్రుతిస్మృతి పురాణాతేతిహాసాలను అనుసరించేవా? మీరు స్వంతంగా ఏర్పాటు చేసుకొన్నవా?

స్వామి : ఉభయాత్మకంగా ఉంటాయి.

శరశర్మ : అంటే మొదటి పక్షమును ఎట్టి పరిస్థితిలోను కాదనరు కదా!

స్వామి : ఖండించవలసి వస్తే ప్రమాణాలను చూపి ఖండిస్తాం.

శరశర్మ : సంతోషం. అదే మాకు కావలసింది. మేము మా భావాలకు సంబంధించి ప్రమాణాలను సిద్ధం చేసుకొనే మీ ముందుంచుతాం.

స్వామి : చూద్దాం.

శరశర్మ : తమరు శంకరులు 'శుద్ధవైష్ణవులు' అన్నారు. శుద్ధ శబ్దానికి మా మనస్సులు మరింత వివరణను కోరుతున్నాయి.

స్వామి : 'శుద్ధ' అంటే కల్తీలేని అని అర్థం.

శరశర్మ : 'కల్తీ' దేనితో అవటానికి అవకాశం ఉన్నది? ఇక్కడ నా దృష్టిని కూడా మీరు పరిగణనలోనికి తీసుకోండి. మేము శుద్ధత్వాన్ని నాస్తికభావంతో కల్తీలేని అనే అర్థంతో పరిగణిస్తాం.

స్వామి : మాకు అది సమ్మతమే కానీ మేము, శైవం, శాక్తేయం, సౌరం, గాణాపత్యం, కౌమారం వంటి వానిని కూడా లెక్కలోనికి తీసుకుంటాం.

శరశర్మ : అలా లెక్కలోనికి తీసుకోవటం శ్రుతిస్మృతి పురాణేతిహాసాలకు సమ్మతమా! మాకు తెలిసినంత వరకు కాదని సిద్ధాంతం.

స్వామి : మేము దానిని ఒప్పుకోము.

శరశర్మ : ఏ కారణంగా?

స్వామి : మీ కారణాలు మీరు చెప్పండి. తరువాత మేము చెప్తాం.

శరశర్మ : వేదాలలో మేము చూచినంతవరకు తత్త్వభేదం లేదు.

1. ఏకం సత్ విప్రా బహుధా వదంతి- అంటున్నది శ్రుతిమాత.

2. భగవద్గీతలో 'విభూతియోగం' - వాసుదేవ పరబ్రహ్మము ఎక్కడెక్కడ ఏవిధంగా ద్యోతమానమవుతుందో చెప్తున్నది.

3. ఇతిహాసపురాణాలు - అనేక సందర్భాలలో ప్రధాన భావనకు వచ్చే 1. విష్ణుతత్త్వము, 2. శివతత్త్వము, 3. శాక్త తత్త్వము, 4. ఆదిత్యతత్త్వము, 5. గణపతితత్త్వము, 6. కుమార తత్త్వముల అభేదాన్ని ప్రకటించాయి. కాకపోతే, ఆ మార్గాన్ని మాత్రమే కాకుండా సాధారణ మానవులను దృష్టిలో పెట్టుకొని ఒక్కొక్క చోట మనస్సు లగ్నమైనచోట, చెదరిపోకుండా పట్టుకోవటానికి అదే పరమతత్త్వము - అన్న ధోరణిని ప్రకటించాయి. ఆ ప్రకటన కేవలం, ఏర్పడిన దానిని విక్షేపం కాకుండా అంటే చెదరిపోకుండా నిలపటం కోసం మాత్రమే 'వ్రతానాం వ్రతమ్' అనే భావన - అన్ని వ్రతాలలోనూ వినవస్తుంది. ఇటువంటివే ఈ ప్రకటనలు. ఒక చిన్న విషయాన్ని ఈ సందర్భంగా మీముందుంచుతాను. మనం ఏదో ఒకమాట అంటాం. విన్నవాడు దానిని మరొకవిధంగా అర్థం చేసుకుంటాడు. అన్నవాని మీద కోపం వస్తుంది. అప్పుడు సాధారణంగా వివేకం కలవాడు నా ఉద్దేశం అదికాదండీ! అంటాడు. అవునా కాదా! ఆవిధంగా ఒక్కొక్క సన్నివేశంలో పైకి వెలువడిన మాటకూ లోపల ఉన్న ఉద్దేశానికీ పొంతన ఉండదు. ఇది లోకంలో అనేక సందర్భాలలో మనం చూస్తున్నదే!

ఇక్కడ ఒక 'సంఘటన' గుర్తుకు వస్తున్నది. దానిని తెలియజేసుకుంటాను. ఎవరో విస్పష్టంగా గుర్తు లేదు కానీ, తిరుమలలో వెయ్యికాళ్ళ మంటపం తొలగించినప్పుడు - పెద్దగురుస్థానంలో ఉన్నవారే- 'స్వామిని, వేశ్యలా బజారులో నిలబెట్టారు' అన్నారు. పత్రికలలో చూచాను. వాక్యం యథాతథంగా ఇంతే అనలేను గానీ ఇటువంటిదే! దానిమీద పెద్ద రగడ జరిగింది. చివరకు ఆ మాట అన్నవారు 'నా ఉద్దేశం అది కాదు' అన్నారు. ఇది మీ దృష్టికి కూడా వచ్చి ఉంటుంది. పత్రికలు ఆ వివరాలన్నింటినీ ప్రకటించాయి.

ఆ సందర్భంలోనే మరొక అపార్థం కలిగించే మాట కూడా వారి నోటినుండే వెలువడింది. అది కూడా పత్రికల ద్వారానే ప్రజలకు తెలిసింది. "శృంగేరిస్వామి, కంచిస్వామి వంటివారు శైవులు. వారికి తిరుమల క్షేత్రాన్ని గూర్చి మాటాడే హక్కులేదు" - అన్నారు. స్వామీ! ఆ అన్నవారికి తమరే ఇప్పుడు హక్కు కల్పించారు. శంకరాచార్యుల వారు శుద్ధవైష్ణవులు - అనే ప్రకటన

ద్వారా! శంకరాచార్యులవారు శుద్ధవైష్ణవులు అనే భావన అరవై యేండ్లు దాటిన తరువాత 2026లో తమకు ఏర్పడినదా? మొదటినుండీ ఏర్పడి ఉన్నదేనా? మేము తమరు సన్యాసం తీసుకొన్నప్పటి నుండి ఉన్నదే అనుకుంటున్నాం. దానిని బట్టి శంకరాచార్యులవారి గురుపరంపరలో వస్తున్న శృంగేరీ స్వాములు, కంచిస్వాములు శైవులెలా అవుతారు? అలా శైవులని ప్రకటించినవారిది అవ్యవస్థితచిత్తం కాదా స్వామీ!

స్వామి : ఇది వితండవాదం.

శరశర్మ : శ్రీశంకరులు 'శుద్ధవైష్ణవులు' అంటే మాకర్థమైన విషయం గీత విభూతియోగంలో చెప్పిన సర్వ విభూతుల సమాహార రూపమైన విష్ణుతత్త్వాన్ని అణువణువునా నిలుపుకొన్నవారు - అని మా సిద్ధాంతం.

శ్రుతి 'నేహ నానాస్తి కించన' అని చెప్తున్నది. "తత్ర కో మోహః క శ్శోకః ఏకత్వమనుపశ్యతః" అంటున్నది శ్రుతిశిరస్సు. ఏకత్వానుదర్శనం, శివునిలో, విష్ణువులో, శక్తిస్వరూపాలలో, గణపతిలో, ఆదిత్యునిలో, కుమారస్వామిలో చేసినవారు శంకరాచార్యులవారు. అలా చేయలేక తన్నుకొని, మనసు పాడుచేసుకొని, గురుస్థానంలో ఉండి బుద్ధిభేదం పుట్టించే దీక్షలో ఉన్నవారు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. గురువంటే "శిష్యహితాయోద్యతస్సతతమ్" అన్నారు శ్రీ శంకరాచార్యులు. బుద్ధిభేదం పుట్టించటం శిష్యహితమేనంటారా తమరు? శ్రీశంకరులు గానీ, ప్రకృతం చతురామ్నాయపీఠాలలో గురుపరంపరలో నెలకొన్న మహాత్ములుగానీ ఎప్పుడైనా, ఎక్కడైనా ఇటువంటి పని చేశారా? మీరే చెప్పండి స్వామీ!



గురువులు - "శిష్యహృత్తాపహారకులు" కావాలి. తమరు చేసినట్లుగా ఇటీవలి పత్రికలలో చూచిన విషయాలు "శిష్యహృత్తాపఉద్దీపకత్వాన్ని" గగనమండలం దాకా భగ్గుమనిపించాయి.

ఇది గురువులు చేయవలసిన పనేనా స్వామీ!

స్వామి : సమాధానం చెప్తాను. మా సమాధానాలు మాకున్నాయి.

శరశర్మ : ఇంకా ఒకటి రెండు సమాధానాపేక్షకుల ప్రశ్నలు నావి ఉన్నాయి. అడగమంటారా!

స్వామి : అడుగవచ్చు.

శరశర్మ : చతురామ్నాయపీఠాలు ఎవరు నెలకొల్పారు అనే దానిని గూర్చి తమరు - శంకరులు కాదు అన్నారు. మా దృష్టిలో ఆమ్నాయపీఠాలు - ఏమి పనిచేస్తున్నాయి? సనాతనధర్మాన్ని ఏవిధంగా ప్రజల హృదయాలలో నిలపటానికి కృషి చేస్తున్నాయి? అనే అంశాలను గూర్చి మాత్రమే మన గమనిక ఉండాలి. పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం చేస్తున్నప్పుడు, వండిందెవరు? అతని వేషభాషలెలా ఉన్నాయి, పాచకుడు వండే సమయంలో చెమట మొదలైనవానిని ఎలా వినియోగించాడు - మొదలైన పనికిమాలిన విషయాల మీద దృష్టి పెడితే - తినే పదార్థం మలభూయిష్ఠం అయిపోతుంది మానసికంగా - ఇది ఊరకే లోకతత్త్వానికి సంబంధించిన మాటగా చెప్తున్నాను.

చతురామ్నాయ పీఠాలు ఎవరు నెలకొల్పారు? అంటే మా మనస్సులు ఆదిశంకరాచార్యులు వారే నెలకొల్పారని విశ్వసిస్తున్నాయి. అది శబ్దప్రమాణం వలన ఏర్పడిన విశ్వాసం. వానిమీద దెబ్బకొట్టే అధికారం మీకు ఎవరిచ్చారు స్వామీ!

ఒక పుణ్యవతి, శీలవతి అయిన వనిత తనకు పుట్టిన బిడ్డకు ఒక వ్యక్తిని చూపి ఇతడు నీ తండ్రి అంటుంది. ఏ కొంచెం బుద్ధి ఉన్నవాడైనా "నిరూపించు" అనడు. విశ్వసిస్తాడు. శబ్దప్రమాణం అటువంటిది. ఇప్పుడు తమరు అటువంటి శబ్దప్రమాణాన్ని కాదంటున్నారు. అనటానికి చాలా 'పరిశోధన' చేశారు. పరిశోధన ఫలాన్ని ప్రకటించారు. ఏపరిశోధన ఫలాన్నయినా కనీసం ముగ్గురు - ఆ విద్యలో ఆరి తేరినవారు ఆమోదించాలి. ఆమోదించిన తరువాతనే దానిని ప్రకటించాలి. ఈ తతంగం ఏమైనా జరిగిందా స్వామీ! జరగకముందే ప్రకటించటాన్ని వివేకవంతులు - "పరిశోధన వ్యభిచారం" అంటారు.

మేము జగద్గురువులం. మాకు అటువంటి ఆమోదాదులతో పని లేదంటారు. శ్రీకృష్ణవాసుదేవులవారు అలా అనలేదు. గీతంతా బోధించి వాసుదేవుడు పార్థుణ్ణి, "యథేచ్ఛసి, తథా కురు" అన్నాడు. దాని అర్థం ఏమిటి స్వామీ! నా సిద్ధాంతాన్ని జాగ్రత్తగా తలకెక్కించుకొని నీ నిర్ణయం నీవు తీసుకో - అని కదా! నిజానికి అర్జునుడు "శాధి మామ్" అని ప్రార్థించాడు. అయినా సర్వ జగద్గురువు సంప్రదాయవిచ్ఛేదం చేయటం ఇష్టం లేక నీవేమి నిర్ణయించుకుంటే అది చెయ్యి అన్నాడే కానీ ఇదే చెయ్యి - అని శాసించలేదు. అయితే అర్జునుని వివేకానికి పదునుపెట్టటం కోసం-

"మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః" అన్నాడు. ఈ శ్లోకంలో 'భవ', 'నమస్కురు' అనే క్రియాపదాలు విధ్యర్థంలో వచ్చినవే. విధి అంటే శాసనమే. అయితే, 'విధిలో' - 'కామచారం' అనే అంశం కూడా ఒకటి ఉన్నది. కామచారం -

అనేదానికి మరొక మాటయే 'యథేచ్ఛసి తథా కురు' మీ స్థాయి వారికి శాస్త్రవిషయకమైన గూఢార్థాలు చెప్పగలిగినవాణ్ణి కాదు కానీ - ఈ అభిప్రాయాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోక తప్పదు కొన్ని సందర్భాలలో అని విన్నవించుకుంటున్నాను. ముఖ్యంగా గురుస్థానంలో ఉన్నవారు త్రికరణాలను జారిపోనివ్వకూడదు.

గీతాచార్యులవారు దీనినే చెప్పారు.

1. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయంతప ఉచ్యతే" తమవంటి వారికి ఈవిషయంలో పరిహారం ఉన్నదని ఎక్కడైనా ఉన్నదా? స్వామీ!

2. "సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్ న బ్రూయాత్ సత్య మప్రియమ్ నానృతం చ ప్రియం బ్రూయాత్ ఏష ధర్మః సనాతనః" అన్నారు మను ప్రభువులు.

ఈ మాటలు మీకు వర్తించవా స్వామీ! మీ మాటలు ఎందరి హృదయాలలో ఉద్వేగజ్వాలలను రగిలించినాయో, అవి ఎందరిని ఎన్ని విధాలుగా, తపోధ్యాన మార్గాల నుండి తప్పించి హింసిస్తున్నాయో గమనించారా! స్వామీ! ఇంకొక్క మాట-

'ప్రయోజన మనుద్దిశ్య న మన్దో పి ప్రవర్తతే' అన్నారు మహర్షులు.

ఈ మీ 'పరిశోధన' వలన మీకు, మా సంగతి అలా ఉంచండి, మీకు ఏ ప్రయోజనం కలుగుతుంది మహాత్మా! ఇహమా! పరమా!?

ఇంత పనికిమాలిన పనిని జగద్గురువులు చేస్తారా? చేస్తే అనుయాయుల గతి ఏమిటి? "శిష్యహితాయ ఉద్యతః సతతమ్" అనే మాట ఉన్నది కదా!

అమ్మ గాయత్రిని మనం నిత్యమూ ప్రార్థిస్తున్నాం. "మా బుద్ధిశక్తులను పరమాత్ముని వైపు ప్రచోదన చెయ్యి తల్లీ" అని. జగద్గురువులు ఆ ప్రచోదన వైపు మాత్రమే దృష్టిపెట్టి శిష్యులకు హితం కూర్చాలి. మీ ప్రవృత్తి ఆ వైపు మాత్రమే స్థిరంగా నిలిచి ఉండాలని కోరుకొంటున్నాము. మాకందరికీ ఆరాధ్యుడైన శ్రీమన్నారాయణుడు మీవంటి వారిలో మరింతగా ద్యోతమానుడు కావాలని కోరుకొంటున్నాం.

సెలవు

**- శరశర్మ**

# FORM - IV

Statement about ownership and other particulars about newspaper (DARSHANAM) to be published in the first issue every year after the last day of February.

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | **SECUNDERABAD** |
| Address | : | 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500 003 |
| 2. Periodicity of its publication | : | **Monthly** |
| 3. Printer's Name | : | **MARUMAMULA RUKMINI** |
| Nationality | : | INDIAN |
| Address | : | 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500 003 |
| 4. Publisher's Name | : | **MARUMAMULA RUKMINI** |
| Nationality | : | INDIAN |
| Address | : | 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500 003 |
| 5. Editor's Name | : | **MARUMAMULA RUKMINI** |
| Nationality | : | INDIAN |
| Address | : | 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500 003 |
| 6. Names and addresses of individuals who own its newspaper and partners or shareholders holding more than one percent of the total capital. | : | - NA - |

I, **MARUMAMULA RUKMINI** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/- **MARUMAMULA RUKMINI**
Signature of Publisher

Date : 01-03-2024


# శాస్త్రుల సద్గుణాబ్ధి .. విశ్వనాథ శతాబ్ది



ప్రతిభావంతులైన నిన్నటితరం వేద శాస్త్ర పండితులలో ప్రాతఃస్మరణీయులు బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి. ఇంటిపేరుకు వన్నెతెచ్చిన వారు. తెలంగాణలో వేదశాస్త్ర పండితులు లేరా? అన్న ప్రశ్నకు సమాధానమే వారి జీవితం. సనాతనధర్మం కోసమే అహరహం తపించిన వేదశాస్త్ర పండితులు వారు. తొలిసారిగా తెలంగాణలో సంస్కృత విద్యాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి జ్ఞానభిక్ష పెట్టిన విశ్వనాథ శాస్త్రి గారు జాతికి అందించిన ఆదర్శాలు అనితర సాధ్యాలు. వారి శతజయన్తి ఉత్సవం యావత్ తెలంగాణ విద్వల్లోకానికి మరపురాని పండుగ.

2025, మార్చి 19న ప్రారంభమైన శాస్త్రి గారి శతజయన్తి ఉత్సవాలు శిష్యుల, అభిమానుల పూనికతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో భక్తిపూర్వకంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆ మహనీయుని జీవితాదర్శాలను కొన్నింటిని సభక్తికంగా స్మరించుకొందాం. "ధర్మం కొరకే జీవించాలి ధర్మాచరణమే ధ్యేయంగా వర్తించాలి. ధర్మం కోసమే మరణించాలి" అన్న లక్ష్యంగా శాస్త్రి గారి జీవితం సాగింది.

మెదక్ జిల్లా నర్సాపురం తాలూకా శివంపేట మండల కేంద్రంలోని రత్నాపురంలో చిన్నాన్న గారింట జన్మించిన శాస్త్రి గారి బాల్యమంతా శివంపేటలోనే గడిచింది. 1926, మార్చి నాలుగున (శ్రీ క్రోధన నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి) శ్రీమతి అన్నపూర్ణమ్మ, బ్రహ్మశ్రీ గుండయ్యల పుత్రునిగా జన్మించిన వీరు జన్మతః ప్రతిభావంతులు. ముత్తాత శంకరశాస్త్రి గారు శివంపేటకు రావడంతో శివంపేటనే వీరి స్వస్థలం అయింది. మూడేళ్ళ పసి వయసులోనే పితృవియోగం సంభవించగా మేనబావలైన శాస్త్రుల కృష్ణయ్య, నరసింహ శర్మల పెంపకంలో పెరిగి విద్యాబుద్ధులు గడించారు. మేన బావల వద్దనే తండ్రి ప్రేమను చవి చూసిన శాస్త్రిగారు విద్యావినయవివేకాలతో ఎదిగారు. ఎదిగినకొద్దీ ఒదిగారు. శాస్త్రి గారి సహోదరులు అనంతరామ శర్మ స్మార్తవైదిక విద్వాంసులు.




శ్రీమాన్ అద్దంకి తిరుమల కుమార తాతాచార్యుల వారి వద్ద వేదవిద్యకు శ్రీకారం చుట్టి సంస్కృతాన్ని కూడా అధ్యయనం చేశారు. ముత్యాల కొత్తూరు వెంకటరాజు సిద్ధాంతి వద్ద కొంత జ్యోతిషశాస్త్రాన్ని సంస్కృత వ్యాఖ్యాన సహితంగా అధ్యయనం చేసినా, బావగారైన శాస్త్రుల కృష్ణయ్య వద్దనే జ్యోతిష విద్యను పూర్తిచేశారు. సికింద్రాబాద్ లోని మున్నాలాల్ సంస్కృత పాఠశాలలో అనుముల రాఘవ శర్మ వద్ద సంస్కృత కావ్యాలన్నీ చదివి ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఉరుకు లెత్తే కోరికతో మరింత ఉత్తమమైన విద్య కోసం మద్రాస్ చేరు కున్నారు. ఆనాటి చెన్నైలో నైజాం నుంచి వచ్చిన వారిపై కొంత తిరస్కార భావం ఉండేది. అయినా విశ్వనాథ శాస్త్రి విద్యా జిజ్ఞాస అపారమైనది. దాన్ని గమనించిన అక్కడి పెద్దలు మైలా పూర్ సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసానికి అనుమతించారు. దాంతో మహనీయులైన విద్యావేత్తల అంతేవాసిత్వం శాస్త్రి గారికి లభించింది. బాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వి హెచ్ సుబ్రహ్మణ్య శాస్త్రి, పోలగం రామశాస్త్రి, వెంకట రామశాస్త్రి వంటి గురువుల వద్ద అధ్యయనం చేసి 'సాహిత్య శిరోమణి' పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కృష్ణమూర్తి శాస్త్రి వద్ద 'వేదాంత శిరోమణి' గ్రంథాలను అధ్యయనం చేశారు. ఇంకా వీరి విజ్ఞానతృష్ణ తీర్చిన వారెందరో ఉన్నారు. వ్యాకరణ శాస్త్రంతో బీవోఎల్‌ను, వేదాంతశాస్త్రంలో బీవోఎల్‌ను పూర్తిచేసి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అంబికా శాస్త్రి, శ్రీమాన్ శఠగోప రామానుజాచార్యులు, వఝెల నరసింహశాస్త్రి వంటి ఆచార్య

లందరూ శాస్త్రి గారికి విద్యనందించిన గురువులే.

సాహిత్య, వేదాంత శాస్త్రాల అధ్యయనాలతో పాటుగా ఆయుర్వేదం పట్ల కూడా వీరికి అభిమానం ఎక్కువ. కన్నతల్లి పక్షవాతానికి చికిత్స కోసం పట్టుబట్టి ఆయుర్వేద వైద్యాన్ని చేయించారు. అందుకోసమే శ్రీమాన్ సముద్రాల వెంకటాచార్యులు వద్ద ఆయుర్వేద విద్యను ప్రారంభించి అందులోనూ నిష్ణాతులై అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠం ద్వారా ఆయుర్వేదాచార్య పట్టం పొందారు.

హిందీలో భూషణ్ పరీక్షలోనూ ఉత్తీర్ణులయ్యారు. ఇలా సంకల్పించిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, లోతుపాతులు తరచిచూసే వరకు విశ్రమించని తత్వం శాస్త్రిగారిది. అనవరతంగా విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఆధ్యాత్మిక పరమైన అంశాలను కరపాత్ర స్వామిగా విఖ్యాతులైన శ్రీ హరి హరానంద స్వామి వద్ద అనుమానాలను నివృత్తి చేసుకుంటూనే ధర్మశాస్త్ర, పూర్వ మీమాంసాది శాస్త్రాలను అధ్యయనం చేశారు. ఇక్కడ కరపత్ర స్వామి ఘనతను ఒకటి రెండు మాటలు సంస్మరించుకోవాలి. ఆదిశంకర భగవత్పాదుల చతురామ్నాయ పీఠాధిపతుల చేత ఆస్థాన పండితులుగా గౌరవాన్ని పొందిన ధర్మసమ్రాట్, కాశీవాసి కరపాత్ర స్వామి వారి శిష్యరికం శాస్త్రి గారి జీవితాన్ని ఎంతో ప్రభావితం చేసింది. అనేకానేక మంత్ర తంత్రాల రహస్యాలను స్వామివారి ద్వారా సాధించారు. ఒక రకంగా చెప్పాలంటే శాస్త్రిగారికి తెలియని శాస్త్రం లేదు, వారు అవలోకించని అంశం లేదు. శాస్త్రి గారికి శ్రీ హరిహర(కరపాత్ర) స్వామి వారి వద్ద మంత్రోపదేశం లభించింది. అపారమైన గుర్వనుగ్రహము లభించింది.

కరపాత్ర స్వామి వారి శిష్యులుగా దాదాపు 25 సంవత్సరాల కఠోర సాధన చేశారు. సిద్ధసంకల్పులైన స్వామివారి కృపతో శర్మ గారికి అన్నివిద్యలలో మంచి వైదుష్యం, జ్ఞాన వికాసం కలిగింది. ఒకదశలో సన్యాసం తీసుకోవాలనుకున్న శర్మగారి కుతూహలాన్ని కరపాత్రస్వామి గమనించి తగిన ఉపదేశంతో మాన్పించి గృహస్థులను చేశారు. ఇరవైనాలుగేళ్ళ వయసులో మెదక్ మండలం దేశాయిపేట రామశర్మగారి పుత్రిక అనసూయమ్మతో వివాహం జరిగింది. ఆయన విశ్వనాథుడైతే ఆయమ్మ అన్నపూర్ణా భవాని. శాస్త్రి గారి ప్రతి విజయం వెనుక నిశ్చయంగా అమ్మగారి తోడ్పాటు ఉంది. ''వాగర్థావివ సంపృక్తౌ'' వలె ఆజన్మాంతం సాగింది వారి ఆదర్శ దాంపత్యం.

విద్యాభ్యాసానంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా చేరి అక్కడ కొంతకాలం పని చేశారు. సంస్కృత భాషా పండితులుగా సికింద్రాబాద్‌లో తాను చదువుకున్న మున్నాలాల్ కళాశాలలో చేరి అధ్యాపకులుగా,



ప్రధానాచార్యులుగా పనిచేశారు. భాగ్యనగరంలోని వేదాంత వర్ధిని కళాశాలలో అద్వైత వేదాంత ఆచార్యులుగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారు. తిరిగి తమ స్వగ్రామమైన శివంపేట ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులుగా వచ్చారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్నీ పొందారు. అప్పటికే తమ జీవిత లక్ష్యం ఏమిటో శాస్త్రిగారి మనస్సులో స్థిర పడింది. ఇక కాలవిలంబనం లేకుండా తెలంగాణ సీమలో వేదవిద్యా పరిరక్షణ కోసం ఏర్పాటు చేయబోయే వైదిక పాఠశాల బాధ్యతల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదులుకొన్నారు.

### శాస్త్రి గారి అద్భుతమైన మనస్తత్వం

ఆ దంపతులిద్దరూ అన్నదమ్ముల, బావల, బంధువుల పిల్లలకు సేవలు చేస్తూ ఉండేవారే తప్ప లౌకికుల మాదిరిగా తమ సంతానమే ప్రధానమని ఏనాడు అనుకోలేదు. వారి అన్నగారైన అనంతరామశర్మకి నాలుగవ సంతానంగా ఒక మగ శిశువు కలిగాడు. ఆ శిశువుకు గ్రహణం అవకరానికి సంబంధించిన సమస్య ఉత్పన్నమైనందున సక్రమమైన చికిత్స చేయించడానికై శాస్త్రిగారు బాధ్యతను తీసుకుని తన దగ్గర పెట్టుకుని చికిత్స చేయించారు. ఆవిధంగా ఆ పిల్లవాడిని శాస్త్రి దంపతులు తమ మానస పుత్రుడిగా స్వీకరించారు తదనంతరం జన్మించిన తమ సంతానము కన్నా ఎంతో ప్రేమతో చూసుకొని పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించి, ఈ రోజు ఒక ఉన్నత స్థానంలో నిలిపినారు. వారే దేవదత్తశర్మ. ఆతని ఉపనయన వివాహాది శుభకార్యాలన్నీ శాస్తిగారే స్వయంగా నిర్వహించారు

తమ బావగారు కృష్ణశర్మ, నరసింహ శర్మ పిల్లలని కూడా స్వంత పిల్లల కన్నా ఎక్కువ చూసుకోవడమే కాదు వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఆడపిల్లల వివాహాలు మొదలుకొని సమస్త వ్యవహారాలను దగ్గర ఉండి జరిపించి, అన్ని సంతోషాలను అందించారు. అందుకే సర్వభూతస్థమాత్మానం

సర్వభూతానిచాత్మని అన్నట్టు వారికి అందరూ సమానమే.

వైదిక మార్గంలో ఉన్న శాస్త్రిగారికి సామాజిక నిబద్ధత కూడా ఎక్కువ. ఆనాడు బాల్య వివాహాలను ప్రతిఘటిస్తూ వచ్చిన శారద చట్టంలోని లోపాలను ఖండిస్తూ ఊరూరా పర్యటించి సంతకాలు సేకరించి ఢిల్లీ ప్రభుత్వానికి పంపించారు. పాకిస్తాన్ విభజన సందర్భంగా దేశంలో ఏర్పడిన ఉద్విగ్నత కారణంగా 'అఖండ భారత స్థాపన' నినాదంతో కరపాత్ర స్వామీజీ, పూరి గోవర్ధన పీఠాధిపతి నిరంజన తీర్థ స్వామివారలతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, ధర్నాలు చేశారు. నాటి పార్లమెంటులో ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లుకు వ్యతిరేకంగా సభలు, చర్చా గోష్ఠులు ఏర్పాటు చేసి తీర్మానాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించారు.

కరపాత్ర స్వామీజీ స్థాపించిన ధర్మ సంఘానికి ఆంధ్రప్రదేశ్ శాఖను స్థాపించి దానికి అధ్యక్షులై విస్తృత స్థాయి వ్యాప్తి కలిగించారు. హిందువులకు అత్యంత ఆరాధనీయమైన గోవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ గోహత్యలను వ్యతిరేకిస్తూ స్వామివారితో కలిసి విస్తారంగా ప్రచారం చేశారు. ఆర్య సమాజంలోని లోపాలను సహేతుకంగా, సవిమర్శకంగా ఎత్తిచూపిస్తూ శాస్త్రిగారు చేసిన వైదికపరమైన వాదోపవాదాలెన్నో సంచలనమయ్యాయి.

ఇవన్నీ ఒక ఎత్తైతే బ్రాహ్మణ సమాజంలోని పురోహితుల దుస్థితిని లోకానికి చాటి చెప్తూ 'ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ పరిషత్తు'ను స్థాపించారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులందరినీ ఏకీకృతం చేసి వారి సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేశారు. 'పురోహిత పరిషత్తు' నేర్పరిచారు. దాని వార్షికోత్సవాలకు శ్రీ శృంగేరీ, శ్రీ కంచి కామకోటి, శ్రీ గోవర్ధన పీఠాధిపతులను రప్పించగలిగిన శాస్త్రిగారి సంకల్పబలం చాలా గొప్పది. వారి పేరు ప్రఖ్యాతులు లోకమంతా మారుమ్రోగిపోయాయి. తెలంగాణలో వేదవిద్యను అధ్యయనం చేసే వారి సంఖ్య తగ్గిందనే బాధతో బ్రాహ్మణ పురోహిత సంఘానికి అనుబంధంగా శ్రీ పూరి జగద్గురువుల ఆధ్వర్యవంలో 'వేద విద్యా పీఠాన్ని' స్థాపించడం శాస్త్రి గారి జీవితంలో మరొక మేలిమలుపు. పౌరోహిత్య ప్రాశస్త్యాన్ని తెలిపే 'పౌరోహిత్య మీమాంస' గ్రంథాన్ని రచించారు. ఎందరో పురోహితుల కష్టాలు తీర్చి దిగ్దర్శనం చేశారు.

తమ స్వగ్రామం శివంపేటలో తమ ఇంట్లోనే స్థాపించిన వేద విద్యాలయంలో విద్యార్థులకు ఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పించారు. వేదాధ్యాపకులుగా ఆహితాగ్ని, జ్యోతిరాప్తోర్యామ యాజి బ్రహ్మశ్రీ పట్లూరి మాణిక్య సోమయాజుల వారిని నియమించారు. పరమనిష్ఠాగరిష్ఠులైన సోమయాజుల వారు వేదాన్ని, శాస్త్రి గారు శాస్త్రాలను విద్యార్థులకు బోధించే



వారు. తమ కుమారులు ఇద్దరి(వేంకటేశ్వర శర్మ, దేవదత్తశర్మ) తో పాటుగా ఇరవైమందికి పైగా వేదశాస్త్ర విద్యలలో ఈ విద్యాలయంలో ఆరితేరారు. ఈ విద్యాలయ విద్యార్థులను శృంగేరి జగద్గురువులు తదనంతర విద్య కోసం పిలిపించుకోవడం విశేషం. విద్యాలయ నిర్వహణకు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి, ఎందరో దాతలను యాచించారు. ఇస్తామని వాగ్దానం చేసిన దాతలు ఒక్కరొక్కరే జారుకున్నప్పటికీ ఏమాత్రం అధైర్యపడక సంకల్పించిన విద్యాలయాన్ని నిరాఘాటంగా నిర్వహించిన ఘనత శాస్త్రి గారిది. వీరి ప్రతిభను గుర్తించిన శృంగేరి జగద్గురువులు తమ ఆస్థాన పండితులుగా గౌరవించారు. ఆదర్శ గురుకులంగా విద్యాలయాన్ని తీర్చిదిద్ది ఎంతో కష్టపడి కేంద్ర ప్రభుత్వ గ్రాంటును వార్షిక రూపంలో సాధించిన దీక్షా సంకల్పబద్ధులాయన. ఇవాళ తెలంగాణలోని విఖ్యాతులైన వేదమూర్తులెందరో శాస్త్రిగారి వేద విద్యాలయంలోంచి వచ్చినామని సగర్వంగా చెప్పుకుంటారు. శాస్త్రిగారి, పట్లూరి మాణిక్య సోమయాజులవారి శిష్య ప్రశిష్యులందరో ఈనాటికీ వేదవిద్వన్మూర్తులుగా విరాజిల్లుతూ దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటున్నారు. పద్య కవిత్వం లోనూ, అవధాన రంగంలోనూ శర్మగారు చక్కని ప్రతిభను కనబరిచారు. ఒకవేళ కవిత్వరంగానికి మాత్రమే పరిమితమై ఉంటే మహాకవిగా, శతావధానిగా నిలిచేవారేమో! కానీ వారి కార్యక్షేత్రం బహుముఖీనం.

విద్యా విషయకంగా సాహిత్య శిరోమణి, వ్యాకరణ - వేదాంత పట్టాలతో పాటుగా శాస్త్రిగారి ప్రతిభకు పట్టం కట్టిన బిరుదాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. నాటి మేటి జాతీయ స్థాయి నాయకులు ఆచార్య ఎన్జీ రంగా... శాస్త్రిగారిని 'జాతీయ కవి' బిరుదుతో సత్కరించారు. శాస్త్రి గారి పూనికతో ఏర్పడ్డ 'మెదక్ మండల సాహిత్య పరిషత్తు' వారి బహుముఖ ప్రతిభా పాండిత్యాలకు గుర్తింపుగా కనకాభిషేకంతో ఘనంగా సత్కరించి

'అభినవ విద్యారణ్య' బిరుదంతో సత్కరించింది.

## భాగ్యనగర పురవీధులలో గజారోహణం

శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనాలను మెదక్‌లో ప్రారంభించి అనేకచోట్ల పలుమార్లు నిర్వహించారు. 1961 ప్రాంతంలో అష్టగ్రహ కూటమి ఏర్పడిన సందర్భంగా భాగ్యనగరంలోని పిల్ఖానా ప్రాంతంలో శృంగేరి జగద్గురువుల చేత ప్రారంభం చేయబడిన మహారుద్రయాగంలో శాస్త్రి గారు ఆచార్యకత్వం వహించారు. ఈ యాగ నిర్వహణా ప్రతిభకు ముగ్ధులైన యాగ కర్తలు జయ జయ ధ్వానాలతో 'గజారోహణ' గావించి ఘనంగా సత్కరించారు. భాగ్యనగర పురవీధులలో ఒక వేద విద్వన్మూర్తికి ఇలా 'గజారోహణ ఘన సత్కారం' జరగడం చరిత్రలోనే అపూర్వ మైన విషయం. జ్యోతిర్లింగ మహాశక్తిపీఠమైన శ్రీశైల మహా క్షేత్రంలో జగద్గురువుల నిర్వహణలో జరిగిన శిఖర ప్రతిష్ఠాపనకు శాస్త్రిగారే ఆచార్యకత్వం వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర మహా క్షేత్రంలో జగద్గురువుల ఆదేశం మేరకు జీర్ణోద్ధారణ గావిం చిన ఘనత వారిదే. భాగ్యనగరం ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పూరి శంకరా చార్యుల వారి నేతృత్వంలో జరిగిన సహస్రచండీ యాగం, సోమ యాగానికి శాస్త్రి గారే ఆచార్యకత్వం వహించారు. కామకోటి పీఠాధిపతులు శర్మగారి శాస్త్ర వాద పటిమను హర్షిస్తూ రత్నాంగు ళీయకాన్ని బహూకరించారు. పోతంగల్లు అనేచోట భాగవత జ్ఞాన యజ్ఞాన్ని పూరి శంకరాచార్య, శుక దేవ, శ్రీ నందనందనా నంద స్వాముల సన్నిధిలో శర్మగారే ఆచార్యకత్వం వహించి నిర్వహించారు. సాక్షాత్తు శృంగేరీ జగద్గురువులు భారతీ తీర్థ మహా సన్నిధానంవారు శివంపేటలోని శాస్త్రిగారి ఇంటికి విచ్చేసి, అక్కడే శ్రీ చంద్రశేఖర భారతీస్వామి వారి ఆరాధన జరిపించు కోవడం వీరికి దక్కిన ఒక అరుదైన గౌరవం. శాస్త్ర వేదాంత విష యాలలో వచ్చే వాద వివాదాలను పండిత పరిషత్తులలో చర్చించి నిర్ణయాలు తీసుకునేవారు. చాలా అరుదుగా వచ్చే క్షయ మాసంలో పండితుల మధ్య కొన్ని వివాదాలు ఏర్పడితే శాస్త్రి గారు కూలంకషంగా చర్చించి సరైన నిర్ణయాలు ప్రకటించారు. బాల శబ్దార్థ విచారము, వివాహంలో వధూవరుల దీక్ష, మూర్తి పూజ మొదలైన విషయాలపై పండిత పరిషత్తులలో శాస్త్రి గారు తమ వాదాన్ని సహేతుకంగా వినిపించారు.

అలనాటి మేటి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి షష్టి పూర్తి ఉత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్ళడం, వారి నేతృ త్వంలో సంస్కృత విద్యాపీఠ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సం స్కృత కవుల శతాబ్ది గ్రంథ నిర్మాణానికి శాస్త్రిగారిని నిర్ణయిం చడం ఒక అపూర్వమైన విషయం. ప్రతి రాష్ట్రంలోనూ సంస్కృత ప్రాచీన చరిత్రను సంగ్రహంగా ముందు తరాలకు అందించా లన్నది ఈ ప్రణాళిక లక్ష్యం. ఇంతటి కార్యభారాన్ని ఎవరూ




వహించడానికి సిద్ధంగా లేని సమయంలో ఆచార్య మండన మిశ్రగారి ప్రోద్బలంతో శాస్త్రి గారు పూనుకొని 500 పేజీల బృహ ద్గ్రంథాన్ని ప్రచురించడం భాషామతల్లికే ఒక అపూర్వాభరణం.

## సాహిత్య రచనా వ్యాసంగం

మహాకవి కాళిదాసుపై ఉన్న గౌరవంతో రఘువంశ కావ్యాన్ని అనువదించడంతో ప్రారంభమైన శాస్త్రిగారి సాహిత్య రచనా వ్యాసంగం జీవితాంతం కొనసాగింది. ఆదిశంకరులు అందించిన శ్రీ విష్ణు సహస్రనామ భాష్యానికి 'నామ సహస్రి' పేరుతో పద్యా లలో ఆంధ్రీకరించారు. రాజోపచారపూజ, మాండూక్యోపని షత్తుల అనువాదంతో పాటు సంస్కృత భాషలో జ్యోతిర్మీమాంసా శతశ్లోకి అనే గ్రంథాన్ని రచించారు. వనదుర్గగా కరుణను కురి పించే ఏడుపాయల దుర్గాంబ క్షేత్ర మహాత్మ్యాన్ని వచన రూపం గా, సుప్రభాతాన్ని శ్లోకాలుగా రచించారు. శ్రీ సత్యనారాయణ వ్రత శ్లోకాలను అనువదించారు.

వైదిక ధార్మిక ప్రవర్తకునిగా, వేదాంతిగా, విప్రబాంధవునిగానే కాకుండా ఆదర్శాధ్యాపకునిగా సర్వులకు ప్రేమపాత్రునిగా వర్ధిల్లిన విద్యానిధి విశ్వనాథ శాస్త్రి. 2025, మార్చి 19న శాస్త్రిగారి శతజయన్తి ఉత్సవం జరిగింది. జన్మస్థలమైన శివంపేటలో శృంగేరీ జగద్గురువుల ఆదేశం మేరకు శాస్త్రిగారి ప్రథమ పుత్రులైన బ్రహ్మశ్రీ శాస్త్రుల వేంకటేశ్వర శర్మ పూనికతో భవ్యమైన బగళాముఖీ మందిరం వెలిసింది. వేంకటేశ్వరశర్మగారి ఉపాసన, సాధనాఫలితంగా దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఈ బగళాముఖీ పీఠం ఆవిర్భవించింది. ఇక్కడ 2020 మార్చిలో శాస్త్రిగారి శిష్యులందరూ ఏకమై శతజయన్తి ఉత్సవాలను ప్రారం భించారు. ప్రతినెలా ఒకచోట శతాబ్ది ఉత్సవ సభలు ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొన్నారు. అభినవ విద్యా రణ్యగా విఖ్యాతి గడించిన ఇంతటి ప్రతిభామూర్తిని కొండను అద్దంలో చూపిన విధంగా నిరూపించిన నా అల్పజ్ఞతను మన్నిస్తా రని భావిస్తూ.. ఇలా చంద్రునికో నూలుపోగు సమర్పిస్తున్నాను.

**- మరుమాముల దత్తాత్రేయ శర్మ**

# అభినవ శంకర విజయం

(గత సంచిక తరువాయి)

సన్న్యాసాశ్రమ స్వీకారం చేసి, బ్రహ్మ జ్ఞానోపదేశం కోసం గురుదేవుల అనుమతివేడిన శివస్వామివారికి వృద్ధనృసింహ భారతీస్వామి తన వద్ద ఉన్న శంఖంలోని నీటితో పన్నెండు ప్రణవాలను అభిమంత్రించి, పదమూడవ ప్రణవంతో అభిషేకించారు. అనంతరం గురుదేవులు ముమ్మారు శాంతిమంత్రం పఠించారు. హస్తమస్తక సంయోగ పూర్వకంగా పురుష సూక్తం జపించారు. ఆ తరువాత శిష్యుని హృదయస్థానంలో తమ కుడిచేతిని ఉంచారు.

'వత్సా! ఐహిక సుఖాలకు విముఖమైనదీ, ఎన్నో నియమాలతో కూడినదీ, వైరాగ్య భావానికి కట్టుబడినదీ, బ్రహ్మతత్త్వ భావనా పరమైనదీ అయిన మా వ్రతాన్ని నీ హృదయంలో ప్రతిష్ఠించాము.''

**"నాదువ్రతంబు నీ వ్రతము, నాదు తలంపులు నీ తలంపులున్,**
**నాదు వచస్సు నీ పలుకు, నాదు పథంబది నీ పథంబుగా**
**నాదిపరంపరా పరిణతాచరణంబుల దీక్షితుండవై**
**వైదికమార్గరక్తి గురువాక్య నిబద్ధుడవై వెలుంగుమా!"**

అని ఆశీర్వదించి, తూర్పుముఖంగా ఆసీనులై ఉత్తర ముఖంగా ఉన్న శిష్యుని కుడిచెవిలో ప్రణవమంత్రాన్ని, మహావాక్య చతుష్టయాన్నీ ఉపదేశించారు.

ఆ తరువాత దీక్షా నామం ప్రసాదించారు.

తన తత్త్వాన్ని తెలిపేదీ, గురుస్మరణకు దోహదంచేసేదీ అయిన 'సచ్చిదానంద' పదం ఏర్పాటుచేశారు. సహజమైన భద్రస్థితిని కలిగి ఉన్న కారణం చేతనో తండ్రి పెట్టిన పేరు కావటం వల్లనో 'శివ' పదాన్ని అలాగే ఉంచారు.




సింహముఖం లేదు కనుకనో, తనకు అభిన్నుడు కావటం వల్లనో 'అభినవ నృసింహ' పదం చేర్చారు. ఈ నూతన యతి వాగ్దేవీ ప్రతిరూపమనే భావంతో 'భారతీ' పదం కొనసాగించి,




దీక్షానామం సిద్ధంచేశారు. "సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతి'' అనే దీక్షానామంతో యోగపట్టం ఇచ్చారు గురుదేవులు.



మల్లాప్రగడ
శ్రీమన్నారాయణ మూర్తి

ఆ విధంగా తురీయాశ్రమ స్వీకారంచేసిన ఆ బాల సన్న్యాసి(సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీస్వామి) ఉపవాసాది క్లేశాలను సహిస్తూ, భక్తి శ్రద్ధలతో దీక్షతో ఆశ్రమ విధులన్నీ నిర్వహిస్తూ, నిరంతరం ఆశ్రమోచితమైన పావన జీవన వైఖరిని అనుసరించారు. నేలపైనే శయనిస్తూ, కలలో 'సర్వోహం' అనే బృహదారణ్యోపనిషత్సారమైన మంత్రాన్ని ముమ్మారు పలుకుతూ ఉన్నారు.

ఆ సన్నివేశం చూసిన గురువుగారి ఆనందానికి అవధులు లేవు.

**"అబ్రంబౌ నిది పీఠ పుణ్యమున శిష్యస్వామిగా నాకు శ**
**బ్దబ్రహ్మాత్మిక శారదాంబ యిదె జీవన్ముక్తు నందించె వి**
**జ్ఞబ్రధ్నాభు, బృహద్వనశ్రుతి 'అహం సర్వోస్మి' యన్నట్టి స్వా**
**ప్నబ్రహ్మానుభవంబు పేర్కొనదె కైవల్యాప్తిలింగంబుగన్"**

అనే పద్యంలో ప్రౌఢ గంభీరంగా గురుదేవుల అంతరంగాన్ని అక్షరబద్ధం చేశారు లలితాదిత్య కవి.

(సశేషం)




# తిరుమల చరితామృతం

**145**

(గత సంచిక తరువాయి)

లేకపోతే ఏమైనాయన్న విషయం ప్రత్యేకంగా కమిటీ చర్చించింది. దీనికి సంబంధించి, శాసనాలు, చారిత్రక ప్రచురణలు, తిరుమల ఆలయ చరిత్రకు సంబంధించిన గ్రంథాలు కూడా ఈ కమిటీ పరిశీలనకు వచ్చాయి. ఆలయ రికార్డులలో 1933 సంవత్సరంలో మహంతుల నుండి పాలకమండళ్లకు ఇవ్వబడిన ఆభరణాలు, ఆస్తులు ఇత్యాది విషయాలు వివరంగా ఉన్నాయి. అవన్నీ ఇప్పటికీ క్షేమంగా ఉన్నాయి. ఇంతకు ముందు కాలంలో జరిగిన విషయాలు పరిశీలించడానికి రికార్డులు లేవు... తెలిసిన చరిత్రను బట్టి తెలియవచ్చేది - చాలా వరకు విజయనగర రాజుల కాలంలో ఆలయానికి దానాలుగా వచ్చిన నగలు (శాసనాల ద్వారా విదితమవుతున్నవి) 1933కి పూర్వమే మాయమై ఉండాలి. ఈస్ట్ ఇండియా కంపెనీవారి పాలనలోనూ, అంతకుముందు, ఆర్కాటు నవాబుల కాలంలోనూ, ఈ విలువైన నగలు అప్పటి పాలకుల వశం అయి ఉండడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మహంతులకు ఆలయ పాలన అప్పగించినప్పుడు, ఆర్కాటు జిల్లా కలెక్టరు రికార్డులు తయారుచేసి ఉంటారు. ఆ వివరాలు ఆర్కాటు జిల్లా రికార్డులలో కానీ, మహంతుల మఠంలో కానీ ఉండడానికి అవకాశం ఉంది... మహంతులకు ఏమేమి సంక్రమించాయో, వాటిని బట్టి తెలియవచ్చు. ఇది ప్రత్యేకంగా పరిశోధన జరపాల్సిన అంశం.

సాధు సుబ్రహ్మణ్య శాస్త్రిగారి గ్రంథ సమాచారం ప్రకారం - చివరి మహంతు ప్రయాగదాసు గారి కాలంలో 1928-29లో కృష్ణదేవరాయ లిచ్చినది అని చెప్పబడే బంగారు కిరీటాన్ని కరిగించారు. కొత్త కిరీటం నిర్మించాలన్న సంకల్పం విరమించి, కరిగించిన బంగారం ట్రెజరీలోనే ఉంచేశారు - అదే నిజమైతే, ఆఖరుగా మిగిలిన ఆ కిరీటం కూడా కరిగించబడింది!


కీ.శే. పివిఆర్‌కె ప్రసాద్

◆◆◆

... నాకు ఈ తిరుమల చరితామృతం రాయాలన్న కోరిక కలగడానికి కారణం కూడా ఒకరకంగా ఈ కృష్ణదేవరాయల నగల వివాదమే. ఆలయంలోని పాలకులకు, సీనియరు అధికారులకు కూడా తిరుమల చరిత్ర సరిగ్గా తెలియదు. తెలిస్తే ఈ వివాదం వచ్చేది కాదు... ఆలయం సిబ్బందికి, పాలకులకు, అధికారులకు, ప్రభుత్వంలో పనిచేసే వారికి, పత్రికల వారికి... ఇలా చాలా మందికి ప్రసిద్ధ ఆలయ చరిత్ర తెలియదు... చరిత్రపై చాలా సమగ్రంగా చర్చించి, రచించిన పుస్తకాలు చాలా ఉన్నాయి. కానీ అవి పరిశోధన గ్రంథాలుగా ఉండి సామాన్యులకు అందుబాటులో లేవు.

ఈ నా శీర్షిక చదివాకనయినా స్వామివారి భక్తులు తెలుసుకోవాలి - ఈ ఆలయ పరిపాలన వ్యవస్థ చాలా కట్టుదిట్టమయింది. మనం స్వామివారి కిచ్చిన నగలు, కానుకలు మీడియాలో వ్రాసినట్లు స్వాహా కావడం లేదు. ప్రపంచంలోకెల్లా

తిరుమల దేవాలయ సంస్థ ఒక విశిష్టమైనది. వ్యక్తుల బలహీనతల వల్ల జరిగిన ఒకటి రెండు చిన్న చిన్న విషయాల్ని భూతద్దంలో పదే పదే చూపి మహోన్నతమైన ఈ వ్యవస్థపై నమ్మకం పోగొట్టేందుకు కారకులవుతున్నవారు నమ్మక పోయినా, వాస్తవాలను భక్తులు తెలుసుకొంటే చాలు.

◆◆◆

## 87. శ్రీనివాసుడు ధనికుల దేవుడు!

ఈ తిరుమల యాత్ర చేసే సామాన్య భక్తులకి తరచుగా కొండమీద కనిపించే దృశ్యం- "విఐపి వచ్చారు. అందుకే క్యూ కదలటం లేదు."

ఎవరా వి.ఐ.పి?

పక్కనున్నవాళ్లు చెబుతారు - 'కింగ్ ఫిషర్' విజయమాల్యా వచ్చారనో, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్ వచ్చారనో, రజనీకాంత్ ప్రొద్దుట్నుంచీ గుళ్లోనే ఉన్నాడనో, సచిన్ టెండూల్కర్ కోసం క్యూ నిలిపి వేశారనో, ఇంకెవరో రాజకీయ ప్రముఖుడొచ్చాడనో, అంబానీ కుటుంబం అభిషేకం చేసుకుంటున్నారనో...!



ఇది విని క్యూలో ఉన్న భక్తులందరికీ ఆవేదన, ఆగ్రహం పెల్లుబుకుతుంటాయి.

అక్కడ్నుంచి "దేవుడు కూడా డబ్బు గలవాళ్లనే ముందు చూస్తాడు" అని ఒకడు, "కాదు కాదు, దేవుణ్ణి డబ్బు గల వాళ్లకి, అధికారం ఉన్నవాళ్లకి అప్పగించేసి దేవస్థానం వాళ్లు పాపం సంపాదించుకుంటున్నారు" అని మరొకళ్లు... ఇలా పుంఖానుపుంఖాలుగా వ్యాఖ్యానాలు చేస్తుంటారు. ఆ క్షణంలో - గంటల తరబడి క్యూలో నిరీక్షిస్తున్న వాళ్లకి ఈ వ్యాఖ్యానాలు 'నిజమే' అనిపించవచ్చు.

నిజం ఏమిటి? శ్రీనివాసుడు డబ్బు, పలుకుబడి గల వారినే ఎక్కువ అనుగ్రహిస్తాడా?

తన విగ్రహం ఎదురుగా ఎవరు ఎక్కువసేపు కూర్చొని, నిల్చొని తనకేసి చూసి కన్నీళ్లు కారుస్తారో వాళ్ల పాపాల్ని తుడిచేసి, మోక్షాన్ని ప్రసాదిస్తాడా?

అసలు శ్రీనివాసుడి దివ్యతత్త్వం ఏమిటి?

భగవంతుడికి 'సమ' అని పేరు. అందరినీ సమంగా చూసేవాడు కనుక 'సమ' అని పేరు. ధనికుడా, పేదవాడా, బ్రాహ్మణుడా, చండాలుడా, అధికారం కలవాడా, సామాన్యుడా అన్న భావన అయనకు లేదు. ఆయనకు కావల్సిందల్లా భక్తి. ఎవరు ఎంత భక్తి చేస్తే అంత అనుగ్రహం చేస్తాడు. నీవు ఎంత ఆయనకు సమర్పణ చేశావన్నది ఆయనకు లెక్క కాదు. నీవిచ్చినది తృణమో, పణమో - ఎంత భక్తితో ఇచ్చావన్నది ముఖ్యం.

మరి ధనికుల దేవుడని పేరెందుకు వచ్చింది?... చెప్పేవారు చాలా కారణాలు చెప్తారు.

19వ శతాబ్దం వరకూ చరిత్ర కూడా ఇలాంటి భావం ప్రచారంలోకి రావడానికి కారణమైంది. పూర్వకాలంలో రాజులు, మంత్రులు, ఇతర ముఖ్యులు తిరుమల ఆలయానికి దర్శనానికి బయల్దేరే ముందు తమ ప్రతినిధుల్ని అన్ని ఏర్పాట్లు చేయడానికి తిరుపతి, తిరుమల పంపేవారట. వారికి వసతి, భోజనం, దర్శనం, గౌరవ మర్యాదలు, వారి వారి హోదాలకు తగ్గట్టు, వారు నివేదించబోయే కానుకలకు తగ్గట్లు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసేవారట.

రెంటర్లు, అమల్దార్ల కాలంలో సరేసరి. వారి ఆశయమే వీలైనంత సొమ్ము సంపాదించడం కదా? అందుకే కొంతమంది ఆలయ సిబ్బంది కొండ కింద నుండే, యాత్రికుల గుంపులలో కలిసిపోయి, ఎవరు గొప్పవారో, ఎవరు ధనికులో, ఎవరు ఆలయంలో ఎక్కువ సొమ్ము ఖర్చు చేయగల సమర్థులో, ఎవరు మొక్కులు తీర్చుకోవడానికి పెద్ద పెద్ద ముడుపుల (ధనం, నగల)తో వస్తున్నారో ఆరా తీసి, ముందుగానే ఆలయ అధికారులకు సమాచారం అందేట్లు చూసి, వారికి సకల మర్యాదలు, వారి హోదాకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం జరిగేవి.

కంపెనీ వారి ప్రత్యక్ష పాలన సమయంలో కూడా ఈ పద్ధతులు కొనసాగేవని 'ఏషియాటిక్ జర్నల్' అనే పత్రికలో ఆనాడు (మే-ఆగస్టు 1831) రచించి, ముద్రితమైన వ్యాసంలో తెలుస్తోంది.


కంపెనీ బ్రిటిషు అధికారి (జిల్లా కలెక్టరు) రాసిన వ్యాసంలో "దేశం నలుమూలల నుండి రాజులూ సామంతులూ ధనికులూ పేదలూ ఈ ఆలయానికి వస్తారు. రాజులు తాము రాలేకపోతే తమ వకీళ్లను ముడుపులిచ్చి పంపుతారు. తమ ప్రతినిధులను, తమ కానుకలు ఆలయంలో స్వామికి నివేదిచండానికి పంపేవారు. వీరేకాక, చుట్టాల ద్వారా, స్నేహితుల ద్వారా కూడా కానుకలు పంపే సంప్రదాయం ఉంది. గోసాయిల ద్వారా పంపే సంప్రదాయం కూడా అప్పటికే మొదలయింది.

(సశేషం)

(తిరుమల చరితామృతం పుస్తకం నుంచి)

అయోధ్య కాండ






'ఆంధ్ర వాల్మీకి'

**వాసుదాసస్వామి**

(వావిలికొలను సుబ్బారావు)

**విరచిత**

# 'మందర-మకరందం'

## సర్గ-119

(గత సంచిక తరువాయి)

సీత అలాగేచేసి అనసూయకు నమస్కారంపెట్టి శ్రీరామచంద్రమూర్తి దగ్గరకు పోయింది. ఆయన సీతను చూసి సంతోషించాడు. అనసూయతో తనకు జరిగిన సంభాషణ అంతా చెప్పి మునిభార్య తనకు చీరె, పూలదండలు, సువాసన ద్రవ్యాలు ఇచ్చిన విషయం చెప్పింది. మనుష్యులకు లభించని బహుమానాలను చూసి శ్రీరామలక్ష్మణులు సంతోషించారు. ఆ రాత్రి నిద్రపోయి సూర్యుడు ఉదయించగానే లేచి, సంధ్యావందనం లాంటి ప్రాతఃకాలకృత్యాలను తీర్చుకున్నారు. ఆ తరువాత అక్కడి మునీశ్వరులను తామే మార్గంలో పోవాలో చెప్పమన్నారు. "ఏదారిన పోయినా మమ్మల్ని బాధలు పెట్టే రాక్షసులను అలాచేయకుండాచూడు. పండ్లు తెచ్చుకోవడానికి అడవుల్లో మునులు పోయే దారి ఇదే. మీరు కూడా అటే పోవచ్చు" అంటారు వారు. అని దీవించారు. అలా మునీశ్వరుల దీవెనలు తీసుకుని సీతారామలక్ష్మణులు ప్రయాణమయ్యారు.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందా మిలిందాయ, మానమానసత్వ మహావైభవ వావిలికొలను రామచంద్రరాయ తనూభవ వాసుదాస నామధేయ ప్రణీతంబైన మందరాఖ్య వ్యాఖ్యానం శ్రీమదాంధ్రవాల్మీకి రామాయణంలోని అయోధ్యాకాండ.

◆◆◆

## అరణ్యకాండ...
## దండకారణ్యం ప్రవేశించిన శ్రీరాముడు



అనువక్త-వాచవి
**వనం జ్వాలా నరసింహారావు**

ఇంతకు ముందు జరిగిన రామయణ గాథలో, ఆ రెండు-బాల, అయోధ్య-కాండలలో, శ్రీరాముడు అనేకానేక గుణాలు కలవాడని చెప్పడం జరిగింది. ఈ అరణ్యకాండలో సజ్జన రక్షణ అనే ధర్మం గురించి వివరంగా చెప్పడం జరుగుతుంది. రామావతార ప్రథమ ప్రయోజనం కూడా చెప్పడం జరుగుతుంది. సజ్జన సంరక్షణ ఈ కాండలో సారాంశమని ఆది నుండీ చెప్పడం జరుగుతుంది. అయోధ్య కాండలో సామాన్య లౌకిక ధర్మాలు, పుత్ర ధర్మం, రాజ ధర్మం, భ్రాతృ ధర్మం, మిత్ర ధర్మం, సత్యధర్మ నిష్ట లాంటివి చెప్పడం జరిగింది. ఈ కాండలో విశేష ధర్మాలు చెప్పడం విశేషం.

శ్రీమద్రామాయణంలో శ్రీ సీతారామలక్ష్మణులు ముఖ్యం. తక్కినవారందరూ సందర్భానుసారంగా వచ్చినవారే. ఈ ముగ్గురి సంబంధం చిద చిదీశ్వరుల సంబంధాన్ని తెలుపుతున్నది. ప్రకృతికి అధిష్మాన దేవత లక్ష్మి-సీత. ఈమె చైతన్య స్వరూపిణి. ప్రకృతి బద్ధాత్మ స్థానంలో ఈమె చెప్పబడింది. లక్ష్మణుడు ప్రకృతి సంసర్గం లేని జీవుడు. కాబటే ఈయన్ను భార్యతో జంజాటంలేని వాడిగా చెప్పడం జరిగింది. శ్రీరాముడు ఈశ్వరుడు. ప్రకృతి బద్ధజీవుడు, శుద్ధజీవుడు... ఇరువురూ ఈశ్వరుని ఆశ్రయించి,

ఆయనకు శేషభూతులై వుండేవారే. ఈ తత్వం తెలిసినవాడు ముక్తుడవుతాడని భగవద్గీతలో చెప్పబడింది. శ్రీమద్రామాయణం ఈ ముగ్గురి సంబంధమనే విషయం ఆద్యంతం బోధిస్తున్నది. ఇందులో సీతాలక్ష్మణులకు శ్రీరామచంద్రమూర్తి మీద కల ప్రేమ బాలకాండలో సూక్ష్మంగా వర్ణించడం జరిగింది.

తీవ్ర పరాక్రమవంతుడు, ధీరుడు, శ్రీరామచంద్రమూర్తి భయంకరమైన కూర మృగాలతో కూడిన దండకారణ్యంలో ప్రవేశించి, అక్కడ నానారకాలైన సుందర వృక్షాలతో అందంగా, శుభంగా వున్న మునీశ్వరుల ఆశ్రమాలను చూశాడు. నార చీరెలతో, దర్భలతో, వ్యాపించి, సారవంతములైన వేదాధ్యయనాలతో వచ్చిన బ్రహ్మ వర్చస్సు అనే సంపదతో వుండి, మిక్కిలి కాంతివంతంగా వున్న దుర్దశ్యమైన సూర్యమండలంలాగా కనిపించె ఆశ్రమ మండలాన్ని సమీపం నుంచి చూశాడు శ్రీరాముడు. ఆ ఆశ్రమ మండలం... పలు రకాలైన మృగాలతో వ్యాపించి, నగరాల్లో ఎప్పుడూ కనపడని కొత్త-కొత్త పక్షులతో కూడి, చూడడానికి కన్నుల పండుగగా వుండి, యజ్ఞార్థమై వచ్చే దేవతల వెంట వచ్చిన దేవతా స్త్రీల=అప్సర స్త్రీల ఆట- పాటలతో పూజలతో సంతోషం కలిగించేదిగా వుంది. 'విశాలమైన అగ్నిహోత్ర గృహాలతో, స్రుక్కులు, స్రువాలు, దర్భలు, సమిధలు, జలకుంభాలు, పండ్లు, కందమూలాలు కలిగి, తీయటి పండ్లతో నిండిన అడవి చెట్ల గుంపులతో సత్కరించబడిందిగా వున్నాయా ఆశ్రమాలు. వేద పాఠ రవం కలిగి కమలాలున్న కొలనులతో ప్రకాశిస్తున్నాయి. ఫలాలు, కందమూలాలు ఆహారంగా, ఇంద్రియ నిగ్రహం కలిగి, నారచీరెలు, జింకచర్మాలు కట్టి, బ్రహ్మ వర్చస్సుతో సూర్యాగ్నులలాగా ప్రకాశించే మునులున్నారక్కడ. వానప్రస్థ, సన్న్యాసాశ్రమం స్వీకరించిన వారితో, తపస్వులతో, వేదనాదంతో, పరబ్రహ్మజ్ఞానం కలవారితో నిండివున్న ఆ ప్రదేశంలోకి ప్రవేశించాడు శ్రీరాముడు.

శ్రీరాముడి రాకను దివ్యదృష్టి ద్వారా అవతార రహస్యం తెలిసిన ఆ మునీశ్వరులు కనుక్కున్నారు. ఇన్ని జన్మలకు తమకు సాక్షాత్ భగవత్ దర్శన భాగ్యం కలిగింది కదా! మనం వెతుక్కుంటూ పోతే దొరకనివాడు మనల్ని అనుగ్రహించి ఇక్కడికే వస్తున్నాడు కదా! ఆహా! ఏం దయ? ఏమి సౌలభ్యం? ఏమి భక్త వాత్సల్యం? అనుకుంటూ, ఎదురుపోయి సీతారామలక్ష్మణులను చూశారు.


**తమను రక్షించమని శ్రీరాముడిని ప్రార్థించిన మునులు**

శ్రీరామచంద్రమూర్తిని, లక్ష్మణుడిని, సీతాదేవిని మునులంతా నిండారు మనసుతో, ప్రేమతో, సగౌరవంగా, మంగళాశాసనాలు చేసి సేవించారు. అడవిలో నివసించే ఆ



ఋషీశ్వరులు లక్ష్మీదేవైన సీతాదేవికి ప్రియమైన శ్రీరాముడిని ఎంత చూసినా ఇంకా చూడాలని తృప్తిలేక ఆశ్చర్యంతో అలాగే వుండిపోయారు. సీతాదేవిని, లక్ష్మణుడిని, శ్రీరామచంద్రమూర్తిని ఋషీశ్వరులందరూ చూసి-చూసి ఆశ్చర్యపడి రెప్పవాల్చకుండా మళ్లీ-మళ్లీ తృప్తిలేక చూశారు. (దీనివల్ల భక్తులకు ఆనందానుభవమే ముఖ్యమని అనుకోవాలి). బ్రహ్మవర్చస్సుతో ధర్మాత్ములైన ఆ ఋషీశ్వరులు తమ పర్ణశాలకు రామచంద్రమూర్తిని పిలుచుకునిపోయి, ఆసనం చూపించి, కూర్చుండబెట్టి, కందమూలాలు, ఫలాలు, పుష్పాలు సమర్పించి చేతులు జోడించి ఇలా అన్నారు:

"ఈ మునులందరినీ రక్షించే శక్తికలవాడివి నువ్వే. వారి-వారి స్వధర్మం వారు చేసేట్లు రక్షించగల గొప్పతనం కలవాడివీ నువ్వే! కాబట్టి మా స్వధర్మంలో మేముండేట్లు చూడు. నువ్వు ఇలాంటి వాడివని నీ కీర్తిని అందరూ ఇదివరకే పొగుడు తున్నారు. నువ్వు గురువులందరికీ గురువువి... పరమ గురువువు కాబట్టి పూజార్హుడివి. కాబట్టి మేం చేసే పూజలను అంగీకరించి బిడ్డలను తల్లిదండ్రుల లాగా రక్షించు. నువ్వెందుకు రక్షిం చాలంటావా? నువ్వు మా స్వామివి....మేం మాది అనుకునే దంతా నీ సొమ్ము కాని మాది కాదు. నీ సొమ్ము నువ్వే కాపాడు కోకపోతే మరెవరు కాపాడుతారు? నీ సొమ్ము నువ్వు కాపాడు కోవడానికి మేమెందుకు ప్రార్థించాలి? అది నువ్వే చేయాల్సిన పని కదా? సర్వస్వామివి కాబట్టే గౌరవించాల్సిన వాడివి. మాలో లోపం ఏదైనా వుంటే నువ్వు శాసించు. నువ్వు అసహాయుడవై ఎంత పనైనా చేయగల సమర్థుడివి. కాబట్టి నువ్వు మమ్మల్నందరినీ రక్షించు. రాజు దేవేంద్రాది అంశం గ్రహించి ప్రజలను రక్షించుకుంటూ ప్రజలచే శ్లాఘించబడి ఎక్కువ సంతోషంగా వుంటాడు. మేమందరం ఈ దేశవాసులమైనందున నీ వల్ల రక్షించబడాల్సిన వాళ్లం. కాబట్టి నువ్వు అధిక దయతో మమ్మల్ని రక్షించు". (సశేషం)




# మహాభారతసారసంగ్రహము

150

(గత సంచిక తరువాయి)

అయితే మార్గమధ్యంలో దుర్యోధనుడు ఏర్పాటు చేసిన వాటి వైపు కంటితో కూడ చూడకుండానే కృష్ణుడు కౌరవుల గృహం చేరాడు -

**తాః సభాః కేశవః సర్వా రత్నాని వివిధాని చ,**
**అసమీక్ష్యైవ దాశార్హ ఉపాయాత్ కురుసద్మ తత్**

(ఉద్యోగపర్వం 85.18)

ధృతరాష్ట్రుడు తన అమితానందాన్ని ప్రకటిస్తూ విదురాదులతో ఇలా అన్నాడు - విదురా! భగవంతు డైన కృష్ణుడు రేపు వృకస్థలం వీడి మన ఇంటికి రాబోతున్నాడు. అతనిని అనేకమైన అమూల్యమైన వస్తువులు పారితోషికంగా ఇచ్చి ఆనందింపజేస్తాను. ఏమేమి అతనికి బహూకరిస్తానో చెపుతున్నాను, విను.

బాహ్లిక దేశానికి చెందిన, ఒకే రంగు గల నాలుగేసి గుఱ్ఱాలు పూన్చిన పదహారు రథాలిస్తాను. ఎనమండుగురు చొప్పున మనుష్యులు కూడ ఉండే, ఎనిమిది మత్తగజాలు, బంగారు వర్ణం గల సంతానం కలగని నూరుగురు దాసీలను, అంతే మంది దాసులను, పద్దెనిమిది వేల మెత్తని ఉన్నిబట్టలూ, చీన దేశంలో తయారైన వేలకొలది మృగాజినాలను, రాత్రింబగళ్లు ఒకే విధంగా ప్రకాశించే ఈ మణినీ, ఒక రోజులో పద్నాలుగా యోజనాల (140 మైళ్ల) దూరం ప్రయాణం చేయకలిగిన అశ్వతరులు (కంచరగాడిదలు) కట్టిన వాహనాన్ని ఇస్తాను. అతనితో ఎన్ని వాహనాలు వస్తున్నాయో, ఎంతమంది మనుష్యులు వస్తున్నారో దానికి ఎనిమిది రెట్లు భోజ్యపదార్థాలు కూడా ఇస్తాను.


కీ.శే. ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

దుర్యోధనుడు తప్ప నా పుత్రు లందరూ నా పౌత్రులూ అందమైన రథాలపై ఎదురేగి ఆతనిని నగరంలోనికి తీసుకొని రావాలి. బాగా అలంకరించుకున్న వేశ్యలు కూడ వెళ్లాలి. అతనిని తీసికొనిరావడం కోసం చక్కని కన్యలు కూడ మేలిముసుగులు లేకుండా వెళ్లాలి. బాలాది వృద్ధుల వరకు నగరంలోని స్త్రీపురుషు లందరూ సూర్యుని కోసం ప్రజలు ఎదురు చూస్తున్నట్లు, కృష్ణుని కోసం రాక కోసం నిరీక్షిస్తూ నిలిచి ఉండాలి. నగరం అంతా ధ్వజాలతోను, పతాకల (చిన్న జెండాల)తోను అలంకరించి శుభ్రంగా ఉంచాలి.

దుర్యోధనుని భవనం కంటె, దుఃశాసనుని భవనం

బాగుంటుంది. దానిని బాగా అలంకరించి ఉంచాలి. నా ఇంట్లో కాని, దుర్యోధనుని ఇంట్లో కాని ఉన్న ప్రశస్తమైన ఏ వస్తువునైనా దానిని ఏమాత్రమూ సంకోచించకుండా కృష్ణునికి సమర్పించాలి.

ఈ మాటలన్నీ విని విదురుడు - రాజా! నిన్ను మూడు తరాల వాళ్లు పూజిస్తున్నారు. నీవు వయస్సు చేత పెద్దవాడ వయ్యావు. నువ్వు ధర్మాత్ముడ వని ప్రజ లందరూ అనుకుంటున్నారు.

రాజా! ఋజువుగా ప్రవర్తించడం నేర్చుకో. మూర్ఖత్వం వల్ల నశించకు. అతిథిగా వస్తున్న కృష్ణునికి నీవు ఏవి ఏవి ఇవ్వాలని అనుకొంటున్నావో వాటినే కాదు. పృథివీమండలం అంతనీ కూడ పొందడానికి అర్హత కలవాడు అతడు.

అయితే నువ్వు ధర్మబుద్ధితో కాని, అతనికి ప్రియం చేకూర్చాలని కాని ఇవేవీ కృష్ణుని ఇవ్వా లనుకొనడం లేదు. నాకు తెలుసు. సత్యం మీద ఒట్టు పెట్టి చెపుతున్నాను. నీవు చేసే ఇదంతా మాయ. పైకి చేస్తున్న దీని అంతకీ వెనుక నీ మనస్సులో ఏముందో నాకు తెలుసు.

**న తు త్వం ధర్మముద్దిశ్య తస్య వా ప్రియకారణాత్,**
**ఏతద్ దిత్ససి కృష్ణాయ సత్యేనాత్మానమాలభే.**
**మాయైషా సత్యమేవైతచ్ఛద్మైతద్ భూరిదక్షిణ,**
**జానామి త్వన్మతం రాజన్ గూఢం బాహ్యేన కర్మణా**

(ఉద్యోగపర్వం 87. 7,8)

పాండవులు అడిగిన ఐదు గ్రామాలు కూడ ఇవ్వడం నీకు ఇష్టం లేదు. నువ్వు అర్థం ఇచ్చి కృష్ణుణ్ణి పాండవుల నుంచి వేరు చేయాలనుకొంటున్నావు. నువ్వు ఈ విధంగా ధనం ఎరచూపినా, నిందించినా, మరొక ప్రయత్నం చేసినా కృష్ణునికీ, అర్జునునికీ మధ్య విభేదాలు కల్పించజాలవు.

పూర్ణకుంభమూ, పాదోదకమూ, కుశలప్రశ్నా తప్ప నీవేమి ఇచ్చినా కృష్ణుడు తీసికొనడు. అందుచేత అతనికి ఏవిధమైన ఆతిథ్యం ఇష్టమో అది ఇయ్యి. అతడు మీ రెండు పక్షాల మధ్యా శాంతి నెలకొల్పడానికి వస్తున్నాడు. అతడు చెప్పినట్లు చెయ్యి.''

## కృష్ణుని విషయంలో దుర్యోధనుని అభిప్రాయం విని భీష్ముడు కోపం చెందుట

దుర్యోధనుడు తండ్రితో - విదురు చెప్పినది సత్యం. కృష్ణుణ్ణి పాండవుల నుండి వేరుచేయడం శక్యం కాని పని. అందుచేత నీవు కృష్ణునికి ఇవ్వదలచుకొన్న దేదీ వానికి ఇవ్వకూడదు. ఇది అందుకు తగిన కాలం కాని, దేశం కాని కాదు. మనం ఇవన్నీ ఇస్తే భయపడి ఇస్తున్నాం అనుకొంటాడు కృష్ణుడు.

**దేశః కాలస్తథా యుక్తో న హి నార్హతి కేశవః,**
**మంస్యత్యధోక్షజో రాజన్ భయాదర్చతి మామితి**

(ఉద్యోగపర్వం 88.3)



అది రాజు లందరిలో మనకు అవమానకరం. ప్రారంభం అయిన వైరం ఇలాంటివేమి చేసినా శాంతించదు అన్నాడు.

భీష్ముడు ధృతరాష్ట్రునితో - ''నువ్వు సత్కారం చేసినా చేయకపోయినా కృష్ణ డేమీ అనుకొనడు. కృష్ణుణ్ణి అవమానించడం యుక్తం కాదు. అందుచేత అత డేం చెపుతాడో ఆ విధంగా చేయడం మంచిది'' అన్నాడు.

దుర్యోధను డా మాటలు విని- ''పితామహా! రాజ్యాన్ని పాండవులతో పంచుకొని అనుభవించడం అనేది నాకు శక్య మైన పని కాదు. కృష్ణుడు పాండవులకు గొప్ప ఆలంబనగా ఉన్నాడు. నేను ఉపాయం చేత వీనిని బంధించేస్తాను. అప్పుడు పాండవులూ యాదవులూ కూడ నాకు విధేయులై పడి ఉంటారు. అందుకు తగిన ఉపాయం చెప్పు'' అన్నాడు.

''నీవు ఇలా అనకూడదు, కృష్ణుడు మన అందరికీ కావలసినవాడు. మన విషయంలో ఎన్నడూ ఏ అపకారము చేయలేదు'' అన్నాడు ధృతరాష్ట్రుడు.

భీష్ముడు తీవ్ర మైన కోపంతో - ''ధృతరాష్ట్రా! మిత్రులు ఎంత బోధించినా నీ పుత్రుడు అనర్థమే కొని తెచ్చుకొంటున్నాడు. నువ్వు కూడ వీని మాట ప్రకారమే ప్రవర్తిస్తున్నావు. కృష్ణుని జోలికి వెడితే ఈ దురాత్ముడూ వీని అమాత్యులూ కూడ క్షణకాలంలో నశిస్తారు. నేను ఇలాంటి దుర్భాషలు వినజాలను'' అని అంటూ సభ విడిచి వెళ్లిపోయాడు.

## కృష్ణుడు ధృతరాష్ట్ర విదురాదులను కలియుట

కృష్ణుడు మరునా డుదయమే వృకస్థలం నుంచి బయలేదురి హస్తినపురం సమీపించాడు. దుర్యోధనుడు తప్ప మిగిలిన ధృతరాష్ట్ర కుమారులు, భీష్మద్రోణాదులు ఎదురేగి స్వాగతం పలికారు. వాసుదేవుణ్ణి చూడడం కోసం అందరూ ఇళ్లలోంచి బైటకు వచ్చి నిలిచి ఉన్నారు.

**న చ కశ్చిద్గృహే రాజన్ తదాసీద్భరతర్షభ,**
**న స్త్రీ న వృద్ధో న శిశుర్వాసుదేవదిదృక్షయా** (ఉద్యోగపర్వం 89.7)

(సశేషం)

# అచ్యుతాష్టకమ్

(గత సంచిక తరువాయి)

**శ్లో॥ రాక్షసక్షోభితః సీతయా శోభితో**
**దణ్డకారణ్యభూపుణ్యతాకారణః ।**
**లక్ష్మణేనాన్వితో వానరైః సేవితో**
**గస్త్యసమ్పూజితో రాఘవః పాతు మామ్ 5**

**పదవిభాగము** : రాక్షస-క్షోభితః, సీతయా, శోభితః, దణ్డకారణ్య-భూ-పుణ్యతా-కారణః, లక్ష్మణేన, అన్వితః, వానరైః, సేవితః, అగస్త్య-సమ్పూజితః, రాఘవః, పాతు, మామ్.

**అన్వయము** : రాక్షస-క్షోభితః, సీతయా శోభితః, దణ్డకారణ్య-భూ-పుణ్యతా-కారణః, లక్ష్మణేన అన్వితః, వానరైః సేవితః, అగస్త్య-సమ్పూజితః రాఘవః మామ్, పాతు.



**ప్రతి పదార్థము** : రాక్షస-క్షోభితః = రాక్షసులను భయపెట్టినవాడు, సీతయా = సీతచే, శోభితః = ప్రకాశించినవాడు/శోభిల్లేవాడు, దణ్డకారణ్య-భూ-పుణ్యతా- కారణః = దండకారణ్య భూమికి పుణ్యము కలిగించిన కారణము, లక్ష్మణేన = లక్ష్మణునిచే, అన్వితః = కూడి ఉన్నవాడు, వానరైః = వానరులచే, సేవితః = సేవింపబడినవాడు, అగస్త్య- సమ్పూజితః = అగస్త్యునిచే చక్కగా పూజింపబడినవాడు, రాఘవః = రఘువంశీయుడైన శ్రీరాముడు, మామ్ = నన్ను, పాతు = రక్షించుగాక.

**తాత్పర్యము** : రాక్షసులను భయపెట్టినవాడు, సీతచే శోభిల్లేవాడు, దండకారణ్య భూమికి పుణ్యాన్ని ప్రసాదించిన వాడు, లక్ష్మణునితో కూడి ఉన్నవాడు, వానరులచే సేవింపబడిన వాడు, అగస్త్య మహర్షిచే చక్కగా పూజింపబడినవాడు అయిన రఘువంశీయుడైన శ్రీరాముడు నన్ను రక్షించుగాక!

**విశేషములు** : ఈ శ్లోకం శ్రీరాముని దండకారణ్య వాసం, రాక్షసుల సంహారం, సీత, లక్ష్మణ, వానరులతో ఆయన సంబంధం, అగస్త్య ముని పూజను వివరిస్తూ భక్తునికి రక్షణను కోరుతుంది.

**శ్లో॥ ధేనుకారిష్టకోనిష్టకృద్ద్వేషిణాం**
**కేశిహా కంసహృద్వంశికావాదకః ।**
**పూతనాకోపకః సూరజాఖేలనో**
**బాలగోపాలకః పాతు మామ్ సర్వదా 6**

**పదవిభాగము** : ధేనుక-అరిష్టకః, అనిష్ట-కృత్-ద్వేషిణాం, కేశిహా, కంస-హృత్, వంశికా-వాదకః, పూతనా-కోపకః, సూరజా-ఖేలనః, బాల-గోపాలకః, పాతు, మామ్, సర్వదా.



తాడేపల్లి పతంజలి

**అన్వయము** : ధేనుక-అరిష్టకః, అనిష్ట-కృత్-ద్వేషిణాం, కేశిహా, కంస-హృత్, వంశికా-వాదకః, పూతనా-కోపకః, సూరజా-ఖేలనః, బాల-గోపాలకః సర్వదా మామ్ పాతు.

**ప్రతి పదార్థము** : ధేనుక-అరిష్టకః = ధేనుకాసురుడు మరియు అరిష్టాసురుడు అయినవారిని సంహరించినవాడు, అనిష్ట-కృత్-ద్వేషిణాం = అరిష్టమును కలిగించే శత్రువుల, కేశిహా = కేశిని సంహరించినవాడు, కంస-హృత్ = కంసుడిని హరించినవాడు/సంహరించినవాడు, వంశికా-వాదకః = వేణువు వాయించువాడు, పూతనా-కోపకః = పూతనపై కోపగించుకున్న వాడు/పూతనను సంహరించినవాడు, సూరజా-ఖేలనః = యమునా నది తీరాన ఆడుకునేవాడు, బాల-గోపాలకః = బాల గోపాలుడు, మామ్ = నన్ను, సర్వదా = ఎల్లప్పుడూ, పాతు = రక్షించుగాక.

**తాత్పర్యము** : ధేనుకాసురుడు, అరిష్టాసురుడు, కేశి, కంసుడు వంటి దుష్టులను సంహరించినవాడు, వేణువు వాయించు వాడు, పూతనను సంహరించినవాడు, యమునా నది తీరాన ఆడుకునేవాడు అయినబాలగోపాలుడునన్ను ఎల్లప్పుడూ రక్షించుగాక!

**విశేషములు** : ఈ శ్లోకం బాలకృష్ణుని లీలలను, ఆయన సంహరించిన వివిధ రాక్షసులను (ధేనుకాసురుడు, అరిష్టాసురుడు, కేశి, కంసుడు, పూతన) ప్రస్తావిస్తూ, ఆయన భక్తులకు నిరంతరం రక్షణను కోరుతుంది.

**శ్లో॥ విద్యుదుద్యోతవత్ప్రస్ఫురద్వాససం**
**ప్రావృడమ్భోదవత్ప్రోల్లసద్విగ్రహమ్ ।**
**వన్యయా మాలయా శోభితోరఃస్థలం**
**లోహితాఙ్ఘ్రిద్వయం వారిజాక్షం భజే 7**

**పదవిభాగము** : విద్యుత్-ఉద్యోతవత్, ప్రస్ఫురత్-వాససం, ప్రావృట్-అమ్భోదవత్, ప్ర+ ఉల్లసత్-విగ్రహమ్, వన్యయా, మాలయా, శోభిత-ఉరఃస్థలం, లోహిత-అఙ్ఘ్రి-ద్వయం, వారిజ-అక్షం, భజే.

**అన్వయము** : విద్యుత్-ఉద్యోతవత్ ప్రస్ఫురత్-వాససం, ప్రావృట్- అమ్భోదవత్ ప్ర+ ఉల్లసత్ -విగ్రహమ్, వన్యయా

మాలయా శోభిత-ఉరఃస్థలం, లోహిత-అఙ్ఘ్రి-ద్వయం, వారిజ-అక్షం భజే.

**ప్రతి పదార్థము** : విద్యుత్- ఉద్యోతవత్ = మెరుపు వలె ప్రకాశించుచున్న, ప్రస్ఫురత్-వాససం = ప్రకాశించే వస్త్రములు కలవాడు, ప్రావృట్-అమ్భోదవత్ = వర్షకాల మేఘము వలె, ప్ర+ ఉల్లసత్ -విగ్రహమ్ = ప్రకాశించుచున్న శరీరం కలవాడు, వన్యయా = వన పుష్పముల, మాలయా = మాలచే, శోభిత-ఉరఃస్థలం = శోభిల్లుచున్న వక్షస్థలం కలవాడు, లోహిత-అఙ్ఘ్రి-ద్వయం = ఎర్రని రెండు పాదములు కలవాడు, వారిజ-అక్షం = పద్మముల వంటి కన్నులు కలవానిని, భజే = నేను కొలుస్తున్నాను.

**తాత్పర్యము** : మెరుపు వలె ప్రకాశించే వస్త్రములు ధరించినవాడు, వర్షకాల మేఘం వలె ప్రకాశించే శరీరం కలవాడు, వనపుష్పమాలతో శోభిల్లుచున్న వక్షస్థలం కలవాడు, ఎర్రని రెండు పాదములు కలవాడు, పద్మముల వంటి కన్నులు కలవాడు అయినశ్రీమహావిష్ణువునునేను కొలుస్తున్నాను.

**విశేషములు** : ఈ శ్లోకం విష్ణువు యొక్క దివ్య సౌందర్యాన్ని, ముఖ్యంగా ఆయన వస్త్రాలు, శరీర రంగు, ఆభరణాలు మరియు కళ్ళను వర్ణిస్తుంది.

**శ్లో॥ కుఞ్చితైః కున్తలైర్భ్రాజమానాననం**
**రత్నమౌలిం లసత్కుణ్డలం గణ్డయోః ।**
**హారకేయూరకం కఙ్కణప్రోజ్జ్వలం**
**కిఙ్కిణీమఞ్జులం శ్యామలం తం భజే 8**



**పదవిభాగము** : కుఞ్చితైః, కున్తలైః, భ్రాజ మాన-ఆననం, రత్న-మౌలిం, లసత్-కుణ్డలం, గణ్డయోః, హార-కేయూరకం, కఙ్కణ-ప్రోజ్జ్వలం, కిఙ్కిణీ-మఞ్జులం, శ్యామలం, తం, భజే.

**అన్వయము** : కుఞ్చితైః కున్తలైః భ్రాజ మాన-ఆననం, రత్న-మౌలిం, గణ్డయోః లసత్-కుణ్డలం, హార-కేయూరకం, కఙ్కణ-ప్రోజ్జ్వలం, కిఙ్కిణీ-మఞ్జులం, శ్యామలం తం భజే.

**ప్రతి పదార్థము** : కుఞ్చితైః = వంకరయైన, కున్తలైః = కురులతో, భ్రాజమాన-ఆననం = ప్రకాశించుచున్న ముఖం కలవాడు, రత్న-మౌలిం = రత్న కిరీటం కలవాడు, లసత్-కుణ్డలం = ప్రకాశించుచున్న కుండలములు, గణ్డయోః = చెవులకు, హార-కేయూరకం = హారములు, కేయూరములు (భుజకీర్తులు) కలవాడు, కఙ్కణ-ప్రోజ్జ్వలం = గాజులతో ప్రకాశించువాడు, కిఙ్కిణీ-మఞ్జులం = గజ్జెలతో మధురమైన ధ్వని చేయువాడు, శ్యామలం = శ్యామల వర్ణం కలవాడు, తం = ఆయన్ను, భజే = నేను కొలుస్తున్నాను.

**తాత్పర్యము** : వంకరయైన కురులతో ప్రకాశించు ముఖం కలవాడు, రత్నకిరీటం ధరించినవాడు, చెవులకు ప్రకాశించే కుండలములు కలవాడు, హారములు, భుజకీర్తులు, గాజులతో ప్రకాశించువాడు, గజ్జెల మధుర ధ్వని కలవాడు, శ్యామలవర్ణం కలవాడు అయిన ఆశ్రీకృష్ణునినేను కొలుస్తున్నాను.

**విశేషములు** : ఈ శ్లోకం శ్రీకృష్ణుని శారీరక సౌందర్యాన్ని, ఆయన ధరించిన వివిధ ఆభరణాలను (కిరీటం, కుండలాలు, హారాలు, భుజకీర్తులు, గాజులు, గజ్జెలు) మరియు ఆయన శ్యామల వర్ణాన్ని వివరిస్తుంది.

**శ్లో॥ అచ్యుతస్యాష్టకం యః పఠేదిష్టదం**
**ప్రేమతః ప్రత్యహం పూరుషః సస్పృహమ్ ।**
**వృత్తతః సున్దరం కర్తృ విశ్వమ్భర**
**స్తస్య వశ్యో హరిర్జాయతే సత్వరమ్ 9**

**పదవిభాగము** : అచ్యుతస్య, అష్టకం, యః, పఠేత్, ఇష్టదం, ప్రేమతః, ప్రత్యహం, పూరుషః, స-స్పృహమ్, వృత్తతః, సున్దరం, కర్తృ, విశ్వమ్భరః, తస్య, వశ్యః, హరిః, జాయతే, సత్వరమ్.

**అన్వయము** : యః పూరుషః ప్రేమతః స-స్పృహమ్ ప్రత్యహం ఇష్టదం వృత్తతః సున్దరం అచ్యుతస్య అష్టకం పఠేత్, విశ్వమ్భరః హరిః తస్య సత్వరమ్ వశ్యః జాయతే.

**ప్రతి పదార్థము** : యః = ఏ, పూరుషః = పురుషుడు/వ్యక్తి, ప్రేమతః = ప్రేమతో, స-స్పృహమ్ = కోరికతో/ఆశతో, ప్రత్యహమ్ = ప్రతి రోజు, ఇష్టదం = కోరికలను ఇచ్చేది, వృత్తతః = ఛందస్సు పరంగా, సున్దరం = సుందరమైన, అచ్యుతస్య = అచ్యుతుని యొక్క, అష్టకం = అష్టకాన్ని, పఠేత్ = పఠిస్తాడో, విశ్వమ్భరః = విశ్వమును భరించు వాడయిన, హరిః = శ్రీహరి, తస్య = అతనికి, సత్వరమ్ = త్వరగా, వశ్యః = వశం, జాయతే = అవుతాడు.

**తాత్పర్యము** : ఏ మానవుడు ప్రేమతో, కోరికతో ప్రతిరోజు కోరికలను ప్రసాదించేది, ఛందస్సు రీత్యా సుందరమైనది అయిన ఈఅచ్యుతాష్టకాన్నిచదువుతాడో, విశ్వాన్ని ధరించిన శ్రీహరి త్వరగా అతనికి వశమవుతాడు.

**విశేషములు** : ఈ శ్లోకం ఈ అష్టకాన్ని పఠించడం వల్ల కలిగే ఫలాన్ని వివరిస్తుంది. భక్తితో, నిష్ఠతో ఈ అష్టకాన్ని పఠించే వారికిశ్రీహరిత్వరగా అనుకూలుడై, వారి కోరికలను నెరవేరుస్తాడని చెబుతుంది.

ఇతి శ్రీశఙ్కరాచార్యవిరచితమచ్యుతాష్టకం సమ్పూర్ణమ్

శ్రీ శంకరాచార్యులచే విరచించబడిన అచ్యుతాష్టకం సంపూర్ణమయినది.




(గత సంచిక తరువాయి)

భావముల కనుగుణముగా నిర్మితములైన వివిధ దేవ మందిరములలో ఆ తల్లి భగవత్సాన్నిధ్యమునే పొంది పులకిత మయ్యెను. ఏదో అగోచరమైన శక్తి తమ్ము స్థలము నుండి స్థలమునకు, క్షేత్రము నుండి క్షేత్రమునకు తోడ్కొనిపోవుచున్న ట్లామెకు భాసించెను. తమ మనోవాంఛలన్నియు పరిపూర్ణములై తమ జీవితము సార్థకమగు ఘట్టము సమీపమగుచున్నదని యామెకు భాసించెను.

దీనికి సరిగా పూర్వాకాలమున జరిగిన సందర్భమొకటి ఆమె స్మృతికి వచ్చినది. ఆర్యాంబా శివగురువులు తమకు సంతానము లేనప్పుడు భగవంతుడైన వృషాచలేశ్వరునారాధించి జగద్గురువు లగు శ్రీశంకర భగవత్పాదులను పొందలేదా? అట్లే గోకర్ణ క్షేత్రమునందలి శ్రీ మహాబలేశ్వరుని అనుగ్రహమువలన తమ కును పుత్రభాగ్యం కలుగవచ్చునని తోచినది. కొలది దినముల క్రితమే ఉడిపిలో దర్శించిన శ్రీకృష్ణదేవుని దివ్య మూర్తియు మనసులో నిండియుండి కనులయెదుట కనిపింపసాగెను.

శాస్త్రి దంపతులు గోకర్ణ క్షేత్రంలో సముద్రస్నాన మొనర్చిరి. అతిశయభక్తి తాత్పర్యాలతో శ్రీ మహాబలేశ్వరునారాధించిరి. ఎల్లప్పుడు పుత్రభిక్షనే కోరుచున్న లక్ష్మమ్మకు ఆమె శ్రద్ధా విశ్వాస ముల వల్ల శ్రీ మహాబలేశ్వరుని దివ్యకరుణామూర్తి అభయ వరప్రదాన మొనర్చినట్లు భాసించెను. ఆమె అత్యంత సంభ్రమ సంతోషములతో స్వామిని సేవించెను. ఆనందపరవశ అయ్యెను. భగవంతుడు భక్తాభీష్టదాయక బిరుదాంకితుడు గదా!

ప్రారంభమునుండియు ధర్మపత్ని చర్యలను గమనించు చున్న శాస్త్రిగారు గోకర్ణ క్షేత్రములో నామె సంతోష పరాకాష్ఠ నందుకొనుట చూచి ఇక శృంగేరికి తిరిగి పోవచ్చునేమో యని మనస్సు నందే యనుకొనిరి. వారి కన్నియెడలను వర్ణనాతీతమైన శాంతి తృప్తులు లభించినవి. ఇంద్రియముల కతీతమైన ఈ సుఖమును వారు గ్రహించినను స్థితప్రజ్ఞులవలె సుఖదుఃఖ చింతావ్యసన సంతోషములందు సమానమైన దృష్టి కలవారు వారు. కావుననే దుఃఖ సమయమున వ్యసనపడి క్రుంగిపోక సమాధానపడగలిగిరి. అట్టే సంతోషములందుగూడ - ఇవి వారి విషయమున అత్యంత విరళములయ్యును- ఎక్కువగా పొంగక మనస్సు నహంకార వశ మొనరింపరాదని తెలిసి యున్నవారు. పైగా ఈ తీర్థయాత్రకు పూనుకొనినది దుఃఖమువలనను, బిడ్డల చావువలనను క్రుంగి క్రుంగి శిథిలమనస్కయై క్షీణించుచున్న తమ ధర్మపత్ని కొరకు. ఆమె మనస్సంక్షోభ సంతాపములు నివారితమగుననెడి ఉద్దేశముతో. ఆ లక్ష్యమిప్పుడు సిద్ధించి నట్లు శాస్త్రిగారికి గోచరించినది. ఆ విధమున శాస్త్రిగారాలో చించుచుండగా లక్ష్మమ్మ వచ్చి ''ఇక శృంగేరికి తిరిగి పోదమా'' యని ఉత్సాహముతో నడిగినది.

తాను మనస్సులో ననుకొనుచుండగనే ఆమె వచ్చి ఈ విష యము నడుగుటతో శాస్త్రిగారి కాశ్చర్యానందములు కలిగినవి. తాము సూచింపకుండగనే యామె తనకు తాను ఈ ప్రస్తావన మొనర్చుటకు దైవప్రేరణయే కారణమై యుండునని శాస్త్రిగారు భావించిరి.

(సశేషం)

**- చెఱుకుపల్లి జమదగ్ని శర్మ**

# సచ్చిదానంద సరస్వతీ స్వామి పరమపదం

నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగునాట సనాతనధర్మ పరివ్యాప్తంలో అవిరళ కృషి సల్పుతున్న ధర్మాచార్యులు, తుని తపోవనం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారు బ్రహ్మలీనులయ్యారు. దక్షిణామ్నాయ శృంగేరి శారదాపీఠం జగద్గురువులకు శిష్యులుగా తుని తపోవనాన్ని శృంగేరి అను బంధ మఠంగా, ఆర్షధర్మానికి ఆలవాలంగా వారు నిర్వహిస్తున్న ధార్మిక జాగరణ నిరుపమానం. ఎన్నో ఆలయాలకు ప్రతిష్ఠలు, కుంభాభిషేకాలు, క్రతువులు, ఇతర ధార్మిక కార్యక్రమాలు వీరి కరకమలములచే జరిగాయి.

ఈ ఆధ్యాత్మిక శిఖరం అంతర్ధానమైన వేళ తపోవన ఆశ్రమం తనువంతా నీరైపోయింది. వనమాలి కంటికి కనపడక గోవు, మావి కలత చెందింది. నిండైనా రూపం. శాంత స్వరూపం శివైక్యం పొందిన సందర్భాన దక్షిణ కాశీ క్షేత్రం మూగబోయింది. తాండవ పరివాహక ప్రాంతం కుమ్మరిలోవ తపోవన ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఇటీవల పరమపదించారు. లోక క్షేమానికి సన్యాస జీవితాన్ని ప్రారం భించిన స్వామి ధర్మ, సాంస్కృతిక పరిరక్షణకు జీవిత కాలాన్ని ధారపోశారు. ఆధ్యాత్మిక లోకానికి పున్నమి వెలుగులు నింపారు.



శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ బాల్యం నుంచే ఆధ్యాత్మికత వైపు అడుగులు వేశారు. విజయనగరంలోని దిడ్డి వారి వీధిలో 1967లో రామమూర్తి, జానకమ్మ పుణ్యదంపతులకు జన్మించారు. పండితుడైన తండ్రి దగ్గర బాల్యం లోనే వేద అభ్యాసన వైపు నడిచారు. స్వామి వారి బాల్యం విజయనగరం, విశాఖపట్నంలో సాగింది. తన 16వ ఏట 1983లో శ్రీశ్రీశ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి వద్ద సన్యాస జీవితాన్ని ప్రారంభించారు. ఎంతో నిష్ఠతో, నియమంతో బ్రహ్మ చర్యాన్ని ఆచరించారు. సన్యాస దీక్ష తర్వాత కూడా కుప్పా సుబ్రహ్మణ్య శాస్త్రి దగ్గర శంకర భాష్యాలు చెప్పుకున్నారు. అలాగే గోపాలకృష్ణ శాస్త్రి, దత్తాత్రేయ శర్మల శాస్త్రాధ్యయనం చేశారు. ఎన్నో వేదప్రకరణ గ్రంథాలను అధ్యయనం చేశారు.

తెలంగాణలోని ధర్మపురిలో ఆధ్యాత్మిక కేంద్రాన్ని ప్రారంభించిన స్వామీ ఈ ప్రాంతంలో ధర్మపురి స్వామిగా ప్రసిద్ధి చెందారు. అక్కడ నుంచే పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వర్తించేవారు. 2003లో తాండవ పరివాహక ప్రాంతమైన తుని సమీపం లోని కుమ్మరి లోవలో శృంగేరి పీఠానికి అంతర్భాగంగా తపోవన ఆశ్రమాన్ని స్థాపించారు. ఆనాటి నుంచి నేటి వరకు తపోవన ఆశ్రమం ఓ ధార్మిక కోటగా దినదినాభివృద్ధి చెందుతూ ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లుతోంది.



తపోవన ఆశ్రమం ఆధ్యాత్మిక వనంగా, గో సంరక్షణ క్షేత్రంగా, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ వేదికగా నిండు పున్నమి వెలుగులను విరజిమ్ముతూ వర్ధిల్లుతోంది. ఈ ఆశ్రమ ప్రాంగణంలో వందలాది గోవుల రక్షణ జరుగుతోంది. గోవులను బిడ్డలుగా చూసుకునే స్వామీజీ వాటిని ఎంతో ప్రేమతో సాకేవారు. తపోవన ఆశ్రమంలో ఉన్న పలు దేవతామూర్తుల ఆలయాల్లో నిత్య కైంకర్యాలు ఎంతో వైభవంగా జరిగేవి. పుణ్య తిథులు, పవిత్ర రోజుల్లో ఆశ్రమం ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పులకించేది. మహాశివరాత్రి రోజున స్వామీజీ నేతృత్వంలో జరిగే వివిధ కార్యక్రమాలు, జాగరణ కాలం ఎంతో ప్రత్యేకమైనది.

### అమ్మ మీద అమితమైన ప్రేమ

స్వామీజీకి తన తల్లి జానకమ్మపై అమితమైన ప్రేమ. ఆమె వృద్ధాప్య దశలో స్వామీజీ వద్దకు వచ్చినప్పటి నుంచి ఆమె తుది శ్వాస విడిచే వరకు స్వామీజీ ఎంతో ప్రేమగా చూసుకున్నారు. గత ఏడాది ఆమె కన్నుమూశారు.

అశేషమైన సామాన్య భక్తులతో పాటు, పలువురు ప్రముఖులు స్వామీజీకి అనుంగ భక్తులుగా ఉన్నారు. తెలంగాణలోని మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు స్వామీజీ భక్తులు. వీరంతా పలుమార్లు తపోవన ఆశ్రమానికి వచ్చి స్వామీజీ ఆశీస్సులు తీసుకునేవారు. అలాగే పలువురు ఐఏఎస్‌లు, వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులు స్వామీజీ సేవలో తరించేవారు. సచ్చిదానంద సరస్వతి స్వామీజీ పరమపదించడంతో ఆయన భక్త సమూహం శోకసంద్రంలో మునిగిపోయింది. ■

# శ్రీమద్దేవీభాగవతం

## నవమ స్కందం



(గత సంచిక తరువాయి)

శివభగవంతుడు మంగళస్వరూపుడు. సకల శుభాలకు అధిష్ఠానదేవత. ఆయన వల్లనే శుభాలు కలుగుతాయి, అని పండితులు పలుకుతుంటారు.

విష్ణువు ఇలా అంటుండగా చేతిలో శూలం ధరించి, నంది మీద కూర్చుని, ఎఱ్ఱని తామరపూల వంటి కళ్ళతో, శంకరుడు అక్కడకు వచ్చాడు. విష్ణువును చూడడంతోనే వాహనం దిగి, శిరస్సు వంచి పరాత్పరుడైన లక్ష్మీవల్లభునకు నమస్కరించాడు. ఆ సమయంలో విష్ణువు రత్నసింహాసనంపై కూర్చుని ఉన్నాడు. రత్నాలంకారభూషితుడు, కిరీటధారి, కుండలాలు ధరించిన వాడు, చక్రహస్తుడు, వనమాలి, నీలమేఘదేహుడు, సుందరుడు, చతుర్భుజుడు అయిన విష్ణువును శివుడు చూచాడు.


లక్ష్మి ఆయనకు తాంబూలం అందిస్తున్నది. విద్యాధర స్త్రీలు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఉంటే చూసి, విని మంద హాసం చేస్తున్నాడు. తనకు నమస్కరించిన శివునకు శ్రీహరి కూడా నమస్కరించాడు. భయపడుతూనే బ్రహ్మ, సూర్యుడు శివునకు నమస్కరించారు. శివుని ఉన్నతాసనంపై కూర్చో పెట్టాడు శ్రీహరి. విష్ణుపార్శ్వచరులు ఆయనకు చామరాలు వీచారు. అనంతరం విష్ణువు శివునితో ఇలా అన్నాడు - శంకరా! నీ కోపకారణమేమిటి? నీ రాకకు కారణమేమిటి?

మహాదేవుడు విష్ణువుతో ఇలా పలికాడు- సూర్యుడు, నా పరమ భక్తుడు, వాత్సల్యంతో నేను చూచే నా వృషధ్వజుని శపించాడు. అందుకే నాకీ క్రోధం. నిన్ను సూర్యుడు శరణు వేడాడు.

**శ్లో॥ త్వయి యే శరణాపన్నా ధ్యానేన వచసాపినా**
**నిరాపదో విశంకాస్తే జరామృత్యుశ్చ తైర్జితః ॥**

(శ్రీ.దే.భా. స్కం.9. అ.15. శ్లో.43)

ధ్యానంతో కాని, వాక్కుతో కాని నిన్ను శరణుకోరిన ఆపన్నులు, ఆపదల నుండి విముక్తులవుతారు. నిన్ను తలచినవారు ఏ శంకలూ పొందరు. ముసలితనం, చావుల నుండి విముక్తులవుతారు. సూర్యుని శాపం వల్ల సంపదలకు దూరమైన వృషధ్వజుని భవిష్యత్తును సరిజేయగోరుతున్నాను. అప్పుడు విష్ణువు ఇలా అన్నాడు - వైకుంఠంలో అర్ధ ఘటిక కాలం గడచింది. ఈ సమయంలో భూలోకంలో 21 యుగాలు గడచాయి. ఈ సమయంలో కాల ప్రభావం వల్ల వృషధ్వజుడు మరణించాడు. అతని పుత్రుడు రథధ్వజుడు కూడా మరణించాడు. రథధ్వజపుత్రులు ధర్మధ్వజ కుశధ్వజులు. సూర్యశాపం వలన వీరు కూడా సంపదలు లేక లక్ష్మిని ఆరాధిస్తున్నారు. ఆ ఇరువురి ప్రార్థనకు సంతోషించి తన అంశతో లక్ష్మి వారింట జన్మిస్తుంది. వారికి తిరిగి సంపదలు లభిస్తాయి. నీ భక్తుడు మరణించాడు కనుక నీవు క్రోధం విడచి తిరిగి వెళ్ళు. అందరూ ఈ మాటలు విని అక్కడ నుండి నిష్క్రమించారు.



డా॥ వద్దిపర్తి పద్మాకర్

నారాయణుడు తిరిగి నారదునకు కథను వినిపిస్తూ ఇలా అన్నాడు - ధర్మధ్వజుడు కుశధ్వజుడు వృషధ్వజుని మనుమలు. వారు చాలాకాలం మహాలక్ష్మిని ఉపాసించి సంపదలు పొందారు. కుశధ్వజుని భార్య పేరు మాలావతి. లక్ష్మీదేవి అంశతో ఆమెకు ఒక కూతురు పుట్టింది.

**శ్లో॥ కృత్వా వేదధ్వని స్పష్టమ్, ఉతస్థౌ సూతికా గృహాత్**
**వేదధ్వనిం సా చకార జాత మాత్రేణ కన్యకా,**
**తస్మాత్తాం చ వేదవతీం, ప్రవదంతి మనీషిణః ॥**

(శ్రీ.దే.భా. స్కం.9. అ.16. శ్లో.4,5)

ఆమె పుట్టీపుట్టడంతోనే స్పష్టంగా వేదాలను ఉచ్చరించింది. అందువలన జ్ఞానులు ఆమెకు వేదవతి అని పేరు పెట్టారు. ఆమెకు స్నానం అయ్యీ అవగానే, వైరాగ్యం ఉదయించింది. తపస్సునకు అడవికి వెళ్ళిపోయింది. పుష్కరక్షేత్రంలో ఒక మన్వంతరకాలం ఘోరతపస్సు నారాయణుని కొఱకు చేసింది. అంత తపస్సు చేసినా ఆమె శరీరం నవయౌవనంతో, ఏమాత్రం కృశించకుండా శోభించసాగింది. అప్పుడాకాశవాణి ఆమెతో ఇలా అంది- భవిష్యజ్జన్మలో శ్రీహరిని భర్తగా పొందుతావు. ఆ మాటలు విన్న వేదవతి సంతోషించి, అక్కడ నుండి గంధ మాదనపర్వతానికి వెళ్ళి మరలా తపస్సు చేయసాగింది. ఆ సమయంలో నివారించశక్యం కాని బలం కలిగిన రావణుడు ఆమెను చూచి దగ్గఱకు వెళ్ళాడు. అతిథిని గౌరవించాలనే సంస్కారం కల ఆమె అతనిని అర్ఘ్యపాద్యాదులతో గారవించింది. ఆమె సుందరి. ఆమెను చూడగానే కాముకుడయిపోయి రావణుడు, తన చేతులతో ఆమెను పట్టుకొని కౌగలించుకోబోయాడు. వేదవతి తన తపశ్శక్తితో అతనిని కదలకుండా చేసింది. వాడు ఆమెను రక్షించమని ప్రార్థించగా, వాడిని తిరిగి చేష్టితుని చేసింది. అతనితో ఇలా అన్నది - నన్ను నీ చేతితో పట్టుకొని లాగావు. కనుక నా తపస్సు వల్ల, నేను నీ ఇంట అడుగు పెట్టడం వల్ల నీవు, నీ బంధువులు నశిస్తారు. ఇలా పలికి యోగశక్తితో శరీరం విడిచిపెట్టింది.

రావణుడామెను గంగలో నిమజ్జనం చేసి వెళ్ళిపోయాడు. ఆమె ఎంత పని చేసింది? ఎంత అద్భుతం జరిగింది? అని వాడు అనుకొన్నాడు. అనంతరం ఆ వేదవతి జనకునకు సీతా నామంతో పుత్రికయై రావణుని మరణానికి కారకురాలయ్యింది. ఆమె మహాతపస్విని. పూర్వజన్మలో గొప్ప తపస్సు చేసింది. శ్రీమహావిష్ణువును భర్తగా పొందగలిగింది. రామునితో ఆ సుందరి చిరకాలం సుఖంగా జీవించింది. పూర్వజన్మ గుర్తుండడం వలన పూర్వకష్టములు మరవగలిగింది. శ్రీరాముడు గుణవంతుడు. రసికుడు, శాంతుడు, ఉత్తముడు. ఆయనను భర్తగా పొంది అనుకొన్నవన్నీ పొందగలిగింది.

దాటరాని కాల ప్రభావంతో రాముడు పితృవాక్య పరిపాలనకై అరణ్యాలకు వెళ్ళాడు. (సశేషం)




# శ్రీ సాందీపని గురుకుల సేవాట్రస్ట్

Founded By:Maharanyam Sri Sri MuraliDhara Swamiji (Chennai)



Sri Hari

మన సనాతన ధర్మంలో మన జీవన ఆధారం వేదం, వేదం మన హిందూ ధర్మానికి భారతదేశానికి హృదయం వంటిది. ఎటువంటి సౌకర్యాలు లేని ప్రాచీన కాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని మహత్ములు,ఋషులు చాలా కష్టపడి వేదాన్ని సంరక్షించి ఇప్పుడు మన తరానికి అందించారు. వాళ్ళు అందించిన వేదాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది.

హైదరాబాద్ నగరంలో ECIL సాకేత్, కాప్రా నందు శ్రీ ప్రేమిక వేదాశ్రమం అను పేరుతో శ్రీ కృష్ణ యజుర్వేద పాఠశాల నిర్వహింపబడుతున్నది, కావున ఆస్తిక జనులందరూ ఈ వేద పాఠశాలకు ధన, వస్తు రూపేణ సహాయ సహకారములు అందించి ఆ వేదమాత యొక్క అనుగ్రహమునకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము.

ఈ వేద పాఠశాల యందు బ్రాహ్మణ సమారాధన తమ తమ గోత్ర నామములతో చేయించుకున్న వారికి ప్రసాదముగా కుంకుమ, మంత్రాక్షతలు తగు రసీదు పంపడం జరుగుతుంది.

ఆ వేదమాత యొక్క అనుగ్రహం అందరికీ లభించుగాక

Donation Type:One Day Samaradhana-Rs.5000/- One Vidhyarthi Expenses/Month-Rs.8000/- One Day Patasala Expenses-Rs.14000/-
Donations can be made by cheques favoring '' SRI SANDEEPANI GURUKULA SEVA TRUST (A.P.)"
donation can be made by online fund transfer : IFSC Code : **SBINOO12739**
Account Number : **34134951509** Name : SRI SANDEEPANI GURUKULA SEVA TRUST (A.P.),
Branch : SAKETH (HYDERABAD) UPI:ssgsthyd@icici

**Donations are eligible for exemption U/S 80G of Income - Tax Act**

**Admin & Patasala Address : Door no.1-1-31/399A, Lane - 26,Phase-1 Saket nagar,Saket, Kapra, Hyderabad-62. cell:9440875114 - 8667000419**

# అన్వేషణ

## ఆశీర్వచనములు

(గత సంచిక తరువాయి)

చైతన్యం అనంతం కాబట్టి నూటికి నూరు పాళ్ళు సరిపోయే ఉదాహరణలు ఉండవు కానీ, విషయాన్ని ధృవీకరించేవి చాలా ఉన్నాయి. ఉదాహరణలే కాకుండా గుర్తుపెట్టుకోవలిసినవి చాలా ఉన్నాయి... అన్నాడు ఆల్బర్ట్.

"నీ మనసులో నిలిచి పోయినవి ఎమన్నా ఉంటె చెప్పవచ్చు కదా? "అడిగింది విమల.

"కొన్ని నాకు గుర్తు ఉండి పోయినవిచెబుతాను.

1. శరీరాన్ని పక్కన పెట్టేసి విశ్రాంతిగా కూర్చోగలిగితే , ఇప్పుడే ఈ క్షణమే, అన్ని బంధాలనుంచీ ముక్తుడవై సుఖంగా జీవించ వచ్చు. అంటే 'నేను' కు శరీరానికి అసలు సంబంధం లేదని, అంటే ఎప్పుడూ అది శరీరానికి బద్ధమై లేదని గుర్తించడం.

2. ధర్మం, అధర్మం, సుఖం దుఃఖం అనేవి ఆలోచనలు తప్ప ఏవీ కావు. నేను కర్తనూ, కాదు భోక్తనూ కాదు అనుకుంటే ఎప్పుడూ ముక్తుడవె.

3. ఏది చేసినా నేను చేశానని అనుకునేవాడు పెద్ద విష సర్పం చేత కుట్టించుకున్నవాడవుతాడు. నేను కర్తను కాదు అనేవిశ్వా సామృతాన్ని త్రాగినవాడు ఎప్పుడూ సుఖంగాఉంటాడు.

4. నేను ముక్తుడను అని దృఢంగా భావించేవాడు ముక్తుడవుతాడు. నేను దేహానికి బద్ధుడను. అనుకునేవాడు బద్ధుడవు గానే ఉండి పోతాడు. అంటే, 'నేను' అనే జ్ఞానం వేరు శరీరం వేరు, ఆ జ్ఞానం శరీరానికి పరిమితం కాదు అని తెలుసుకున్న తరువాత అది దృఢంగా నమ్మాలి. అదే ఆలోచనలో ఉండాలి. నువ్వు ఎంత తీవ్రం గా ఏది ఆలోచిస్తావో అది అయిపోతావు. మేధో పూర్వక అవగాహన నుంచి, అనుభవ పూర్వక అవగాహన కలగడానికి ఇది చాలా సహాయ పడుతుంది.

5. ఆలోచనలు నిరోధించి సమాధి కోసంప్రయత్నం లాంటి కర్మలేమీ నువ్వు చేయ నక్కర లేదు. నీ శరీరంతో సంబంధం లేని శుద్ధ జ్ఞానానివని గుర్తించి అనుభవించడమే. నిన్నునువ్వు గుర్తించడానికి ఏకర్మాఅవసరంలేదు.

6. ఆకారంతో ఏది ఉన్నా అది అబద్ధం. నిరాకార మయిన జ్ఞానం నిశ్చలం, అనంతం. ఇది నువ్వు గ్రహిస్తే మళ్లీ పుట్టడం అనేదిఉండదు.

"ఆకారం ఉన్నవి వాస్తవం కాదు అన్నది వివరిస్తావా?" అడిగింది విమల.

"నువ్వు శరీరంతో ఒక ఆకారంలో ఉన్నావు. ఇప్పుడు మనం ఏమి చేస్తున్నాము? ఈ ఆకారంతో ఉన్న శరీరం కాదు దీని స్వరూపం ఏమిటి అని కదా మనం విచారణ చేస్తున్నాము. స్థూల శరీరం భూమి అనుకుంటే, శరీరంలో అనేక భాగాలు, నీరు అగ్ని, వాయువు , ఆకాశాల సమ్మేళనం తప్ప వేరు కాదు అని వెనక్కి నెట్టి, దేనికి అవన్నీ తెలుస్తున్నాయో అదే మన స్వరూపమని కదా మన అవగాహన. అదే విశ్లేషణ ప్రపంచంలో ఆకారంతో ఉన్నదేనినయినా విశ్లేషిస్తే స్వరూపం గుర్తించవచ్చు" వివరించాడు ఆల్బర్ట్.

"అదెలాగా? వివరించు" అడిగింది విమల.

"అక్కడ ఒక పడవ కనపడుతోందికాదు కదా? దాని స్వరూపం ఏమిటి? అడిగాడు ఆల్బర్ట్.

"దాని స్వరూపం చక్క కదా?" విమల.

"అక్కడ ఆగకూడదు. చక్క స్వరూపం చెట్టు, చెట్టుస్వరూపం భూమి, భూమిస్వరూపం నీరు, దాని స్వరూపం అగ్ని, అగ్ని స్వరూపం వాయువు, వాయువు స్వరూపం ఆకాశం. ఆకాశం ఎవరికి తెలుస్తోంది? జ్ఞానానికేకదా? అంటే ఏ వస్తువు స్వరూప మయినా జ్ఞానం తప్ప వేరు కాదు"

"అర్థం అయింది. సరే మిగతా విషయాలు చెప్పు" అంది విమల.

ఆల్బర్ట్ మళ్ళీ కొనసాగించాడు.

7. అద్దంలో నీ శరీరాన్ని చూస్తున్నప్పుడు, శరీరం కనిపించని భాగంలోనూ, శరీరం కనిపించే భాగంలోనూ అద్దం ఎలా వ్యాపించి అదో, పరమాత్మ నీ పైనా కిందా చుట్టూతా, నీ శరీరమంతటా వ్యాపించే ఉంది. విమలా ఇది బాగా అర్థం చేసుకో, జ్ఞానాన్ని అనుభవంలోకి తెచ్చుకోవడానికి బాగాఉపయోగపడుతుంది.

8. పైన చెప్పిన లాంటిదే ఇంకొకటి. కుండకి బయట లోపల, మొత్తం అంతటా ఆకాశం ఎలా వ్యాపించి ఉందో, పంచభూతాలతో తయారయిన ప్రపంచం అంతా బ్రహ్మం ఆలా వ్యాపించిఉంది. బ్రహ్మం అనగానే నీకు అనంత మయిన సత్, చిత్ మనసుకురావాలి.

9. సముద్రంలోని కెరటాలు, బుడగలు, నురుగు అంతా నీరు తప్ప ఎలా వేరు కాదో, ప్రపంచంలో అనేక రూపాలతో ఉన్నవన్నీ పరమాత్మ ( సత్ చిత్ )తప్ప వేరు కాదు.

10. ప్రపంచంలో ఉన్న అన్ని వస్తువులనీ , శరీరాలనీ వాటిని స్పృశించకుండానే మోస్తున్నాను.

11. సముద్రంలో లేచిన బుడగ ఎలా నీరు తప్ప వేరుకాదో, వివిధ నామరూపాలతో ఉన్నప్రపంచం నాలోంచే లేచిన, నాకంటే వేరు కాని శుద్ధ చైతన్యమే.

12. ప్రపంచంలో ఫలానా వస్తువు కావాలని కానీ, గ్రహించాలని కానీ అనిపించినా, అలాగే ఫలానాది లేకపోవడంవలన


దుఃఖం గానీ , కోపం గానీ వస్తే , నువ్వు ఇంకా బద్ధుడవె.

13. అలా కావాలనుకోవడం గానీ, గ్రహించాలనుకోవడం గానీ లేకపోయినా, అవి లేకపోతే దుఃఖం గానీ, కోపంగానీ రాకపోయినా, నువ్వుముక్తుడవె.

14. అన్ని చరాచర భూతాలు నాలోనే ఉన్నాయి, అన్నిచరాచరభూతాలలో నూ నేనువ్యాపించి ఉన్నాను.

15. ఆకారంతో ఉన్నది ఏదీ సత్యం కాదు. చొక్కా ఆకారంలో ఏర్పరిచిన దారాలని తీసేస్తే, చొక్కా ఎలా లేదో, ఆకారం తో ఉన్న దేనినుంచయినా జ్ఞానం తీసేస్తే ఆ వస్తువు లేదు. ఆకారం గా కనపడటం జ్ఞానం యొక్క శక్తి.

16. ఏ వెలుగులో నీశరీరాన్ని నువ్వు గుర్తిస్తున్నావో (చూడడం కాదు) మొత్తం ప్రపంచం అంతా ఆ వెలుగు తప్ప వేరే ఏమీ కాదు. కటిక చీకటిలో కూడా నీకు తెలుస్తున్నావు అంటే ఆ వెలుగు వల్లే.



17. ఆత్మ అనంతమయిన శుద్ధ చైతన్యం తప్ప వేరు కాదు కాబట్టి , ఆత్మ దర్శనం అంటే ఆత్మని గుర్తించడమే. నీకున్న జ్ఞానం అనం తంగా ఉందని గుర్తించడమే ఆత్మదర్శనం.

18. చేసిన పనికి ఫలితాన్ని ఆనందంగా స్వీకరిస్తాను. చేయని మంచి పని గురించికానీ, చేసిన మంచి పనిగురించి కానీ ఆలోచించను.

పైన చెప్పినవన్నీ, స్వరూపం గుర్తించిన తరువాత, అనుభవ పూర్వకంగా తెలిసే సత్యాలు. ఇవి అన్నీ అష్టావక్ర గీత లోవి. అంతే కాకుండా అనుభవం లేకుండా వివరించినవి కావు. ఒకటి గమనించావా. మన శరణాగతి సిద్ధాంతంలో (ఆక్సెప్టెన్స్ థియరీ), చేసేది మనం కాదు, అంతా భగవంతుడు నిర్ణయించినట్టు జరుగుతుంది అని నమ్మి , ఏ ఫలితాలయినా స్వీకరించడమే అని అనుకున్నాము. అంటే అక్కడ, భగవంతుడు ఒకడు ఉన్నాడని నమ్మకం, వ్యక్తి అనేవాడు వేరే లేడన్నది కీలకం. ఇక్కడ సాధకుడికి పెద్దపని లేదు, సిద్ధాంతాన్నినమ్మితే చాలు.

కానీ అద్వయితంలో, నమ్మకం లేదు. అంతా వ్యక్తిగత విచారణ చేసి ధృవీకరించుకోవడమే. కానీ ఇక్కడ కూడా వ్యక్తి లేడు, వ్యవహార ప్రపంచం లో ఏది జరిగినా, సత్ శక్తి ప్రేరణ వల్ల ఆలోచనల ద్వారా జరుగుతుంది. ఆలోచనలకి, జ్ఞానానికి తేడా లేదని గుర్తించడం ముఖ్యం. అలా ఎప్పుడయితే గుర్తించాడో ఉన్నది అంతా అనంత మయిన జ్ఞానం తప్ప వేరే ఏదీ లేదని గుర్తించడం జరుగుతుంది. "భక్తి లోనే ఉంటాడా? లేదా అద్వయితనానికి ఎదుగుతాడా అన్నవిషయం లోకూడా సాధకుడి నిర్ణయం లేదు కదా?" అంది విమల.

"సరిగ్గా గ్రహించావు" అన్నాడు. నవ్వుతూ ఆల్బర్ట్.

ప్రయాణం పెట్టుకున్న రోజు ప్రొద్దుట కాళేశ్వరం ఊళ్లోకి వెళ్లి ఇద్దరూ బట్టలు కొన్నారు. స్వామి ని కలవడానికి వెళ్లి సుమతి గారికి, స్వామికి, కృష్ణయ్య గారికి బట్టలు పెట్టి నమస్కరించారు. సడన్ గా ఆల్బర్ట్ స్వామికి సాష్టాంగ నమస్కారం చేస్తే, ఆశ్చర్య పోయి తాను కూడా చేసింది.

"ఇక్కడికి వచ్చి విజయవంతంగా పూర్తి చేసుకున్న కొద్ది మందిలో నువ్వు ఒకడివి" అన్నారు. స్వామి, తమ ఆనందాన్ని మాటలలో వ్యక్త పరుస్తూ.

గెస్ట్ హౌస్‌కి తిరిగి వస్తున్నప్పుడు అడిగింది విమల "అదేమిటి? హఠాత్తుగా సాష్టాంగ నమస్కారం చేశావు?"

"అది అలా జరిగిపోయింది అంతే. ముందు సంకల్పం ఏమీ లేదు" అన్నాడు నవ్వుతూ ఆల్బర్ట్.

ఆ మధ్యాహ్నం బయలుదేరి రాత్రికి బెంగళూరు తిరిగివచ్చారు. వచ్చిన మరునాడే, కళ్యాణ్ దేవ్ సలహా మేరకు , ప్రేమ్ స్వరూప్ ఇంటర్వ్యూ రూమ్ లో కూర్చున్నారు.

ప్రేమ్ స్వరూప్, స్టేడియం హాలు నుంచి వచ్చి, మిగతా భక్తులతో మాట్లాడి, వీళిద్దరినీ దగ్గరికి పిలిచారు. ముందు విమలని అడిగారు " నీ ప్రశ్నలన్నిటికీ జవాబులు లభించాయా?" అన్నారు. నవ్వుతూ.

"లభించాయి స్వామి. కానీ మేధో పూర్వకంగానే . అనుభవం కోసం వేచి ఉన్నాను" అంది నవ్వుతూ.

"నీ మరణం మీద ప్రశ్నలకి జవాబులు వచ్చాయా? అన్నారు ఆల్బర్ట్ కేసి చూస్తూ. "మీరే అన్నారు కదా స్వామి, పుట్టుక గురించి తెలుసుకోకుండా, మరణం గురించి ఎలా తెలుస్తుందని?"

"రెండూ లేవని గుర్తించావన్నమాట" అన్నారు స్వామి.

ఆల్బర్ట్ స్వామికి నమస్కరించి ఊరుకున్నాడు.

"మరి మీ డాడీ ఎక్కడ ఉన్నాడని తెలుసుకోవాలని కూడా అనుకున్నావు కదా? మీ డాడీ నీకు రాసిన ఉత్తరం నీ దగ్గర ఉందికదా? అది తీసి చదువు" అన్నారు నవ్వుతూ.

ఆల్బర్ట్ కొద్దిగా ఆశ్చర్యపోయి, సెల్‌లో సేవ్ చేసుకున్న ఉత్తరం తీసి చదవడం మొదలు పెట్టాడు. "చివరగా ఒక ముఖ్య విషయం అని రాశాడు కదా? అక్కడినుంచి చదువు" అన్నారు స్వామి.

(సశేషం)

**- పోడూరి వెంకటరమణ శర్మ**

(గత సంచిక తరువాయి)

దాన్నే ఇంకా స్పష్టంగా వివరిస్తూ "కర్మాణి ప్రవిభక్తాని స్వభావ ప్రభవైర్గుణైః (18-41) మనుషుల గుణాల్ని / స్వభావాన్ని బట్టే వారి కర్మలు (చేయాల్సిన పనులు) నిర్ణయించబడ్డాయి అని చెప్పాడు.

ఇక్కడ గుణం అనేది ఒక సాంకేతిక పదం. భారతీయ దర్శనాల్లో ఒకటైన సాంఖ్యదర్శనం మానవ స్వభావాన్ని చక్కగా విశ్లేషించింది. ప్రకృతిలో మూడు గుణాలు ఉన్నాయి - సత్వము, రజస్సు, తమస్సు. ఈ గుణాలు ప్రకృతిలోని అన్ని పదార్థాల్లోనూ అన్ని ప్రాణుల్లోనూ వేరువేరు నిష్పత్తుల్లో కలిసి ఉంటాయి. ఒకరిలో 90 శాతం సత్వముంటే మరొకరిలో 10 శాతమే ఉండ వచ్చు. అలాగే రజస్సు తమస్సు కూడా. సత్వగుణం అధికంగా ఉన్న వాణ్ణి బ్రాహ్మణుడు అన్నారు. రజస్సు ఎక్కువ ఉంటే క్షత్రియుడని లేదా వైశ్యుడని చెప్పారు. తమస్సు ప్రధానంగా ఉంటే శూద్రుడన్నారు. ఈ నాలుగు వర్ణాలు తప్ప ఐదవ వర్ణం లేదు అని మనుస్మృతి స్పష్టంగా చెపుతుంది (10-4). ఈ ఊహించగలం. ఈ శ్లోకాల్నిబట్టి వ్యాసమహర్షి గుణాన్ని బట్టి వర్ణాన్ని నిర్ణయించాలని చెప్పినట్లు తెలుస్తోంది.

నేటి మనస్తత్వవేత్తలు Personality Types అని ఎలా విభాగం చేస్తున్నారో Aptitude Test నిర్వహించి మనిషి అభిరుచిని శక్తిని గమనించి ఉద్యోగాన్ని నిర్ణయిస్తున్నారో దాదాపు అలాంటి విధానమే ఆరోజుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. సమాజం ప్రారంభదశలో ఇలా ఒక వ్యక్తి గుణాన్ని పరిశీలించి అతన్ని ఒక వర్ణానికి కేటాయించేవారని మనుస్మృతిలోని ఈ క్రింది శ్లోకం ద్వారా ఊహించవచ్చు.



**ఆచార్య స్త్వస్య యాం జాతిం విధివద్ వేదపారగః ।**

**ఉత్పాదయతి సావిత్ర్యా సా సత్యా సా-జరామరా ॥**

మను. 2-148

వేదపారంగతుడైన ఆచార్యుడు ఒక బాలుడిని గాయత్రిచే శాస్త్ర ప్రకారం ఏ జన్మను ఇస్తున్నాడో అదే అతనికి సరైనవర్ణం అని ఈ శ్లోకం అర్థం.

# ఆర్ష ధర్మంపై అన్యుల విషం

## భరతజాతిని మేల్కొల్పే 'అరవిందుని' కలం

సిద్ధాంతాన్ని వేదాంత శాస్త్రం అంగీకరించింది, వ్యాసమహర్షి దీన్నే భగవద్గీతలో రాశాడు.

భగవద్గీతలోని పై శ్లోకాలకు ప్రాచీనమైన నీలకంఠ వాఖ్యానం విస్తృతంగా ఉంది. అందులో మహాభారతంలో మిగతా సందర్భాల్లో ఉన్న శ్లోకాలను ఆయన ఉదాహరించాడు. ముఖ్యంగా నహుష ప్రశ్నలు అనే ఘట్టం నుండి శ్లోకాల్ని ఉదాహరించాడు. ఫలానా గుణాలు ఉన్నప్పుడే ఒకవ్యక్తి బ్రాహ్మణుడు అలాంటి గుణాలు లేనప్పుడు అతన్ని మరొక వర్ణంలో ఉంచాలి. అలాగే శూద్రుడిగా పుట్టిన వ్యక్తిలో బ్రాహ్మణ గుణాలుంటే అతన్ని బ్రాహ్మణుడిగా చూడాలి అని చాలా స్పష్టంగా వివరించాడు (వనపర్వం, అధ్యా.180, శ్లో. 25,26). చివరగా ధర్మరాజు ఇలా అంటాడు -

**జాతిరత్ర మహాసర్ప మనుష్యత్వే మహామతే ।**

**సంకరాత్ సర్వవర్ణానాం దుష్పరీక్ష్యేతి మే మతిః ॥**

(వనపర్వ 180-31)

బుద్ధిమంతుడా! మనుష్యులలో అన్నివర్ణాలమధ్య జరిగిన సాంకర్యంవల్ల జాతిని నిర్ధారించడం కష్టమని నా అభిప్రాయం అని అర్థం. కొన్నివేల సంవత్సరాల క్రితమే వ్యాసుడు ఇలా అన్నాడంటే ఈనాటికి ఎంత సాంకర్యం జరిగి ఉంటుందో

ఏ సమాజానికైనా పై నాలుగు వర్ణాల అవసరమూ ఉంది. అందువల్ల ఆచార్యుడు 7, 8 వయస్సుగల బాలురిని పరిశీలించి వారి వర్ణాన్ని బహుశా నిర్దేశించి ఉండవచ్చు. సమాజం అతిచిన్న సంఖ్యలో ఉన్నప్పుడు గ్రామీణ వాతావరణంలో అది బహుశా సాధ్యమైంది. సమాజం పెరిగే కొద్దీ ఇలా పరీక్షించడం వీలు కాదు. కావున రానురాను ఏ వర్ణంలో పుట్టిన వారిని ఆ వర్ణం లోనే ఉంచే విధానం వచ్చిందని ఊహించవచ్చు. ఒక కుటుంబ వాతావరణంలో పెరిగిన బాలుడు తల్లిదండ్రుల గుణాల్ని అలవరచుకోవడం కూడా ఇందుకు తోడ్పడి ఉండవచ్చు. ఋషి కులంలో పెరిగినబాలుడు సహజంగా కొన్ని సాత్విక గుణాలతో పెరుగుతాడు. క్షత్రియ కులంలో పుట్టిన బాలుడు కత్తుల్ని, బాణాల్ని చూస్తూ ఆడుకోవడం వల్ల రజోగుణాన్ని అలవరచు కుంటాడు. ఆ విధంగా Heridity మరియు Environment అనే రెంటిని ఈ రోజుల్లో అంగీకరిస్తున్నట్లు ఆ కాలంలో కూడా అంగీకరించి ఉండవచ్చు. అయినా వర్ణానికి అతీతంగా ఎన్నో ఉదాహరణల్ని చూడగలం. శూద్రవంశంలోని ఋషులు అనేకులు. బ్రాహ్మణ వంశంలో పతితులైన వారి ఉదాహరణలు

కూడా అనేకాలు ఇతిహాసాల్లోనూ చరిత్రల్లోనూ చూడగలం.

**నేటి శూద్రులు ఒకప్పటి ద్విజులు**

వేదాల్ని నేర్చుకునే అధికారం ఎవరికుంది అన్న విషయంపైనే హెచ్చుతగ్గుల చర్చ అంతా. ద్విజులందరికీ వేదాల్ని చదివే అధికారం ఉందన్నారు. ఈ ద్విజులు ఎవరు? వర్ణ వ్యవస్థలో చెప్పబడిన నాల్గు వర్ణాలలో మొదటి మూడు, అంటే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య అనే మూడింటిని ద్విజులున్నారు. ద్విజ అంటే రెండుసార్లు జన్మను పొందినవాడని అర్థం. తల్లి గర్భం నుండి పుట్టడం మొదటి జన్మ, ఒక గురువు గాయత్రి ఉపదేశం చేసి యజ్ఞోపవీతాన్ని వేయడం రెండవ జన్మ. ప్రతివ్యక్తి జన్మతో శూద్రుడని ఉపనయనం అనే కర్మ వల్ల ద్విజుడౌతాడని అని బ్రహ్మజ్ఞానం తెలుసుకున్నప్పుడే బ్రాహ్మణుడౌతాడని చెప్పే ప్రసిద్ధ ప్రాచీన శ్లోకం ఒకటుంది. సమాజ ప్రారంభకాలంలో బహుశా క్షత్రియుల సంఖ్య కూడా ఎక్కువ అవసరమైంది. ఎందుకంటే మరొకవర్గం వారు దాడిచేసినప్పుడు ఆ సమాజాన్ని రక్షించడానికి క్షత్రియులే వెళ్లేవారు.

వైశ్య అనే పదానికి ''కృషిగౌరక్ష్య వాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్'' (18-44) అని భగవద్గీత చెపుతుంది. దీని ప్రకారం వ్యవసాయం చేసేవారూ, పశువుల్ని కాచేవారు, వర్తకం చేసేవారు అందరూ ద్విజులే. సాక్షాత్తు శ్రీకృష్ణుడు యాదవుడు. ఇవాళ మళ్లీ పుడితే కృష్ణయాదవ్ అని ముద్రవేసే రోజులివి. ఈ రోజుల్లో ఆయన బిసి వర్గానికి చెందినవాడు, వేదాధ్యయనం కూడా చేశాడు. కానీ ఆ రోజుల్లో సాందీపని ఋషి వద్ద వేదాల్ని చదువుకున్నాడు. కుచేలుడనే పేద బ్రాహ్మణుడు ఈయన సహాధ్యాయి. సేద్యం చేసేవారు పశువుల్ని కాచేవారు, అన్ని రకాల వ్యాపారాలు చేసేవారు అందరూ ఒకప్పుడు వైశ్యులే, వేదం చదివిన వారే. ప్రస్తుత సమాజంలో కూడా విశ్వబ్రాహ్మణులు (స్వర్ణకారులు), నేతపనివారు జంధ్యాల్ని వేసుకొంటారు. విశ్వబ్రాహ్మణులు కొందరు వేద మంత్రాల్ని కూడా చదువుతుంటారు. వీరందరిని కలుపుకుంటే ఆనాటి సమాజంలో 70-80 శాతం ద్విజులే ఉండేవారని తెలుస్తుంది.

ప్రాచీన సమాజంలో శూద్రులు అంటే కేవలం పరిచర్య చేసేవారు మాత్రమే. ప్రతి వర్గంలోనూ వారివారి వర్గానికి సంబంధించిన పనుల్ని చేయడానికి నియోగించబడినవారు. ఉదాహరణకు బ్రాహ్మణుడి యజ్ఞానికి కట్టెల్ని సమిధల్ని తేవడం ఒకపని. యజ్ఞశాల నిర్మించడం ఒకపని. అలాగే క్షత్రియుడికి అనేక పరిచారకులు, సేనావిభాగం, వర్తకుడికి ధాన్యాన్ని మోసేవారు, బండ్లు తోలేవారు మొదలగు పరిచారకులు.

మరి ఈనాడు 80 శాతానికి పైగా మేము శూద్రులమంటూ భావించేవారు ఎవరు? చరిత్ర దీనికి స్పష్టంగా సమాధానాన్ని చూపిస్తుంది. మన దేశంపై జరిగిన దండయాత్రల సమయంలో చాలామంది ప్రజలు తమ ప్రాణాల్ని కాపాడుకోవడానికై తమ వర్ణాన్ని తెలిపే జంధెం మొదలైనవాటిని తీసివేసారు. జంధెం ఉన్న వారందర్నీ చంపిన ఉదాహరణలు చరిత్రలో అనేకాలు ఉన్నాయి. రక్తంతో తడిపిన జంధ్యాలకుప్పల్ని పాలకుల ఎదుట ఉంచేవారని పైన తెలుసుకున్నాం. తమిళనాడులో జంధెం తిరిగే వారిపై ఈనాటికి తరచుగా దాడులు జరగడాన్ని చూస్తున్నాం. స్వతంత్ర్యభారతంలోనే ఇలా ఉన్నప్పుడు ఆక్రమణల సమయంలో ఎంత తీవ్రంగా ఉండేదో ఊహించవచ్చు.

జంధ్యాల్ని తీసివేసి ప్రాణరక్షణ చేసు కున్నవారందరూ పాత వ్యాపారాల్నే కొన సాగించారు. అంతకుముందు వైశ్యులై సేద్యం, పశుపాలన, వ్యాపారం చేసిన వారు జంధెం లేకుండా అవే పనులు కొనసాగించారు. ఆనాడు క్షత్రియులుగా ఉన్నవారే నేటి భూస్వాములు అగ్రవర్ణాల వారు, తమ్ముతాము శూద్రులమని భావిస్తున్నారు. ఈ విధంగా ఒకనాటి ద్విజుల సంఖ్య ప్రస్తుతం పూర్తిగా మారింది. ఇప్పుడు అగ్రవర్ణాలుగా పిలువబడే అనేకులు ఒకప్పుడు ద్విజులు. ఆచారలోపం వల్ల అనేక క్షత్రియులు శూద్రులయ్యారని మనుస్మృతిలోనే చెప్పబడింది. ఉదాహరణకు మనుస్మృతి ఇలా అంటుంది.

(సశేషం)



# కంచిస్వామి దివ్య చరిత్ర 'గిని - అద్వైత గని'

### మహాస్వామి వారి తెలుగు ఉపన్యాసం

(గత సంచిక తరువాయి)

ఇందులో మహాలక్ష్మి నివాసం చేసింది ముఖ్యమైన స్థానములు, నివసించే స్థానములు, ప్రధానమైన స్థానములు నాలుగు. ఏనుగుయొక్క మస్తకం, ముత్తైదువులయొక్క 'శ్రీమంతం' ఈ శిరస్సు మధ్యలో ఉండే స్థానానికి శ్రీమంతం అని పేరు ముత్తైదువులకు. అది రెండవస్థానం మహాలక్ష్మి నివాసమైన స్థానం. ఆవుకి వెనుకభాగం, ఏనుగుకి ముందుభాగం. ఆవుయొక్క వెనుకటిభాగం, గజమస్తకము, తరువాత తామర పువ్వు 'పద్మం' తామరపువ్వు, బిల్వం ఈ రెండూ కూడా తీగ, చెట్టు. ఆవు ఏనుగు ఇవి రెండూ ప్రాణులు. మనుష్యవర్గంలో ముత్తైదువులయొక్క శ్రీమంతం అనిపేరు. అవి రెండూ ఇవి రెండూ మనుషుల ఉపయోగంలో వస్తాయి. ఆ ఐదు స్థానములలో ఎప్పుడు మహాలక్ష్మి వాసం చేస్తుంది.

అందులో తామరపువ్వులో ముందుపక్క పైపక్క మహాలక్ష్మి యొక్క సాన్నిధ్యం ఉంది. బిల్వంలో మాత్రం వెనకపక్క బిల్వాన్ని ఇట్లా తీసి ఈశ్వరునియొక్క శిరస్సులో వెనకపక్క పడేటట్టుగా అర్చన చేయాల్సింది పూజచేయాల్సింది. బిల్వాన్ని తీసి కప్పపడేట్టు తామపువ్వుని తీసి అట్లనే కప్పి అర్చన చేయాల్సింది. బిల్వంలో వెనకపక్క మహాలక్ష్మి సాన్నిధ్యం. తామర పువ్వులో ముందుపక్క. అదేవిధంగా ఏనుగుకు మస్తకంలో పూజ చేయాల్సింది, ఆవుకు వెనకపక్క పూజచేయాల్సింది. ఈ నాలుగు స్థానములున్నాయి. తరువాత ముత్తైదువు యొక్క 'శ్రీమంతం'.

ముత్తైదువుకు నెత్తిలో కుంకుమ పెట్టుకోవడం పురుషులలో కూడా కుంకుమపెట్టుకునే అలవాటుకూడా ఉండేది. ఈ అయిదు కూడా మహాలక్ష్మి నివాస స్థానం ఎప్పుడు కూడా ఉంటుంది. అక్కడ మహాలక్ష్మిని ధ్యానం చేసేటప్పుడు దాన్ని మనం శుద్ధంగాను గౌరవంగాను సేవిస్తున్నాము. అంతకుమించి లక్ష్మి సాన్నిధ్యం మరొకటిలేదని శాస్త్రం. అటువంటి మహాలక్ష్మి యొక్క స్థానమైన బిల్వాన్ని పరమేశ్వరుడికి అర్చన చేయాల్సింది. పరమేశ్వరుడికి అర్చన చేసినట్లయితే ప్రపంచమంతా కూడా ఐశ్వర్యంతో ఇహతక్కువలేకుండా క్షేమంగా ఉంటుంది. అందుకే "ఏకబిల్వం శివార్పణమ్", "త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం" ఈశ్వరుడికి మూడు కన్నులు. బిల్వంకి కూడా మూడు దళములు.

ఈశ్వరుడికి నమస్కార విధానంగా ఉంటుంది. ఇందులో మూడు జన్మములలో చేసిన పాపములు కూడా విముక్తి వస్తుంది ఈశ్వరునికి బిల్వదళ అర్చన చేసినట్లయితే. ఏదో చెడ్డ పని చేసినట్లయితే దాన్ని పోగొట్టు కోవడానికి మంచిపని ఒకటి చేస్తే గాని చెడ్డ పని పోదు. ఒక బిల్వాన్ని తీసి ఈశ్వరుడికి అర్చన చేసినట్లయితే అటువంటి ఒక పుణ్యానికి మూడు జన్మములలో మనం చేసినటువంటి పాపములన్నీ పోతాయి. ఇది నీతిశాస్త్రం.



తూములూరి
మోహన్ కుమార్

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం
త్రిజన్మ పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణమ్


వేదంలో కూడా బిల్వము యొక్క ప్రశస్తి ఇవన్నీ కూడా విస్తారంగా చెప్పబడింది. వేదంలో శ్రీసూక్తంలో లక్ష్మి నివాసం అనిమాత్రం చెప్పింది. లక్ష్మి అష్టోత్తరంలో బిల్వదళాయ అని చెప్పింది. అది పరమేశ్వరునికి ఎప్పుడు అర్పణ చేయాల్సిందని, ఇప్పుడు దేవాలయంలో కూడా ఎప్పుడు లక్ష్మి దేవాలయం ఉన్న చోటంతా కూడా ఈ బిల్వవృక్షం లేకుండా లేదు. మహాలక్ష్మి ఉత్సవ విగ్రహం తేవలసిన ఉత్సవానికి ఆ బిల్వదళంతో అర్చన చేసి తరువాతనే ఆ ఉత్సవవిగ్రహానికి, లక్ష్మీదేవికి అన్ని క్షేత్రములలో దేవాలయంలో తిరుమలలో కూడా చేస్తూ ఉం టాము. అంచేత ఈశ్వరుడి చిహ్నంలో చేతిలో ఉంచుకోవలసినది బిల్వం పూజచేసినప్పుడు. రుద్రాక్షం, విభూతి ఎప్పుడు కూడా మన కంఠంలోను, నెత్తిమీద లలాటంలోనూ ఉండవలసిందే.

మనమందరము కూడా పరమేశ్వరుని యొక్క సేవకులము మరియు అతని బిడ్డలం. అతను ప్రభువు. అతని 'ప్రజా' అన్నపుడు అతని యొక్క చిహ్నం ధరించడానికి మనం సిగ్గుపడ రాదు. ప్రపంచంలో అందరు కూడా ధరించవలసింది, అది తెలియనివారు ఏదైనా సమస్యగా వారు తలచుకోవచ్చును. అంచేత ఈశ్వరుని యొక్క విభూతిని మనం విడువరాదు. మనం ఎప్పుడు కూడా ఈ విభూతి రుద్రాక్షలు ఎప్పుడు ఉండవలసిందే. ఈ విభూతికి సంస్కృతంలో "భస్మం" అని ఒక పేరు. 'భూతి' అని ఒక పేరు. భూతి, భతిక భస్మీని. 'భతిక' అంటారు సంస్కృతంలో. పరమేశ్వరుడే విభూతి. అది మన వ్యాసులు చేసినపురాణంలో పరమేశ్వరుడే "మహావిభూతి" అని అభివర్ణించారు.

### పరబ్రహ్మతత్వం

కంచి కామకోటి పీఠాన్ని అధివసించినటువంటి అరవై

ఎనిమిదవ పీఠాధిపతులైన చన్ద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారి వైభవాన్ని ఉటంకిస్తూ పెద్దలు ఒక విషయాన్ని మనవిచేస్తూ ఉంటారు. వారు... ''ప్రజ్ఞా, బ్రహ్మపదజ్ఞా, యస్య రసజ్ఞత, తాత్వికర్థజ్ఞా, చిత్తం, దేవ్యాయత్తం, వందే తం చన్ద్రశేఖరేంద్ర యతీమ్'' అంటారు. ఇంద్రసరస్వతి అనేటటువంటిది కామకోటి పీఠ జగద్గురు పరంపరలో వచ్చేటటువంటి 'యోగపట్టా' నామంలో చిట్టచివర తప్పకుండా ఉంటుంది. ఒక్కొక్క పీఠానికి ఒక్కొక్క సంప్రదాయం ఉంటుంది యోగపట్టా ఇచ్చేటప్పుడు. ఇక్కడ కామకోటి మఠంలో ఆ పీఠాధిపత్యంలో ఉన్నటువంటి పెద్దలెవరుంటారో, వారి పేరు చివర 'ఇంద్రసరస్వతి' ఉంటుంది. అందుకని ''వందే తం చన్ద్రశేఖరేంద్ర యతీమ్'', ఓ చన్ద్రశేఖరేంద్ర సరస్వతి యతిపురుషా, ఓ మహానుభావా, మీకు నమస్కరించుచున్నాను. ఎటువంటివారు ఆయన అంటే, ''ప్రజ్ఞా, బ్రహ్మపదజ్ఞా''....."జ్ఞ'' అంటే తెలుసుకొనుట అని సంస్కృతంలో అర్థం. ఆయన 'ప్రజ్ఞా' అంటే ఆయనయొక్క 'బుద్ధి' ఎక్కడవరకు వెళ్ళింది అంటే బ్రహ్మపదాన్ని తెలుసుకుంది. ఆ మాట ఎందుకంటారంటే, ''బ్రహ్మవిత్ బ్రహ్మయివా భవతి'' అని మనకి శృతి. ఎవరు బ్రహ్మమును తెలుసుకున్నారో, వాడు బ్రహ్మమగుచున్నాడు అని. బ్రహ్మము అంటే కేవలము 'సృష్టికర్త బ్రహ్మ' అని కాదు దాని అర్థం.






**"ఎవ్వడు సృజించుప్రాణుల**
**నెవ్వడు రక్షించుద్రుంచు నెవ్వడనంతుం**
**డెవ్వడు విభుడెవ్వడు వా**
**డివ్విధమున మనుజుబెనుచు హేలారతుడయ్యె"**

అంటారు పోతనగారు భాగవతంలో.

ఎవరు ఏ ఒక్క పరబ్రహ్మము ఈ సమస్తమైనటువంటి లోకములను సృజిస్తోందో, ఏ ఒక్క పరబ్రహ్మము విష్ణు స్వరూపంగా ఈ లోకములన్నిటిని కూడా నిర్వహిస్తోందో, ఏ ఒక్క పరబ్రహ్మమే హరుడన్నపేరుతో లోకములను లయం చేస్తోందో, ఆ ఒక్క పరబ్రహ్మము మూడు మూర్తులుగా ప్రకాశిస్తూ ఉంటుంది.

(సశేషం)






# దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠ వైభవం

**అవిచ్ఛిన్న గురు పరంపర!**

సృష్టి, స్థితి లయాత్మకుడైన పరమాత్మ 'శ్రీ శంకర భగవత్పాదులు'గా అవతరించి అద్వైత సిద్ధాంతానికి అద్భుత భాష్యం చెప్పారు. భక్తితత్వాన్ని పరాకాష్ఠ స్థితికి గొనిపోయారు. జనబాహుళ్యాన్ని చైతన్యవంతం చేసి అనేకత్వం నుంచి ఏకత్వంలోకి పయనింపజేశారు. అర్థంలేని శుష్కక్రియల నుంచి భక్తి, ధర్మ, జ్ఞాన పథాలకి మళ్లింపజేశారు. తాత్విక, దార్శనిక, వైదిక, విజ్ఞాన కేంద్రాలలో భారతదేశాన్ని యావత్ ప్రపంచానికే తలమానికం గావించారు.

శ్రీ శంకర భగవత్పాదులు తాను పరిపుష్టం గావించిన అద్వైత సామ్రాజ్య శాశ్వత పరిరక్షణకు గాను దేశం నలుమూలల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. శృంగేరి, పూరి, బదరి, ద్వారకల్లో శృంగేరి శ్రీ శారదాపీఠం చాలా ప్రత్యేక ప్రాభవం కలిగి ఉన్నది. శ్రీ శృంగేరీ శారదాపీఠానికి ప్రథమ పీఠాధిపతులు శ్రీ సురేశ్వరాచార్యులు. పూర్వాశ్రమంలో వీరు శ్రీ మండనమిశ్రులు. శ్రీ శృంగేరీ శారదాపీఠం దక్షిణ భారతావనిని పరిరక్షించడానికి గాను నిర్ణీతమై ఉన్నది. ఆంధ్ర, తమిళ, కర్ణాట, మలయాళ భూములు శ్రీ శారదాపీఠ పాలితములు.

ఆదిశంకరుల నుండి అవిచ్ఛిన్నంగా నేటివరకు గల పీఠాధిపతులందరూ గురుపరంపరా సాంప్రదాయ పట్టభద్రులే. అందరూ తపశ్చక్రవర్తులే, అందరూ సారస్వతమూర్తులే. అందరూ బ్రహ్మవిద్వద్వరేణ్యులే. అందరూ కరుణామూర్తులే. దాదాపుగా శ్రీ శృంగేరీ శారదాపీఠాధిపతులందరూ ఆసేతు హిమాచలం పర్యటించి ఆశీర్వచనాన్ని కురిపించి భక్తజనులకు ఆనంద సంతర్పణం చేసినవారే.

ప్రస్తుత పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారి గురుదేవులైన శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు. మన పరమ గురువుల వైభవాన్ని, మహాత్మ్యాన్ని శిష్యవాత్సల్యాన్ని స్మరించుకోవడం మహాభాగ్యప్రదాయకం.

శ్రీ శృంగేరీ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ మదభినవ విద్యాతీర్థ మహా స్వామివారు 34వ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ జగద్గురు చంద్రశేఖర భారతీ మహాస్వామివారి పదసన్నిధిలో నిశ్చలచిత్తులై శ్రీ స్వామివారికి శుశ్రూష చేస్తూ విద్యనభ్యసించారు. ఉపనిషదధ్యయనం, శాస్త్రాధ్యయనం చేసి బ్రహ్మవిద్యావేత్తలై తదుపరి 35వ శ్రీ శృంగేరీ శారదాపీఠాధిపతులై పరమహంస పరివ్రాజకాచార్యవర్యులై జగద్విఖ్యాతిని పొందారు.

శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారి యొక్క పూర్వాశ్రమ నామధేయం శ్రీనివాసశాస్త్రి. జననం 1917. పింగళ నామ సంవత్సర నరక చతుర్దశి (నవంబర్ 13వ తేదీ). తండ్రి గారి పేరు రామశాస్త్రి. వీరిది బెంగుళూరు. రామశాస్త్రిగారికి శ్రీనివాసశాస్త్రిని చూసి ఎంతో బాధ కలిగేది. ఎందుకంటే అందరి పిల్లల్లాగా కాకుండా ఈ బాలుడు ప్రత్యేకంగా ప్రవర్తించేవాడు. ఇది కావాలి అని అడగడు. అది వద్దు అనడు. ఆటలాడుకోవడం కాని, నలుగురు స్నేహితులతో కలసి నవ్వుకోవడం గాని లేదు. ఆట, పాట అసలే లేదు. ఏదైనా గ్రహశాంతి చేయిస్తే బాగుంటుం దేమోననుకుని రామశాస్త్రిగారు తమ కుమారుని జాతకాన్ని ఒక పండితునికి చూపించారు. ఆయన "మీ పిల్లవాడు గొప్పవాడై అందరిచేతా పాదాభివందనాలు చేయించుకుంటాడు. ఎంతో విరాగి, అందుకే అందరిలాగా లేడు" అని చెప్పారు.

ఆ తరువాత శ్రీ శృంగేరీ మఠాధికారి ఇదే జ్యోతిష్య పండి

తుని కలిసి "పరివ్రాజక యోగములు గల బాలుడెవరైనా మీకు తెలిస్తే చెప్పండి" అని అడిగాడు. శ్రీనివాస శాస్త్రిని గురించి చెప్పగా మఠాధికారి నీలకంఠశాస్త్రిగారు శ్రీనివాస శాస్త్రిని, అతని తండ్రి రామశాస్త్రిని శృంగేరికి ఆహ్వానించారు. శృంగేరీ శ్రీ శారదా పీఠ సన్నిధిలో ఉపనయనం జరిపించేందుకు దివ్యమైన శుభ లగ్నం పెట్టించారు. ఈ సమయంలో శ్రీ జగద్గురు చంద్రశేఖర భారతీ మహాస్వామివారు పీఠాధిపతులై వరలుచున్నారు. ఉప నయనం తరువాత జగద్గురువులు శ్రీనివాసశాస్త్రిని "నీకు ఉప నయనం అయింది. గాయత్రిని చక్కగా చేసుకో. మీ ఊరు వెళ్లు" అన్నారు. కానీ శ్రీనివాసశాస్త్రి, తాను అక్కడే ఉండి సంస్కృత పాఠశాలలో చదువుకుంటానన్నాడు. జగద్గురువుల సమక్షంలో శ్రీనివాసశాస్త్రి సంస్కృత విద్యా భ్యాసం, శాస్త్రాధ్యయనం చేశాడు.

శ్రీనివాసశాస్త్రి సచ్ఛీలత, సద్గుణ సంపద చూచిన జగద్గురువులు సన్యాసదీక్షనిచ్చి తమ శిష్యుణ్ణి గావించుకున్నారు. న్యాయ శాస్త్రం, తర్కశాస్త్రం, కావ్య, నాటక సాహిత్యం జగద్గురువులు స్వయంగా తమ శిష్యులకి బోధించారు. 1954వ సంవత్సరం సెప్టెంబర్ 26 వేకువ జామున తుంగా నదిలో స్నానమాచరిస్తూ శ్రీ జగద్గురువులు శ్రీ చంద్రశేఖర భారతీ మహాస్వామివారు జల సమాధి అయ్యారు. అదే సంవత్సరం అక్టోబర్ 16వ తేదీన శ్రీ సన్నిధానం వారు శ్రీమదభినవ విద్యాతీర్థ మహా స్వామివారికి శ్రీ శారదాపీఠ పట్టాభిషేకం చేశారు. పీఠాధిపత్యానికి ముందు నుంచే పీఠం యొక్క కార్యభారాలన్నిటినీ వహించగల శక్తిసామర్థ్యాలు గల జగద్గురువులు అలవోకగా పీఠ పరిపాలన గావించగలిగారు. శ్రీ మదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు శ్రీ శృంగేరీ శారదాపీఠానికి 35వ పీఠాధిపతులు.



శ్రీ మహాసన్నిధానం వారి నుంచి అనేక విషయాలు గ్రహించడానికి విదేశీ పండితులు వచ్చేవారు. వీరిలో అమెరికా, జర్మనీ, యూరప్ దేశాల నుండి లెక్కకు మిక్కిలిగా వచ్చి, తమ అనుమానాలను తీర్చుకుని వెడుతూ ఉండేవారు. పూర్వ రాష్ట్ర పతి బాబూ రాజేంద్రప్రసాద్ గారు శృంగేరీ వెళ్లినప్పుడు వారితో హిందీలో అనర్గళంగా మాట్లాడి రాష్ట్రపతిని అబ్బురపరిచారు.

శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారి కరుణ వర్ణింపలేం. ఆహ్వానించకుండానే ఎందరి గృహాలకో అకస్మాత్తుగా వెళ్లి, వారిని ఆశీర్వదించి మంత్రాక్షతలను ప్రసాదించేవారు. ఆ గృహస్థులకు స్వామివారి రాక ముందు తెలియక పీఠాధిపతులను తగిన గౌరవ లాంఛనాలతో ఆహ్వానించలేకపోయామే అని చింతించేవారు.

శ్రీ జగద్గురువుల యొక్క ఆగతానాగత విషయజ్ఞత ఎంతో ఆశ్చర్యకరంగా ఉండేది. ఎంతో మంది భక్తులకు, భక్తులు కానివారికి స్వప్నంలో దర్శనమిచ్చి ఆరోగ్య సమస్యలను, ఇతర సమస్యలను తీర్చేవారు, మంత్రోపదేశం చేసేవారు. ఇలా చెయ్యి, అలా చెయ్యి అని మార్గోపదేశం చేసేవారు. ఎన్నో సంస్కృత వేద పాఠశాలలను నిర్మింపజేశారు.

ఒకసారి కాశ్మీర్‌లో ఒక ముస్లిం సంస్థ వారు సభ ఏర్పాటుచేసి శ్రీ జగద్గురువులను ఉపన్యసించమని ఆహ్వానించారు. సభలో ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు ఉన్నారు. ఎవరినీ నొప్పింపకుండా భగవంతుడు ఒక్కడేనని సోదాహరణంగా వివరించ గా, అన్ని మతాలవారు ఆనందించారు.

1960వ సంవత్సరం ఏప్రిల్ 28న హైదరాబాద్ నల్లకుంట శంకర మఠంలో శ్రీ శంకర శారదాదేవి మూర్తుల విగ్రహ ప్రతిష్ఠను శ్రీ జగద్గురు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు గావించారు. శతాధికంగా ఋత్విగ్వరేణ్యుల వేదఘోషల మధ్య ప్రతిష్ఠ ఎంతో ఘనంగా జరిగింది. శ్రీ ఆదిశంకరుల వలనే శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు కూడా భారతదేశ పర్యటన అనేకమార్లు గావించారు.

1976 అక్టోబర్‌లో వారణాసిలో అన్నపూర్ణాదేవి నూతన విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న శుభ తరుణంలో శ్రీ జగద్గురువుల వెంట ఈనాటి శ్రీ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారు కూడా ఉన్నారు. ఇరువురూ కలిసి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర మొదలైన అనేక రాష్ట్రాలలో సంచరించి, భక్తులకు ఆశీస్సులు అందించారు.

శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారి భవిష్యద్దర్శనానికి, దివ్యజ్ఞానానికి, గుర్తుగా శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారు మనలను అనుగ్రహిస్తూ శ్రీ శృంగేరీ శారదా పీఠానికి 36వ అధిపతిగా ఆధిపత్యం వహిస్తూ భక్తుల ఆర్తులను తీరుస్తున్నారు.

శ్రీమదభినవ విద్యా తీర్థులను శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహా స్వామి వారు దాదాపు 35 సంవత్సరాలు సేవించుకున్నారు. శ్రీ ఆదిశంకరులే శ్రీ శృంగేరీ పీఠాన్ని మరల, మరల వేర్వేరు రూపాలతో, వేర్వేరు నామాలతో అధిరోహిస్తున్నట్టుగా అందరూ ఒకే శక్తితో ఒకే లక్ష్యంతో ఒకే ధ్యేయంతో ఒకే కరుణతో మన పూర్వపుణ్య సౌభాగ్యం వల్ల మరల మరల వరలుతూ ఉన్నారు. ఒకే దీక్షతో శారదా చంద్రమౌళీశ్వరుల పద పద్మారాధన చేస్తూ వారి పదపద్మాలను మనకు హృదయాంకితం గావిస్తున్నారు. ఇందుకు ఆ పీఠానికి ఎంతో ఋణపడి ఉందుము గాక!

**- డా॥ దిట్టకవి శ్యామలాదేవి**

# భాగ్యనగరంలో మార్చి 1న గోపాలదాస కృతిరత్నాలు పుస్తకావిష్కరణ

వాగ్గేయకార, నాదోపాసనా సిద్ధులలో అంతగా ప్రసిద్ధులు కానీ, అవ్యక్తంగా ఉండిపోయిన భక్తాగ్రేసరులలో బ్రహ్మశ్రీ అచ్యుతన్న గోపాలదాసు ఒకరు. వీరు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాకు చెందిన తిమ్మసముద్రంలో, కౌండిన్యస గోత్రంలో, అచ్యుతన్న వంశంలో జన్మ తీసుకున్న మహోన్నత భక్త వేదాంతి. వీరు 13-09-1908 జన్మించి 28-03-1968 వరకు జీవించారు.


తమిళనాడులో 'పశుమల' నామధేయంతో ఉన్న గిరిపై మహిమాన్విత సుబ్రహ్మణ్య క్షేత్రం ఉన్నది.ఈ క్షేత్రాన్ని ఆధారం చేసుకొని ఒక యోగిపుంగవుడు, లోకాకళ్యాణార్థం తపస్సులో ఉంటూ ఆశ్రయించేవారు. వారు "శ్రీశ్రీశ్రీ లలితానంద స్వాములవారు". జన్మాంతర విశేషంతో, గోపాలాదాసుకి స్వామి వారి దర్శనం అయి, ఆయనలో శ్రీ కుమారస్వామి కనిపించారు. పరిచయము పెరిగి పిమ్మట గురువుగా గురి కుదిరి, క్రమంగా వారి సాన్నిధ్యభాగ్యంతో శుశ్రూష చేసి, సంభాషిస్తూ ఆధ్యాత్మిక రచన ప్రారంభించారు. ముక్తిమార్గం మొదలు అనేక వేదాంత, భక్తి గ్రంథాల రచన పూర్తిచేసి, క్షేత్ర దర్శనాలు చేశారు. ఆయా క్షేత్ర దేవీదేవతలపై 'పశుమల గోపాలాదాస' అనే మకుటంతో, స్వాములవారి స్మరణతో మహిమాన్వితమైన దాదాపు 111 పైగా కీర్తనలు వ్రాసారు. యతిప్రాస నియమాలతో రచిస్తూ, సంగీతం కూర్చి, సుస్వరగళంతో జనరంజకంగా ఆలపిస్తూ ఎంతోమందిని ఆకట్టుకుంటూ, సంచరిస్తూ సమాజం మీద అద్భుతమైన ప్రభావం చూపించారు.

ముఖ్యంగా 'తరముగాదురా సంసార మీదను...' అనే కీర్తనలో తాను ఆరాధించే సుబ్రహ్మణ్యస్వామితో ఇలా అన్నారు. 'నువ్వు తప్ప వేరే దిక్కులేదు, నిన్నే నమ్ముకొని శరణాగతితో ఆరాధిస్తున్నాను, నువ్వే నాకు సర్వస్వం అన్న భావంతో ఉన్న నన్ను గమనించుకుంటూ, ఇహ పరము లకు భక్తి ముక్తులను ప్రసాదించి, రక్షించు టకు ఎక్కువైనానా' అని ఆర్తిగా అడగడం...

'ముచ్చటకై భక్తి వేషం వేసి...' అనే కీర్తనలో అద్భుతంగా వారు ఆరాధించే పశు మలలో కొలువైన సుబ్రహ్మణ్యని భక్తితో కొలవకుండా ధన ధాన్య భవనాలు ఏర్ప రచుకుంటూ వాటిని మభ్యపెట్టడం కోసం శాస్త్రాలు, వేదాంత సారం అని పట్టు పీతాంబరములు కట్టుకొని పైపై మాటలతో భక్తుడిగా నటిస్తూ మురిసిపోతే ముక్తి ఎలా వస్తుంది? అని హితవు పలికే కీర్తనగాని 'పాలింపగా వేగా రావా...' అనే కీర్తనలో బాధలను తొలగించి కోర్కెలు తీర్చువాడని, సంసార సాగారాన్ని దాటించే నావ వంటివాడు, ముక్తికి త్రోవ వంటివాడు అనే భరోసాతో శివుడిని ప్రార్థిస్తూ, నీ పుత్రుడైనా పశుమలలో కొలువైన కుమార స్వామి ఏలికలో ఉన్నవాడను అని ప్రార్థిస్తూ తమ కీర్తనలతో స్వామిని కొలిచిన భక్తాగ్రేసరుడు గోపాలదాసు.

పర్యవసానంగా స్వాములవారు పశుమల నుండి కదిలి గోపాలదాసుగారి స్వగ్రామానికి సమీపంలో ఉన్న వాడరేవు అనే ప్రాంతానికి వచ్చి, ఏదో దివ్యత్వాన్ని దర్శించినవారై పశుమలకు అనుబంధంగా ఆశ్రమాన్ని నిర్మించుకున్నారు. అక్కడ కొంత కాలం తపస్సు ఆచరించారు. గ్రామాభ్యున్నతికి సంకల్పించి గోపాలదాసుకి ఒక సహచరుని ఇచ్చి నర్మదా నది నుంచి రెండు నర్మదబాణలింగాలు తెప్పించారు. శాస్త్ర విహితంగా వాటికి సంస్కారాలు జరిపి ధ్వజ స్తంభంతో సహా ఒక శివలింగాన్ని ఇక్కడ, రెండవ శివలింగాన్ని పశుమల క్షేత్రంలో ప్రతిష్ఠించారు.

గోపాలదాసు సంగీత సాహిత్య ఉత్సవాలు నిర్వహిస్తూ, వారు అనుకున్న లక్ష్యాలను పూర్తి చేసుకొని, తనువు చాలించారు. శ్రీశ్రీశ్రీ లలితానందమహా గురువు భక్తునిగా, సుబ్రహ్మణ్య ఉపాసకునిగా, బహు ముఖప్రజ్ఞాశాలిగా జీవించారు. వాడరేవు, పశుమల సుబ్రహ్మణ్యస్వామి జ్ఞాపకాలతో జీవితాన్ని సార్థకం చేసుకున్నారు. అటు వంటి గోపాలదాసుగారికి త్రికరణశుద్ధిగా నమస్కరిస్తూ వారు రచించిన కీర్తనలను బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రి సంపూర్ణ వ్యాఖ్యానంతో ముద్రించి మార్చి 1న ఆవిష్కరించనున్నది అచ్యుతన్న చారిటబుల్ ట్రస్ట్. ఈ కార్యక్రమ నిర్వా హణకు మీ అందరి సహాయ సహకారా లను కోరుతూ... సర్వం శ్రీ గోపాలదాస చరణార్పణమస్తు.




**అచ్యుతన్న చారిటబుల్ ట్రస్ట్,**
**హైదరాబాద్**

వివరాలకు : 62814 64419,
9441677389, 9390269346

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక



బ్ర॥శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి గారు, పుత్రులు బ్ర॥శ్రీ గౌరీభట్ల రామకృష్ణశర్మ సిద్ధాంతి, శ్రీ సిద్ధకుంజికా పీఠము

శ్రీ మహాకాల మందిరము, విశ్వం విహార్, మేడిపల్లి (ఔదుంబరపురి), బోడుప్పల్ బస్‌డిపో, హైదరాబాద్, ఫోన్ : 94403 50868, 8008513203


శ్రీ విశ్వావసు/పరాభవ సం॥
ఉత్తరాయణం శిశిర/వసంతఋతువు
ఫాల్గుణ శు.త్రయోదశి-చైత్ర శు.త్రయోదశి

## మార్చ్ MARCH 2026

ఉ: ఉదయం, మ: మధ్యాహ్నం, సా: సాయంత్రం, రా: రాత్రి, తె: తెల్లవారుఝామున, వ: వర్జ్యము, శే.వ.: శేషవర్జ్యము, ల: నుండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు కాలం సా. 4.30 మొ 6.00<br>యమగండ కాలం మ. 12.00 మొ 1.30<br>వారదుర్ముహూర్తం సా. 4.24 మొ 5.12 | **1**<br>శు.త్రయోదశిసా.6.49<br>పుష్యమి ఉ.8.31<br>వ.రా.8.50ల10.23 | **8**<br>పంచమి రా.8.01<br>స్వాతి మ.12.46<br>వ.సా.6.50ల8.35 | **15**<br>ఏకాదశి ఉ.7.02<br>శ్రవణం రా.తె.4.21<br>వ.ఉ.7.17ల8.59 | **22**<br>చవితి రా.12.01<br>భరణి రా.1.26<br>వ.ఉ.11.55ల1.25 | **29**<br>ఏకాదశి ఉ.8.47<br>ఆశ్లేష మ.3.32<br>వ.రా.3.19ల4.53 |
| **MON సోమ**<br>రాహు కాలం ఉ. 7.30 మొ 9.00<br>యమగండ కాలం ఉ. 10.30 మొ 12.00<br>వారదుర్ముహూర్తం మ. 12.24 మొ 1.12<br>మ. 2.48 మొ 3.36 | **2**<br>చతుర్దశి సా.5.35<br>ఆశ్లేష ఉ.7.46<br>వ.రా.7.36ల9.11 | **9**<br>షష్ఠి రా.9.58<br>విశాఖ మ.3.08<br>వ.రా.7.39ల9.25 | **16**<br>ద్వాదశి ఉ.7.45<br>ధనిష్ఠ రా.తె.5.15<br>వ.ఉ.8.35ల10.15 | **23**<br>పంచమి రా.9.41<br>కృత్తిక రా.11.49<br>వ.మ.12.38ల2.07 | **30**<br>ద్వాదశి ఉ.7.32<br>మఘ మ.3.06<br>వ.రా.11.01ల12.37 |
| **TUE మంగ**<br>రాహు కాలం మ. 3.00 మొ 4.30<br>యమగండ కాలం ఉ. 9.00 మొ 10.30<br>వారదుర్ముహూర్తం ఉ. 8.24 మొ 9.12<br>రా. 10.48 మొ 11.36 | **3** ○<br>పూర్ణిమ సా.4.46<br>మఖ ఉ.7.25<br>వ.మ.3.23ల4.59 | **10**<br>సప్తమి రా.12.04<br>అనూరాధ సా.5.42<br>వ.రా.11.50ల1.37 | **17**<br>త్రయోదశి ఉ.7.59<br>శతభిషం రా.తె.5.39<br>వ.మ.12.34ల2.12 | **24**<br>షష్ఠి రా.7.17<br>రోహిణి రా.10.11<br>వ.మ.2.48ల4.17<br>తి.రా. 3.19ల4.48 | **31**<br>త్రయోదశి ఉ.6.41<br>పుబ్బ మ.3.06<br>వ.రా.10.26ల12.04 |
| **WED బుధ**<br>రాహు కాలం మ. 12.00 మొ 1.30<br>యమగండ కాలం ఉ. 7.30 మొ 9.00<br>వారదుర్ముహూర్తం ఉ. 11.36 మొ 12.24 | **4**<br>బ.పాడ్యమి సా.4.26<br>పుబ్బ ఉ.7.32<br>వ.మ.2.55ల4.33 | **11**<br>అష్టమి రా.2.16<br>జ్యేష్ఠ రా.8.22<br>వర్జ్యంలేదు | **18**<br>చతుర్దశి ఉ.7.40<br>పూర్వాభాద్ర రా.తె.5.32<br>వ.మ.12.06ల1.42 | **25**<br>సప్తమి సా.4.51<br>మృగశిర రా.8.28<br>వ.రా.తె.4.18ల5.48 | |
| **THU గురు**<br>రాహు కాలం మ. 1.30 మొ 3.00<br>యమగండ కాలం ఉ. 6.00 మొ 7.30<br>వారదుర్ముహూర్తం ఉ. 10.00 మొ 10.48<br>మ. 2.48 మొ 3.36 | **5**<br>విదియ సా.4.36<br>ఉత్తర ఉ.8.07<br>వ.సా.4.54ల6.34 | **12**<br>నవమి రా.తె.4.12<br>మూల రా.10.50<br>వ.రా.8.59ల10.50 | **19** ●<br>అమావాస్య ఉ.7.00<br>శు.పాడ్యమిరా.తె.5.48<br>ఉత్తరాభాద్ర రా.తె.5.03<br>వ.మ.2.56ల4.30 | **26**<br>అష్టమి మ.2.28<br>ఆరుద్ర సా.6.51<br>వ.రా.తె.6.11ల | |
| **FRI శుక్ర**<br>రాహు కాలం ఉ. 10.30 మొ 12.00<br>యమగండ కాలం మ. 3.00 మొ 4.30<br>వారదుర్ముహూర్తం ఉ. 8.24 మొ 9.12<br>మ. 12.24 మొ 1.12 | **6**<br>తదియ సా.5.16<br>హస్త ఉ.9.12<br>వ.సా.5.38ల7.20 | **13**<br>దశమి రా.తె.5.51<br>పూర్వాషాఢ రా.1.05<br>వ.రా.11.44ల11.53 | **20**<br>విదియ రా.తె.4.10<br>రేవతి రా.తె.4.09<br>వ.సా.4.36ల6.08 | **27**<br>నవమి మ.12.22<br>పునర్వసు సా.5.30<br>శే.వ.ఉ.7.42<br>తి.రా. 1.03 ల2.34 | |
| **SAT శని**<br>రాహు కాలం ఉ. 9.00 మొ 10.30<br>యమగండ కాలం మ. 1.30 మొ 3.00<br>వారదుర్ముహూర్తం ఉ. 6.00 మొ 7.36 | **7**<br>చవితి సా.6.25<br>చిత్త ఉ.10.46<br>వ.సా.4.45ల6.29 | **14**<br>ఏకాదశి పూర్తి<br>ఉత్తరాషాఢ రా.2.58<br>వ.ఉ.9.37ల11.21 | **21**<br>తదియ రా.2.12<br>అశ్విని రా.2.54<br>వ.రా.11.02ల12.33 | **28**<br>దశమి ఉ.10.26<br>పుష్యమి సా.4.22<br>వ.రా.తె.4.39ల6.12 | |

| తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|
| 1 | 6.36 | 6.23 |
| 5 | 6.32 | 6.23 |
| 10 | 6.29 | 6.25 |
| 15 | 6.25 | 6.26 |
| 20 | 6.21 | 6.27 |
| 25 | 6.17 | 6.28 |
| 30 | 6.13 | 6.29 |

### పండుగలు

1 కామదహనం
3 హోలీపండుగ చంద్రగ్రహణం
4 వసంతోత్సవం పూర్వాభాద్రకార్తి
6 సంకష్టహరచతుర్థి
14 మీనసంక్రమణం
15 సర్వేషాంఏకాదశి
17 మాసశివరాత్రి
18 ఉత్తరాభాద్రకార్తి
19 శ్రీపరాభవ సంవత్సర ఉగాది పండుగ
వసంతనవరాత్రోత్సవాలు
23 మత్స్యజయంతి
27 సర్వేషాం శ్రీరామనవమి

### చంద్ర గ్రహణం

ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ
మంగళవారం
మ.3.19 నుండి
సా.6.46 వరకు

### మీ కోసం...

1. – 31. (blank lines)

# లలితా సహస్రనామ స్తోత్రం (సరళ వ్యాఖ్య)



ఆచార్య కుప్పా విజయశ్రీ

(గత సంచిక తరువాయి)

**311. ప్రాణేశ్వరీ ప్రాణదాత్రీ పంచాశత్పీఠ రూపిణీ**

ప్రతీ జీవిలో ఉండే పంచ ప్రాణాలలో శ్రీమాత ఉంటుంది. ఆ ప్రాణాలను దానంగా ఇచ్చేది శ్రీమాత. సంస్కృతంలో ఉండే అ నుండి క్ష వరకు గల అక్షరాలలో ఉండే శక్తి శ్రీమాత.

ఈ నామపారాయణతో ప్రాణం సుఖంగా ఉంటుంది.

**312. విశృంఖలా వివిక్తస్థా వీరమాతా వియత్ప్రసూః**

వీరులని తల్లిలా ఆదరించే శ్రీమాత సంసారంలో ఉండే బంధాలను తెంచివేస్తుంది. నిర్జనమైన ఆకాశాన్ని ప్రసవించిన శ్రీమాత తపస్సు చేసుకునేందుకు వీలైన నిర్జన ప్రదేశాలలో ఉంటుంది.

ఈ నామపారాయణతో కోర్టు వ్యవహారాలు, జైలుశిక్ష తొలగుతాయి.

**313. ముకుందా ముక్తినిలయా మూలవిగ్రహ రూపిణీ**

సాలోక్య (శ్రీమాతని దగ్గరగా చూడటం), సామీప్య (శ్రీమాతకి దగ్గరగా ఉండడం), సారూప్య (శ్రీమాత కళలని పుణికిపుచ్చకోవడం), సాయుజ్య (శ్రీమాతలో లీనమై పోవడం), కైవల్యం ( పునర్జన్మ లేకపోవడం) అనేవి అయిదు రకాల మోక్షాలు. అటువంటి ముక్తికి నిలయం శ్రీమాత చింతామణి గృహం. మూలమంత్రమైన శ్రీవిద్యే శ్రీమాత విగ్రహరూపం.

ఈ నామపారాయణతో ముక్తి లభిస్తుంది.

**314. భావజ్ఞా భావరోగఘ్నీ భవచక్ర ప్రవర్తినీ**

ప్రతీ కర్మకి వెనుక ఉన్న భావము తెలిసినది శ్రీమాత. సంసారమనే చక్రాన్ని నడిపే శ్రీమాత అందులో వచ్చే రోగాలను నాశనము చేస్తుంది.

ఈ నామపారాయణతో సర్వరోగ నాశనం కల్గుతుంది.



**315. ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా తలోదరీ**

**316. ఉదారకీర్తి రుద్దామ వైభవా వర్ణ రూపిణీ**

అన్నిలోకాలను కడుపులో ఉంచుకుని కాపాడే శ్రీమాత కీర్తి సర్వత్రా వ్యాపించి ఉంది. అన్నిలోకాలని కట్టి ఉంచగలిగే శక్తి శ్రీమాతది. అన్ని అక్షరాలు శ్రీమాత రూపాలైతే వేదాల, శాస్త్రాల, మంత్రాల సారము శ్రీమాతే.

ఈ నామ పారాయణతో అన్ని శాస్త్రాలలో పాండిత్యం అబ్బుతుంది.

**317. జన్మ మృత్యు జరా తప్త జన విశ్రాంతి దాయినీ**

పుట్టడం, పెరగడం, ముసలితనం, మరణం అనే అవస్థలు జనులకి లేకుండా చేసేది శ్రీమాత.

ఈ నామ పారాయణ పునర్జన్మ లేకుండా చేస్తుంది.

**318. సర్వోపనిషదుద్ఘుష్టా శాంత్యతీత కళాత్మికా**

అన్ని ఉపనిషత్తులలోనూ చెప్పబడే పరమాత్మ శక్తి శ్రీమాత. ఆత్మ పరమాత్మల ఏకత్వ భావమే శాంత్యతీత కళ. అటువంటి కళ యందు శ్రీమాత ఉంటుంది.

ఈ నామపారాయణతో శాంత స్వభావం అలవాటు అవుతుంది.

**319. గంభీరా గగనాంతస్థా గర్వితా గానలోలుపా**

భయాన్ని తొలగించే శ్రీమాత విశ్వవ్యాపకమైన, దేశకాలాతీతమైన చైతన్య శక్తి కలది. ప్రపంచ నిర్మాణ సామర్థ్యం శ్రీమాతకి మాత్రమే ఉంది. గానం పట్ల ఆసక్తి ఉన్న శ్రీమాత గానలోలుపా.

ఈ నామపారాయణతో సంగీతవిద్య అబ్బుతుంది.

**320. కల్పనారహితా కాష్ఠా కాంతా కాంతార్ధ విగ్రహా**

ప్రళయ కాలంలో కూడా నరులకు మేలు కలిగించేది శ్రీమాత. 18 కనురెప్పల కాలం కాష్ఠ. ఆ కాల స్వరూపిణి శ్రీమాత. క అనే అక్షరం ముందు వచ్చేది విసర్గ - అంటే సృష్టి కారణం. సృష్టికి కారణం శివుడు, శ్రీమాత. రెండు బిందువుల విసర్గలో సగభాగం శ్రీమాత.

ఈ నామ పారాయణతో శివశక్తుల అనుగ్రహం లభిస్తుంది.

**321. కార్యకారణ నిర్ముక్తా కామకేళి తరంగితా**

కార్య కారణాలు రెండూ లేని ఆత్మ స్వరూపిణి శ్రీమాత. సృష్టి నిర్మాణాన్ని జలక్రీడవలే సాగించేది శ్రీమాత.

ఈ నామపారాయణతో కార్య సాధన లభిస్తుంది.

**322. కనత్కనక తాటంకా లీలావిగ్రహ ధారిణీ**

భక్తులను అనుగ్రహించుటకు తన లీలతో విగ్రహ రూపం ధరించిన శ్రీమాత సూర్య చంద్రులను బంగారు చెవి కమ్మలుగా ధరించింది. ఆ కమ్మలను దర్శించే భక్తులకు ప్రాణశక్తి లభిస్తుంది.

ఈ నామపారాయణతో ప్రాణశక్తి లభస్తుంది.

**323. అజాక్షయ వినిర్ముక్తా ముగ్ధా క్షిప్ర ప్రసాదినీ**

16 సంవత్సరాల సంపూర్ణ సౌందర్యంతో ఉండే శ్రీమాత భక్తులను త్వరగా అనుగ్రహించగలదు. పుట్టుక, నాశనం లేని శక్తి శ్రీమాత.

ఈ నామపారాయణతో అన్ని కోరికలూ త్వరగా తీరుతాయి.

**324. అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా**

అంతరంగంలో శ్రీమాతని దర్శించగలిగే వారిచే ఆరాధింప బడుతుంది. అలాగే మనస్సుతో ప్రాపంచిక విషయాలలో మునిగి ఉండి పైపైన ఆడంబర పూజలు చేసేవారికి శ్రీమాత లభించడం కష్టం.

ఈ నామపారాయణతో అంతర్ముఖ ధ్యానం కలిగి చిత్తశుద్ధి ఏర్పడుతుంది.

**325. త్రయీ త్రివర్గనిలయా త్రిస్థా త్రిపురమాలినీ**

మూడు లోకాలలో, మూడు వేదాలలో ఉండే శ్రీమాత ధర్మార్థకామాలకి నెలవైనది. జాగ్రత్, స్వప్న, సుషుప్తి అవస్థలకు అతీతమై సాక్షీ భూతంగా ఉండేది త్రిపురమాలినీ.

ఈ నామపారాయణతో లౌకిక కర్మలకి అతీతంగా ఉండే శక్తి లభిస్తుంది.

**326. నిరామయా నిరాలంబా స్వాత్మారామా సుధాసృతిః**

శ్రీమాతని ఆశ్రయించిన వారికి ఏ రోగాలు దరికి చేరవు. సాధకులకి ఏ ఆలంబన అవసరం లేకుండా ఉండే అమృత ప్రవాహం వంటి ఆత్మానంద సుఖం ప్రసాదిస్తూ ఉంటుంది శ్రీమాత.

ఈ నామపారాయణతో ఏ రోగాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు.

**327. సంసార పంక నిర్మగ్న సముద్ధరణ పండితా**

సంసారము అనే బురదలో కూరుకు పోయిన వారిని ఉద్ధరించటంలో అఖండమైన నైపుణ్యం కలది శ్రీమాత.

ఈ నామపారాయణతో సంసార బంధాల నుండి ఉద్ధరింపబడతారు. (సశేషం)


అద్భుతమైన స్తోత్ర సంపద, ఇప్పుడు మీకు అందుబాటులో ఈ వెబ్‌సైట్ లో !!

stotranidhi.com

తెలుగు । ಕನ್ನಡ । தமிழ் । देवनागरी । english

www.stotranidhi.com

- దేవ, ఋషి ప్రోక్త స్తోత్రములు
- మహా మహిమాన్వితమైన స్తోత్రములు
- అరుదుగా లభించే విశేష స్తుతులు
- పూజా విధానములు, వ్రతములు
- అష్టోత్తరములు, సహస్రనామములు
- స్వరసహిత వేద సూక్తములు
- సంధ్యావందనం, సుందరకాండ
- శ్రీమద్భగవద్గీత, దుర్గా సప్తశతీ
- కీర్తనలు, మంగళ హారతులు
- ... ఇంకా ఎన్నెన్నో !!




Scan this QR code to visit website

పూజా కార్యక్రమాలలో, పండుగ రోజులలో, ఆలయాలలో మరియు మీ దైవకార్యాలలో పఠించండి, తరించండి !!

Email: stotranidhi@gmail.com /stotranidhi Download on the App Store GET IT ON Google Play

శ్రీ దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు, జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి వార్ల, పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి వారి ఆశీస్సులతో అయుత చండీయాగము వైభవంగా జరిగింది.

పుష్యశుద్ధ విదియ నుంచి షష్టి వరకు 2025 డిసెంబర్ 22 నుంచి 26 వరకు ఈ యాగం జరిగింది. దేవీ ఉపాసకులు, సహస్రాధిక చండీయాగ నిర్వాహకులు, శ్రీలలితా సేవాసమితి, తూప్రాన్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలిక పరిధిలోని వెంకటాపురం పీటీలో కొలువైన శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో పాంచాహ్నిక దీక్షతో యాగం జరిగింది. లోకకళ్యాణార్థం విఖ్యాత పంచాంగకర్త బ్రహ్మశ్రీ ఆకెళ్ళ జయకృష్ణ సిద్ధాంతి, బ్రహ్మశ్రీ కాసుల రాధాకృష్ణ శర్మ, బ్రహ్మశ్రీ యామవరం వెంకటేశ్వర శర్మల ఆచార్యత్వంలో అయుత చండీయాగం నిర్వహించారు.




గేయరామాయణం హరికథా శ్రవణం, చిన్నారి సర్వజ్ఞచే కూచిపూడి నృత్య ప్రదర్శన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొంతి, చండీ పాఠశాల విద్యార్థులచే పద్యాలతో అంత్యాక్షరి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం అర్చకులచే మహాలింగార్చన, సాయంకాలం ప్రదోషపూజ అనంతరం మహామంత్ర పుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

# అంగరంగ వైభవంగా అయుత చండీయాగం

మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనంతో ప్రారంభమై మంటపస్థాపన, ఆవాహితాస్థాపిత దేవతాపూజలు, అమ్మవారికి నవావరణార్చన, ఆలయంలో కొలువైన సోమనాథేశ్వరుడికి శతరుద్రాభిషేకము లక్ష్మీగణపతి, రుద్ర, చండీయాగములు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మొదటి రోజు బ్రహ్మశ్రీ ఉమాపతి రామేశ్వరశర్మ ప్రవచనం, ఉమాపతి పవన్ కుమార శర్మ అమ్మవారికి నీరాజన సేవను సమర్పించారు. సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం జంగపల్లి గ్రామ భక్తబృందం వారిచే కోలాటం కార్యక్రమం నిర్వహించారు.

రెండో రోజు ఆవాహిత స్థాపిత పూజలు, హవనాలు, లక్ష్మీ గణపతి, రుద్ర, చండీ, మూలమంత్ర హవనాలు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, అవధాన సరస్వతీ పీఠం పీఠాధిపతి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మచే దేవీ వైభవం అంశంపై ప్రవచనం చేశారు. ఆయన మాట్లాడుతూ 1300 చండీయాగాలు నిర్వహించడం అనన్య సామాన్యమని పేర్కొంటూ సోమయాజుల రవీంద్రశర్మని క్రతుమూర్తి అంటూ అభినందించారు. అనంతరం ప్రముఖ అష్టావధాని బ్రహ్మశ్రీ ముత్యం పేట గౌరీశంకర శర్మ రచించిన శ్రీ లలితా పరమేశ్వరీ సుప్రభాతమును ఆవిష్కరించారు. మాడుగుల నాగఫణి శర్మ గారిని రవీంద్రశర్మ ఘనంగా సత్కరించారు. శ్రీమతి కొరిడె హరిణాపవన్‌చే మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు.

మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారి మహాపూజ ఆవాహిత స్థాపిత దేవతా పూజలు, మూల మంత్ర శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ రుద్ర చండీ హవనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి శంకరాచార్య శ్రీశ్రీశ్రీ శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారు పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. ముత్యం పేట గౌరీశంకర శర్మ రచించిన శ్రీ లలితా పరమేశ్వరీ స్తోత్రం, శ్రీ లలితా ప్రపత్తిలను పుష్పగిరి స్వామివారు ఆవిష్కరించారు. మధ్యాహ్నం చిన్నారులు మానశ్రీ, వైష్ణవిలచే




నృత్య ప్రదర్శన, శ్రీమతి కొరిడె హరిణాపవన్ గారిచే గేయరామాయణం హరికథా గానం, శ్రీ వీర ప్రతాప మారుతీ భజన మండలి యాదగిరిగుట్ట వారిచే నామ సంకీర్తన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రదోష పూజ, మహామంత్ర పుష్పం, మంగళ నీరాజనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులాభారం తదితర కార్యక్రమాలు జరిగాయి. మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డి, మైనంపల్లి హనుమంతరావు అమ్మవారిని దర్శించి, ఆశీస్సులు అందుకున్నారు.

నాలుగవ రోజు ఉదయం అమ్మవారి మహాపూజ, ఆవాహిత స్థాపిత దేవతా పూజలు మూల మంత్ర శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర చండీ హవనాలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి కొరిడె శృతి, రుక్మాభట్ల సీతారామశర్మ రామాజిపేటచే నీరాజన సేవ, రావి కోటి అరవింద్ శర్మ, రమేష్ బృందావన్‌చే నామ సంకీర్తన కార్యక్రమం జరిగింది. అనంతరం అవధాన విద్యావికాస పరిషత్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మరుమాముల దత్తాత్రేయ శర్మ సంచాలకత్వములో ముత్యంపేట గౌరీశంకర శర్మ అష్టావధానం జరిగింది. కుమారి లాస్య, కుమారి త్రిపురలచే అమ్మవారికి నృత్య సేవ, సాయంత్రం శ్రీ దేశపతి లలితామతి శర్మచే భువనేశ్వరి చక్రి భజన జరిగింది.



ఐదో రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం, అరుణ పారాయణ, అమ్మవారి మహాపూజ ఆవాహిత స్థాపిత దేవతా పూజలు, శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, చండీ హవనాలు, మూల మంత్ర హవనం, అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అవబృథ స్నానం, మహదాశీర్వచనం, ఋత్విక్సన్మానం జరిగింది. శ్రీ లలితా సేవా సమితి-తూప్రాన్ వారు బ్రహ్మశ్రీ ఆకెళ్ళ జయకృష్ణ శర్మ సిద్ధాన్తి గారికి "సిద్ధాన్త రత్నాకర" బిరుదు ప్రధానం చేశారు. తర్వాత రవీంద్ర శర్మ గారి శిష్యులు ఆయనకు పల్లకీ సేవ, పుష్పాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా రవీంద్ర శర్మ గారికి తెలంగాణ మాసపత్రిక పూర్వ సంపాదకులు బ్రహ్మశ్రీ అష్టకాల రామ్మోహన్ శర్మ 'ఆర్షధర్మ ప్రభాసక' బిరుదును, తెలంగాణ బ్రాహ్మణ సంఘం వారు 'శ్రీవిద్యాశిరోమణి' బిరుదును ప్రధానం చేసి, సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా సూర్యచందర్ రావుచే



నీరాజన సేవ, బ్రహ్మశ్రీ కొడకండ్ల రాధాకృష్ణ శర్మ నామ సంకీర్తనం జరిగింది. ఈ కార్యక్రమంలో నైమిశారణ్యం క్షేత్రం ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భాస్కర శాస్త్రి, గాణగాపురం క్షేత్రం ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ ప్రసన్న భట్ పాల్గొని తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు అందించారు. నిత్యం నవావరణార్చన, ఆలయంలో కొలువైన సోమనాథేశ్వరుడికి శతరుద్రాభిషేకము, దేవీభాగవతం, రామాయణం, గురుచరిత్ర, భాగవతం, సుందరకాండ, అయుత పంచసూక్త పారాయణలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉభయ తెలుగురాష్ట్రాల నుండి విఖ్యాత పండితులు, వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, ఆశీస్సులు అందుకున్నారు. వేలాది సునాసినులు అమ్మవారి కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. ప్రతీరోజూ అన్నదాన కార్యక్రమం జరిగింది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పోరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి, స్థానిక నాయకులు, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్సై శివానందం, TBSSS ఛైర్మన్ జగన్మోహన్ శర్మ, దర్శనం మాస పత్రిక ప్రధాన సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మ గారు, TBSSS అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు మోత్కూరు రామేశ్వర రావు, వైద్య ప్రభాకర్ శర్మ, విజయసారథి, సీనియర్ జర్నలిస్టు కప్పర ప్రసాద రావు, TBSSS మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శలాక రాజేశ్వరశర్మ, వారి కార్యవర్గం, వివిధ జిల్లాల TBSSS సభ్యులు, అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. ■



# క్షయ సంవత్సరం బార్హస్పత్యమానం



(గత సంచిక తరువాయి)

అత్రః ఈ లోకంలో (లేదా ఈ శాస్త్రంలో). వ్యవహారః: లోక వ్యవహారం, సౌర-చాంద్ర-ఆర్క్ష-సావనైః: 1. సౌరమానం, 2. చాంద్రమానం, 3. నాక్షత్రమానం (ఆర్క్ష), 4. సావనమానం. చతుర్భిః: నాలుగు మానముల చేత జరుగుతుంది. బార్హస్పత్యేన: బృహస్పతి (గురు) సంబంధమైన మానము చేత. షష్ట్యబ్దం:60 సంవత్సరాల చక్రాన్ని, జ్ఞేయం: తెలుసుకోవాల్సిన అన్యైస్తు నిత్యశః: మిగిలిన మానాలు అనిత్యమైనవి. దైనందిన లోక వ్యవహారాలన్నీ సౌర, చాంద్ర, నాక్షత్ర, సావన అనే నాలుగు మానాల ద్వారానే నడుస్తాయి. కానీ, 60 సంవత్సరాల చక్రం (షష్టివర్ష చక్రం -విజయ ఆదిగా) మాత్రం కేవలం బార్హస్పత్య మానం (గురువు యొక్క గతి) ద్వారానే నిర్ణయించబడుతుంది.

కాలమానాధ్యాయం- సిద్ధాంత శిరోమణి- భాస్కరాచార్యుల వారు.

**ఇదానీం బార్హస్పత్యం మానుషమానం చాహ :**

**బృహస్పతేర్మధ్యమరాశిభోగాత్ సంవత్సరం సాంహితికా వదంతి ।**

**జ్ఞేయం విమిశ్రంతు మనుష్యమానం మానైశ్చతుర్భిర్వ్యవహారవృత్తేః 30**

బృహస్పతేర్మధ్యమరాశిభోగాత్ = బృహస్పతి యొక్క మధ్యమగతితో ఒక రాశిలో సంచరించే సమయము, సంవత్సరం సాంహితికా వదంతి = సంవత్సరమని సంహితా గ్రంథములలో వివరించారు. జ్ఞేయం విమిశ్రం తు మనుష్యమానం = ఈ మానవ ప్రపంచములో, మానైశ్చతుర్భిర్వ్యవహారవృత్తేః= నాలుగు విధములైన కాలమానములు ఉపయోగములో యున్నవి.

ఈ పరాభవ సంవత్సరంలో గురువు మధ్యమగతిని అనుసరించి, నిరయణ మేష సంక్రాంతితో పోల్చబడుతుంది. అనగా రవి మేషంలో ఉండగా గురువు సగటు గతితో రాశి మారితే 85 సౌర సంవత్సరాలకు ఒకసారి బార్హస్పత్యంలో సంవత్సరం క్షయమవుతుంది.



10-5-25 3:31) మధ్యస్థ గురువు వృషభ రాశి నుండి మిథున రాశిలోకి ప్రవేశించాడు. మరియు సిద్ధార్థి అనే సంవత్సరం ప్రవేశపెట్టబడింది. నిరయణ (మేష సంక్రాంతి 14.4.26 న. మధ్యస్థ గురువు 6-5-26 5:08) మిథున రాశి నుండి కర్కాటకంలోకి ప్రవేశించాడు, కాబట్టి ఇక్కడ సిద్ధార్థి సంవత్సరం స్థానంలో రౌద్రి అనే సంవత్సరం ప్రవేశిస్తుంది.

52 కాళయుక్తి, 53 సిద్ధార్థి, 54 రౌద్రి.

సిద్ధార్థి సంవత్సరము 14.5.2026న మధ్యమ రాశి భోగంవల్ల గురువు కర్కాటకంలో ఉంటున్నాడు. నిరయణ సంక్రాంతి సూర్యుడు మేషరాశిలో ఉండగానే ఇది జరుగుతున్నది. ఇందువల్ల సిద్ధార్థి సంవత్సరము ముగుస్తున్నది. మరియు మిథున, కర్కాటక రాశి అనే రెండు రాశులలో గురువు సంచరిస్తున్నాడు. అందువల్ల సిద్ధార్థి అనే సంవత్సరము ఇక్కడ లుప్తమైపోతున్నది. ఎందుకంటే సూర్య మేష సంక్రాంతి కాలంలోనే, మధ్యమ గురువు మిథునంలోనే ఉండకుండా కర్కాటకంలోకి మారటం వల్ల, సిద్ధార్థి క్షయ సంవత్సరం అవుతుంది. మరియు 85 సంవత్సరములు పూర్తికావస్తున్నందున, కర్కాటక మధ్యమ గురువు ప్రవేశం వల్ల బార్హస్పత్య 'రౌద్రి' నామ సంవత్సరము మొదలవుతుంది. (వృషభం నుండి వృశ్చికం వరకు మేషంలో సూర్యుడు ఉండగానే, మధ్యమ గురువు తరువాత రాశిలోకి వెళుతుంటాడు)

చైత్ర శుక్ల ప్రతిపద నుండి చాంద్రమాన పరాభవనామ సంవత్సరం ప్రారంభమవుతుంది. సంవత్సరం పొడవునా, బార్హస్పత్యమాన రీత్యా రౌద్రి నామ సంవత్సరము సంకల్పాదిలో


ఉపయోగించబడుతుంది.

### బార్హస్పత్య మానం

**ద్వాదశఘ్నా గురోర్యాతా భగణా వర్తమానకైః।**
**రాశిభిః సహితాః శుద్ధాః షష్ట్యా స్యుర్విజయాదయః ॥ 55**

గురోః యాతాః భగణాః= బృహస్పతి యొక్క గడిచిన భగణములు (మేషం నుండి మీనం వరకు పూర్తి చేసిన భగణాలు) ద్వాదశఘ్నా = పన్నెండు చేత గుణించగా (వచ్చిన సంఖ్య). వర్తమానకైః రాశిభిః సహితాః= ప్రస్తుతం బృహస్పతి సంచరిస్తున్న రాశి సంఖ్యను దానికి కలపగా. షష్ట్యా శుద్ధాః= అరవై (60) చేత భాగించగా శేషం. విజయాదయః స్యుః= 'విజయ' నామ సంవత్సరం ఆదిగా గల సంవత్సర సంఖ్య అవుతుంది.

బార్హస్పత్య సంవత్సర (గురు వర్షం) గణన విధానం: సృష్టి ఆరంభం నుండి లేదా కల్పాది నుండి బృహస్పతి ఎన్ని పూర్తి భగణములు పూర్తి చేశాడో ఆ సంఖ్యను తీసుకొని, దానిని 12 చేత గుణించాలి. వచ్చిన మొత్తానికి, ప్రస్తుతం బృహస్పతి ఉన్న రాశి సంఖ్యను అనగా మేషం అయితే 0, వృషభం అయితే 1... ఇలా గతించిన రాశులను కలపాలి. వచ్చిన మొత్తం సంఖ్యను 60 చేత భాగించాలి. అప్పుడు మిగిలిన శేషం ఏదైతే ఉందో, అది 'విజయ' నామ సంవత్సరం మొదలుకొని ఎన్నవ సంవత్సరమో తెలియజేస్తుంది. (సాధారణంగా మనం ప్రభవ, విభవ అని లెక్కిస్తాము. కానీ సూర్య సిద్ధాంతం ప్రకారం గణన 'విజయ' నామ సంవత్సరంతో మొదలవుతుంది అని గమనించాలి).




### విశేష వివరణ

బార్హస్పత్య సంవత్సరం అంటే ఏమిటి? భాస్కరాచార్యులు మరియు వసిష్ఠుల వచనం ప్రకారం - "మధ్యమ గతిలో బృహస్పతి ఒక రాశిని దాటడానికి పట్టే కాలమే ఒక బార్హస్పత్య సంవత్సరం". సౌర మానం ప్రకారం సూర్యుడు ఒక రాశిని దాటడానికి పట్టే కాలం ఒక 'నెల'. 12 రాశులు దాటడానికి పట్టే కాలం ఒక సౌరసంవత్సరం. కానీ బృహస్పతి ఒక రాశిలో సుమారు ఒక సంవత్సరం పాటు ఉంటాడు. కాబట్టి బృహస్పతి ఒక్క రాశిని దాటితే ఒక సంవత్సరం గడిచినట్లు లెక్క. దీన్నే 'గౌరవ వర్షం' (గురు సంబంధిత వర్షం) అంటారు.

కాల ప్రమాణ వ్యత్యాసం: ఒక రాశిని బృహస్పతి దాటడానికి పట్టే కాలం (సావన దినాలలో): సుమారు 361 రోజులు, 2 గడియలు, 4 విఘడియలు, 45 తత్పరలు. సౌర సంవత్సరం: సుమారు 365 రోజులు, 15 గడియలు, 31 విఘడియలు, 15 తత్పరలు. దీనిని బట్టి, సౌర సంవత్సరం కంటే బార్హస్పత్య సంవత్సరం (గురు వర్షం) చిన్నది. సుమారు 4 రోజుల 13 గడియల తేడా ఉంటుంది. ఈ తేడా కారణంగానే 'లుప్త సంవత్సరం' లేదా 'క్షయ సంవత్సరం' ఏర్పడుతుంది.

శుద్ధ సంవత్సరం: బృహస్పతి తన సామాన్య గతిలో ఒక సంవత్సర కాలంలో ఒకే రాశిలో సంచరిస్తే అది శుద్ధ సంవత్సరం.

అతిచారం: బృహస్పతి వేగంగా కదిలి, ఒకే సంవత్సరంలో రెండు రాశులను స్పృశించి, మళ్ళీ వెనక్కు (వక్ర గతిలో) పూర్వ రాశికి రాకపోతే, దానిని 'అతిచారం' అంటారు.

లుప్త సంవత్సరం: బృహస్పతి అతిచార గతిలో ఉండి, ఒకే సంవత్సరంలో ఒక రాశిని పూర్తిగా దాటి వేరొక రాశిలోకి ప్రవేశిస్తే (అంటే సుమారు 361 రోజులలోపే రెండు రాశుల మార్పు జరిగితే), అక్కడ ఒక అబ్దము (సంవత్సరం) లోపిస్తుంది. దీనినే 'లుప్త సంవత్సరం' అంటారు. పంచాంగంలో కొన్నిసార్లు ఆ సంవత్సరం పేరు రాకుండానే తర్వాతి సంవత్సరం రావడం వెనుక ఉన్న గణిత రహస్యం ఇదే.

"ఒక రాశిలో గురువు సంచరించే కాలమే ఒక బార్హస్పత్య సంవత్సరం" అనేది మూల సూత్రం, మరియు అది సౌర సంవత్సరం కంటే 4 రోజులు తక్కువగా ఉండటం వల్ల 'క్షయ సంవత్సరాలు' ఏర్పడతాయి.

బృహస్పతేర్మధ్యమరాశిభోగాత్ సంవత్సరం సాంహితికా వదన్తీతి భాస్కరోక్తవచనాత్మధ్యగత్యా భభోగేన గురోర్గౌరవ వత్సరాః ఇతి వసిష్ఠవచనాచ్చ మధ్యమబృహస్పతే రేకరాశి భోగకాలో గౌరవం వర్షం భవతి. అత ఏవ గురుభుక్తా భగణసఙ్ఖ్యా ద్వాదశగుణాఏతద్ధి గౌరవం వర్షే... 361..2..4..45 సావనదినాద్యాత్మకం భవతి. తథా సౌరం వర్షే 4..13..25..37 సావనదినాదినా మహద్భవతి. యత్రైకరాశిసఞ్చారో మార్గగత్యా గురోర్భవేత్సుద్ధః సవత్సరః స స్యాత్ సర్వేషాం చ శుభప్రదః యత్ర ద్విరాశిసఞ్చారో హ్యతిచారః స కథ్యతేలుప్తాబ్దశ్చ యదా2 బ్దాన్తే పూర్వభం నైతి వక్రితఃసృష్ట్యాదౌ విజయసంవత్సరత్వాత్.

బృహస్పతేర్మధ్యమరాశిభోగాత్ సంవత్సరం సాంహితికా వదన్తీతి భాస్కరోక్తవచనాత్ "బృహస్పతి యొక్క మధ్యమ రాశి భోగాన్ని (ఒక రాశిని దాటే కాలాన్ని) 'సంవత్సరం' అని సంహితాకర్తలు చెబుతారు" అని భాస్కరాచార్యుల వచనం ఉన్నందున. (సశేషం)

## పదసంపద-253

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | | 4 | 5 | ✡ | 6 | 7 |
| 8 | | | ✡ | 9 | | | ✡ | |
| | ✡ | 10 | 11 | ✡ | | ✡ | 12 | |
| 13 | 14 | | | 15 | ✡ | 16 | | |
| 17 | | | ✡ | 18 | | | | |
| | ✡ | 19 | | ✡ | ✡ | | ✡ | ✡ |
| ✡ | 20 | ✡ | ✡ | 21 | 22 | | | 23 |
| 24 | ✡ | 25 | 26 | | | | ✡ | |
| 27 | | ✡ | 28 | | | ✡ | 29 | |

# ఆధారాలు

### అడ్డం

1. పూజాదికాలలో శరీర ఆత్మ శుద్ధి కోసం నీటిని మూడు సార్లు పుచ్చుకునే పద్ధతి (5)
6. గంధం చెక్కను అరగ దీసే సాధనం, ఒరిపిడి (2)
8. వ్రాలిన మరొక విధంగా (3)
9. సంచరించు (3)
10. పోలిక (2)
12. ఇటు నుంచి సువ ర్ణంలో కొంత అటు నుంచి వసుంధరలో కొంత (2)
13. పేరు తలచుకోవడం, కలియుగంలో ఇదే తరించే మార్గం (5)
16. శుభకర (3)
17. సూర్యుడా! ఓ శతకానికి మకుటం (3)
18. అటు ఇటు వీణలతో వీణావాద్యంలో నేర్పరి (5)
19. మృత్యువు వడ్డీ కూడా (2)
21. పిడుగుపాటు (5)
25. అంగుష్టమాత్రులైన 60 వేల మంది దివ్య ఋషులు (5)
27. చేదు (2)
28. స్వప్నంతో ప్రారంభమైన వాడు ఉన్నాడు (3)
29. పెద్దగా ధ్వనించే ఎత్తి ఊదే కొమ్ము (2)

### నిలువు

1. "భక్తి ప్రేమ గౌరవాలతో కూడిన భావన"లో రాధ ఉంది (6)
2. శీతాకాలంలో వణికించేది (2)
3. మనతో స్మరిస్తున్నాను (6)
4. నియతి గలవానిలో ఋషి (2)
5. మురిపోవడం, ఒక ఆభరణ విశేషం (3)
7. శ్రీచక్రార్చనలో విశిష్ట పూజ (5)
11. తలకిందులైన రమణీయ (2)
12. మంచి కవిని పిలుద్దామా (3)
14. నమస్కారంలో మంచి చేసుకోవడం (2)
15. తలక్రిందులైన ఒక గొప్ప వాద్యం (2)
16. "శుభాన్ని కలిగించేదానా! నిలువుము" అన్న వాక్యాన్ని మరోలా సంక్షిప్తంగా (5)
20. శుభం, శాంతి, క్షేమం అనే అర్థాన్ని కలిగినది (1)
21. ఖిలముగాని (3)
22. కర్ణుని రథసారథి (3)
23. భారతీయ శాస్త్రీయ వాద్య సంగీతంలో ఒక తంత్రీవాద్యం (3)
24. పాలి వాడు (2)
26. తలకిందులైన స్వప్నం (2)

పద సంపాదకులు : ఎం. దత్తాత్రేయశర్మ

పద సంపన్నులు

పేరు ____________________

విలాసం ____________________

____________________

పిన్ ____________ ఫోన్ ____________

పద సంపద సమాధానాలను ఈ నెల 15 తేదీలోగా మా చిరునామాకు పంపాలి.

**దర్శనమ్** ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

ఇం.నెం. 29-105/4/1, న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56

మీ అభిప్రాయాలను baludarshanam@gmail.comకు పంపగలరు.

### పదసంపద-252 సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 ప్రా | తి | 2 ప | 3 ది | 4 క | ✡ | 5 ప | 6 ప్రా | కం |
| కా | ✡ | 7 ర | వి | వా | 8 స | ర | ము | ✡ |
| 9 ర | 10 స | మ | య | ✡ | 11 కా | మా | ఖ్య | ✡ |
| 12 ము | ద్య | ప | ✡ | 13 ఇ | మా | నం | ✡ | 14 హ |
| లు | ✡ | 15 ద | 16 స | రా | ✡ | ద | ✡ | రి |
| ✡ | 17 దా | సో | హ | ము | ✡ | 18 య్యు | 19 ప | పా |
| 20 సు | రా | పా | న | ✡ | 21 సో | ✡ | 22 రి | ద |
| భ | ✡ | 23 న | గు | 24 మో | ము | ✡ | 25 తా | ర |
| 26 ద్రా | ప | ము | ణ | ము | ✡ | 27 క | పం | జం |

### ఫిబ్రవరి నెల విజేతలు

**పిడుగు సాయి నిఖిల**
నరసరావుపేట

**వనమాల రామలింగాచారి**
ప్రశాంత్‌నగర్, యాదగిరిగుట్ట

**కాశీభట్ల మంజులాదత్తా**
చందానగర్, హైదరాబాద్

**గుళ్లపల్లి ఉదయ కుమార్**
విజయవాడ

**రాయపెద్ది అప్పాశేషశాస్త్రి**
శ్రీనివాస నగర్, ఆదోని

**గుడి చంద్రశేఖర్**
పెద్దశంకరంపేట్, మెదక్ జిల్లా

Edited Printed, Published and Owned by Marumamula Rukmini, Printed at Capital Graphics, 118 Chenoy Trade Centre, Parklane, Secunderabad-500003, Published at 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500003, Editor: Marumamula Rukmini.



# బ్రహ్మస్వభవనం ట్రస్టు,వారణాసి

సోనార్‌పురా,క్షీర్‌సాగర్ స్వీట్‌హౌజ్ పక్కన,కేదారఖండం




**కాశీలో సదాచారసంపన్నులకు సకల వసతులతో రూ.ఐదు కోట్ల వ్యయంతో ఐదు అంతస్తుల ధార్మిక బ్రహ్మస్వ భవనం నిర్మాణం**

కాశీలోని కేదారఖండం సోనార్‌పురాలో శ్రీశ్రీశ్రీ బ్రహ్మానందతీర్థస్వామివారి సంకల్పంతో ఏర్పాటుచేసిన బ్రహ్మస్వభవనం ట్రస్టులో సదాచారసంపన్నులు, కాశీలో నిష్ఠగా దీక్షతో వాసంచేసేవారికి శుచిగా అన్నప్రసాదం, వసతి అందించటం, ధార్మిక సేవాకార్యక్రమాలు నిర్వహించుకోటానికి తగిన వ్యవస్థను అందించే సమున్నత లక్ష్యంతో బ్రహ్మస్వభవనం ట్రస్టు ఏర్పాటయింది. ఈ లక్ష్యంతో గత రెండున్నర సంవత్సరాలుగా తాత్కాలిక భవనంలో లక్ష మందికి మడితో భోజనం,వసతి అందించి ఎన్నో ధార్మిక కార్యక్రమాలు, సత్సంగాలను నిర్వహించింది. ప్రస్తుతం ఐదుకోట్ల రూపాయల వ్యయంతో ఐదు అంతస్తుల ధార్మిక భవనాన్ని నిర్మాణం చేస్తోంది. శృంగేరీ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీస్వామివారు తమ కరకమలములచే ఈ భవననిర్మాణానికి శిలాన్యాసం చేసి అనుగ్రహించారు. ఈ మహత్తర కార్యాచరణలో ఆస్తికమహాజనులందరూ భాగస్వాములై బ్రహ్మస్వ భవనం నిర్మాణానికి తమ శక్తిమేర విరాళాలు అందించి అన్నపూర్ణా,విశాలాక్షీ సమేత కాశీ విశ్వనాథుని అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరుతున్నాము.

BRAHMASWA BHAVANAM TRUST VARANASI

SBI

Merchant Name : BRAHMASWA BHAVANAM TRUST
UPI ID : brahmaswabhavanam@sbi

BHIM UPI

G20 — ONE EARTH • ONE FAMILY • ONE FUTURE

BRAHMASWA BHAVANAM TRUST
SBI A/C NO 43207617077 SARASWATHI NAGAR BRANCH
IFSC CODE SBIN0021461
SWIFT CODE SBININBB SAIDABAD, HYDERABAD

వివరాలకు 9441015469, 9866351972, 9440507716,9440734105 నెంబర్లకు సంప్రదించగలరు

## బ్రహ్మస్వభవనం నిర్మాణంలో భాగస్వాములయ్యే వదాన్యులకు సూచనలు... విన్నపం

లక్ష రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు, వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం మూడు రోజుల ఉచిత వసతి

ఐదు లక్షల రూపాయల విరాళం ఇచ్చే
వదాన్యులకు, వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం 15 రోజుల ఉచిత వసతి

పది లక్షల రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు, వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం 30 రోజుల ఉచిత వసతి

ఇరవై ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు,వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం 60 రోజుల ఉచిత వసతి

కోటి రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు,వారి కుటుంబసభ్యులకు
శాశ్వత వసతిగా ఒక గది కేటాయింపు
(ఒక అంతస్తుకు వారిపేర శిలాఫలకం)

# జ్ఞానము - జ్ఞేయము

**కర్మ। జ్యోతిష। ధర్మ జీవన విధాన బోధిని**



కర్మ ఏవ కర్తా। నా హం ॥
వాసిష్ఠ

శ్రీ సిద్ధేశ్వరీపీఠ మహాసంస్థాన పీఠాధిపతులు,
పరమహంస, పరివ్రాజకాచార్య, మంత్రద్రష్ట,
జగద్గురు **శ్రీశ్రీశ్రీ** సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి గారు
వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు
1472వ సంవత్సరములో స్థాపించబడిన శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక
పీఠము యొక్క నవమ పీఠాధీశ్వరులు **శ్రీ డా॥ ఉమర్ ఆలీషా** గారి యొక్క

## దివ్య శ్రీముఖాశీస్సులతో...

కంచి పరమాచార్య, నడిచే దేవుడుగా ప్రసిద్ధి గాంచిన
**శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేన్ద్ర సరస్వతీ మహాస్వామి** వారు నిత్యజీవితంలో తెలియజేసిన
అనేకానేక ధర్మసూక్ష్మాలతో పొందుపరచబడిన

## ఇంటింటా ఉండవలసిన గ్రంథ రాజము.

ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్‌తోపాటుగా ఉండవలసిన అత్యుత్తమ గ్రంథరాజము.
అనేకమంది మహనీయుల బోధల సారాంశాలు సంక్షిప్తంగా తెలియబరచిన
దైనందిన జీవితములో నిత్యమూ చేయవలసిన, చేయకూడని
దివ్య అమృతతుల్య విషయాలతో పొందుపరచబడి వెలువడుతున్న మహోద్గ్రంథము.

---

ఇదొక అనితర సాధ్యమైన పరిశోధనా గ్రంథము

– సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి

---

చివరగా ఒక మాట. అందరిచేత Magnum Opusగా ప్రశంసించబడినది.

"అద్భుత సంకలనా ప్రక్రియ"

---

## త్వరలో విడుదల కాబోతున్న గ్రంథరాజము

---

మరిన్ని వివరములకు సంప్రదించవలసిన వాట్సాప్ నెంబర్లు:

**డా॥ ఏనుగు శివరామ ప్రసాద్ 6300036103**

**ఆరవేటి వేంకటసుబ్బయ్య 6309557391**

# Saankhya

CRAFTING MINDS SHAPING SUCCESS

**JEE,NEET AND CA FOUNDATION**

# LEAP

## Learning Enhancement Academic Preparedness

## For 10th Completed and 11th joining

**Duration of Course**

**16th Mar'26 - 15th June'26**

**Curriculum in Mathematics , Biology Physics and Chemistry**

**(Super 24 Batch)**

# THREE YEARS PROGRAM

**For Incoming class x students,The intensive program aligned to support the Board and Competitive studies.**

**Duration of Course**

**Feb 2026 to May 2029**

**(Super 24 Batch)**

### Key Features

- Good Practice time
- Conceptual Learning & Application
- Focused Preparation
- Mentoring & Counseling sessions
- Best testing Procedures
- Under the Guidance of Experts



**For Admission Contact**

# 7337045907, 6309064166

Visit at

**Saankhya Academy Educational Society**

(Reg. No - 697/2025)

GK Colony , Neredmet X Road, Hyderabad, Telangana State, 500056

RNI Regd No. APTEL/2005/16209
Date of Publication : 25th of Every Month
Date of Posting : 28th & 29th of Every Month

DARSHANAM
MARCH - 2026

Postal Regd.No. HQ/SD/508/2025-2027
WPP NO:PMG/TS/HQR/SC-01/WPP/2025-2027
Licensed to Post Without Prepayment
Posting at B.P.C - IV Patrika Channel,Nampally,Hyderabad-01




PM Hoist Double Cage, Hyderabad



PM Hoist with 12mts Horizontal rebar carrier, Vijayawada


Curved Hoist Bangladesh


Multi Functional Hoist, Nagpur

CMAC

Mechanisation & Automation in Construction
ISO 9001:2015 CERTIFIED COMPANY
AND
CE CERTIFIED COMPANY

Equipments & Solutions for Infrastructure fraternity. Residential, Commercial Infrastructure, Power, Steel, Cement & Industrial Infra


Innovation with safety & Sustainability
Export them as Made in India


MFH - CMAC Rambo with Rebar Carrier, Delhi



Chimney SRP, Mumbai


Pre Cast Panel Movement SRP, Hyd.


Anji Khad Cable Stayed Bridge Project,
Dist.: Reasi, Jammu



PMH at Pump House, Kaleshwaram


Bridge Special SRP at Durgam Cheruvu,
Cable Stayed Bridge, Hyd.

**ConMechAuto Consultants India Pvt Ltd.,**
**Head Office** : # 1-3-183/40/19, 2nd Floor, SBI Colony,
Gandhi Nagar, Hyderabad - 500 080, India.
Tel. No.: + 91- 40 - 2754 1464

**Factories :**
Phase 2, Phase 5, IDA Cherlapally,
Hyderabad - 500 051

For Further Details:
**CONTACT : 9393 111 464**
**Email : sales@cmac.co.in**
**www.cmac.co.in**